అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

సమగ్ర తెలుగు దినపత్రిక

08 పేజీలు | బుధవారం 28 జూన్ 2023 | www.navatelangana.com

విద్యా హబ్‌గా యాదాద్రి భువనగిరి జిల్లా



నవతెలంగాణ-భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లా విద్యార్థులు చదువు కోసం గతంలో హైదరాబాద్‌కు వెళ్లేవారు. ప్రస్తుతం మారుతున్న కాలంతోపాటు టెక్నాలజీని అందిపుచ్చుకొని ఇంటర్నేషనల్ పాఠశాలలు భువనగిరిలో, జిల్లా వ్యాప్తంగా నెలకొల్పారు. ఐఐటీ, సీబీఎస్ సిలబస్‌తో యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నాలుగైదుప్రయివేటు విద్యాసంస్థలు నెలకొల్పారు.

ప్రభుత్వ పాఠశాలలో ఆల్ ఫ్రీ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు- మనబడి ప్రణాళికలో భాగంగా దాతల నుంచి సహకారంతో పాఠశాలల్లో మౌలిక వసతులు నెలకొల్పి ప్రయివేటు పాఠశాలలతో పాటు ప్రభుత్వ పాఠశాలలను అదే స్థాయిలో తీర్చిదిద్దుతున్నది. భువనగిరి పట్టణంలోని గంజ్ హైస్కూల్లో పూర్తిస్థాయిలో విద్యను అందించడంతో ఈ పాఠశాలలో అడ్మిషన్ దొరకడం కష్టం. ప్రయివేటు పాఠశాలలో సులువుగా లభించే అడ్మిషన్ గంజి స్కూల్లో లభించదు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమైతే ఏ స్థాయిలో ఉంటుందో గంజ్ హైస్కూల్ ను ఉదాహరణగా చెప్పవచ్చు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుంది...

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రతి మూడవ శనివారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి విద్యార్థుల ప్రగతిని తెలియజేయడం, భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలను చర్చించి తీర్మానాలను చేస్తున్నారు. జిల్లాల మధ్యాహ్న భోజన పథకం కింద 54,781 మంది విద్యార్థులు లబ్ది పొందుతున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు- మనబడి, మనబస్తీ -మనబడి కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 251 ప్రభుత్వ పాఠశాలలకుగాను 240 పాఠశాలలో పనులు ప్రారంభించారు. ఇప్పటివరకు ఎనిమిది కోట్లకు పైగా పనులు చేశారు. పాఠశాలలో మౌలిక వసతులు కల్పించేందుకు అదనపు తరగతి గదులు, మరమ్మతులు చేపట్టడం టాయిలెట్స్,



తాగునీరు, విద్యుత్, డైనింగ్ హాల్, కిచెన్ షెడ్‌లో ప్రహరీ గోడ పనులను చేపడుతున్నారు. విద్యార్థులకు

మిగతా 2లో

సువిశాలమైన భవనాలు, క్రీడాస్థలాలు..

- అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, మౌలిక వసతులు,
- ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మెరుగైన సౌకర్యాలు
- నోడల్ అధికారి రోహిణి

నవతెలంగాణ - భువనగిరి

నేను రాను కోడుకో సర్కారు బడికి అనే నానుడి నుండి ప్రస్తుతం సర్కారు బడులవైపు తిరిగి ప్రజలు మొగ్గు చూపుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు సువిశాలమైన భవనాలు, శారీరక దారుఢ్యం, మానసిక ఉల్లాసం కోసం క్రీడాస్థలాలు, క్రీడా సామాగ్రి, అద్యాపక బృందం, వ్యాయామ ఉపాధ్యాయులు కలిగి ఉన్నాయి. మౌలిక వసతులు కలిగి ఉన్నాయి. తరగతి గదులు విద్యార్థులకు వెలుగు గాలి వచ్చే విధంగా ప్రభుత్వ నిబంధనల మేరకు కట్టడాలు ఉన్నాయి. జిల్లాలో 11 ప్రభుత్వ కళాశాలలు 30 మోడల్ కళాశాలలు, గురుకుల కళాశాలలు, కేవీజీబీ కళాశాలలో ఉన్నాయి. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వము 96 మంది కాంట్రాక్టు లెక్చలర్లను జిల్లా లోని నియామకాలను చేశారు.



జిల్లా లోని ఆలేరు మినహ అన్ని కళాశాలలో క్రీడా స్థలాలు కలిగి ఉన్నాయి. అధునాతన సౌకర్యాలతో ల్యాబ్ లు, క్వాలిఫికేషన్ ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారు. అత్యుత్తమమైన బోధన జరుగుతుండడంతో విద్యార్థులు గతంలో కంటే మెరుగైన ఫలితాలను సాధిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని భువనగిరిలో బాలికల జూనియర్ కళాశాలకు గతం కంటే డిమాండ్ పెరిగింది.

జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల వసతులు, మెరుగైన మౌలిక సౌకర్యాలు అధ్యాపకుల నియామకం నియామకాలు జరిగాయి గతంలో కంటే ప్రస్తుతం విద్యార్థులలో విద్య పట్ల ఆసక్తి పెంపొందించే విధంగా కృషి చేస్తున్నాం. ఉత్తమ ఫలితాల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నాము. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కార్పొరేట్, ప్రైవేట్ కళాశాలలు తలదన్నే విధంగా భవనాలు, తరగతి గదులు, క్రీడా ప్రాంగణాలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు అద్యాపకులను శాశ్వత ఉద్యోగులుగా నియామకం చేశారు. అన్ని కళాశాలలో స్వచ్ఛమైన మంచి నీటిని వాటర్ ప్లాంట్ల ఏర్పాటు ద్వారా అందిస్తున్నాము. మోడల్ కళాశాలలో గురుకుల కళాశాలల చేరడానికి విద్యార్థులు ఆసక్తి పెరిగింది జిల్లాలోని బీబీనగర్ రహీమ్ ఖాన్ గూడా సమీపంలో ఉన్న ప్రభుత్వ కళాశాలలో ప్రత్యేక వ్యాయామశిక్షణ ఉద్యోగుల కోసం నిర్వహించే పోటి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు విద్యార్థులు సాధించే విధంగా వారికి ప్రత్యేకమైన శిక్షణ అందిస్తున్నాము అందుకోసం సైనిక శిక్షణ పొందిన వారిని మరియు వివిధ సబ్జెక్టులలో అనుభవమున ఉపాధ్యాయులను నియమిస్తున్నాం. జిల్లాలో ప్రవేట్ కళాశాలలో చేరడానికి విద్యార్థులు చేర్పించడానికి విద్యార్థుల తల్లిదండ్రులు ఆసక్తి చూపడం లేదు.



మౌలిక వసతులు కల్పించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతుల కోసం రాష్ట్ర ప్రభుత్వము లేక స్థానిక ఎంపీ ఎమ్మెల్యేలు తమ నిధుల నుండి కేటాయింపులు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు ప్రభుత్వనికి విజ్ఞప్తి చేశారు. భువనగిరి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నుండి కేంద్రీయ విద్యాలయము నూతన భవనంలోకి తరలించాలని కోరారు. ఖాళీగా ఉన్నా అద్యాపకులను భర్తి చేయ్యలని కోరారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర కళాశాలకు కిటికీ అద్దాలు ఏర్పాటు చేయడంతో పాటు రంగులు వేయాలని కోరారు. జూనియర్ కళాశాల మధ్య స్పోర్ట్స్ మీట్ ఏర్పాటు చేయాలని కోరారు. పరీక ఫలితాలు మరింత పెరగాల్సిన అవసరం ఉంది.

విద్యా మెడికల్ హబ్‌గా యాదాద్రి భువనగిరి జిల్లా

విద్య, మెడికల్ హబ్ గా మారుతున్న యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలతో పాటు కార్పొరేట్ విద్య సంబంధించిన విద్యాలయాలు ఏర్పడుతున్నాయి. జాతీయ అంతర్జాతీయ ప్రాథమిక ఉన్నత పాఠశాలలు జిల్లాలో ఏర్పాటు చేశారు. కేంద్రీయ విద్యాలయము, మోడల్ స్కూల్స్ భువనగిరిలో అందుబాటులో ఉన్నాయి డిగ్రీ, పీజీ కళాశాలలో రాష్ట్ర సిలబస్ తో పాటు నూతన సెక్షన్లను, ఇతర వృత్తి శిక్షణ కళాశాలలో అందుబాటులోకి వచ్చాయి, యాదగిరి లక్ష్మీనరసింహస్వామి డిగ్రీ పీజీ కళాశాల, నవభారత్ డిగ్రీ పీజీ కళాశాల, జాగృతి డిగ్రీ పీజీ కళాశాలలతో పాటు ఇంటర్మీడియట్ పలు కళాశాలలు ఏర్పడ్డాయి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య ఇక్కడ తక్కువ ఫీజు లోనే విద్యను అందిస్తున్నారు. నీట్, ఐఐటి సంబంధించిన పోటీ పరీక్షలు లో ఉత్తీర్ణులు కావడానికి శిక్షణ అందిస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని బీబీనగర్ ఎయిమ్స్ మెడికల్ కళాశాల ప్రారంభమైంది దీంతో ఎయిమ్స్ లో వైద్య సేవలు భువనగిరి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వారు వైద్య సేవల గురించి తెలుసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు.

ఇంటర్మీడియట్‌తో డిఫెన్స్ అకాడమీలు

బొమ్మలరామారం మండలంలో హైదరాబాద్ డిఫెన్స్ అకాడమీ, యువ డిఫెన్స్ అకాడమీ, కళాశాలలో ఆర్మీ నేవీ ఎయిర్ఫోర్స్ కు సంబంధించిన పోటీ పరీక్షల్లో రాణించడానికి ఇంటర్మీడియట్ స్థాయి నుండి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఉదయం 5 గంటల నుండే విద్యార్థుల దినచర్య ప్రారంభమవుతుంది. వ్యాయామం, శరీర దారుడియా, క్రీడల్లో డిఫెన్స్ లో రాణించడానికి ప్రత్యేక తరగతులను బోధిస్తున్నారు. రన్నింగ్ ,జావలిన్ త్రో, డిస్కస్ త్రో, లాంగ్ జంప్, హై జంప్ తో పాటు కబడ్డీ, వాలీబాల్ ఇతర క్రీడల్లో ఈ కళాశాలలో శిక్షణ ఇస్తున్నారు. ఆ యొక్క శిక్షణలో విద్యార్థులు రాణించడానికి ప్రత్యేకమైన బలవర్ధకమైన ఆహారాన్ని అందిస్తున్నారు .ఈ కళాశాలలో చేరడానికి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల నుండి విద్యార్థులు ఇక్కడికి వస్తున్నారు. ఇందులో చదివిన విద్యార్థులు పోలీసు, ఆర్మీ, నేవీ, ఎయిర్ఫోర్స్, ఇతర ప్రభుత్వ సంస్థల్లో పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి వాటిలో పెద్ద ఎత్తున చేరుతున్నారు.

విద్యాహబ్‌గా యాదాద్రిభువనగిరి జిల్లా

ఆన్‌లైన్ ద్వారా పాఠాలు బోధించడానికి 448 ప్రాథమిక, 496 మందికి టాప్స్ ఇవ్వడం జరిగింది.

ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ...

2023- 24 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇప్పటివరకు ప్రభుత్వం ఉచిత పార్టీ పుస్తకాలను 1,18,225 పుస్తకాలు పంపిణీ చేశారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులను ఉచితంగా 738 ప్రభుత్వ పాఠశాలలకు గాను 55,687 మందికి విద్యార్థులు చొప్పున పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అభ్యసించి డాక్టర్లుగా ఇంజనీర్లుగా ఎదిగిన వారు ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం కృషి చేస్తున్నారు.యాదాద్రి భువనగిరి జిల్లాలో టీచ్ ఫర్ చేంజ్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు డిజిటల్ పాఠశాల పాటలు బోధిస్తున్నారు. గతంలో కంటే జిల్లాలో విద్యావ్యవస్థ మెరుగ్గా ఉంది.



అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ, పీజీ

ఆన్లైన్ దరఖాస్తుకు చివరి తేదీ జులై 31
వెబ్‌సైట్ : www.braou.ac.in

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

డిగ్రీ ప్రోగ్రాములు కోర్సు పరిధి మూడేళ్లు బీఏ, బీకామ్, బీఎస్సీ ప్రోగ్రాములు ఉన్నాయి. బీఏ, బీకాం కోర్సులకు ఏదేని గ్రూప్‌తో ఇంటర్ ఉత్తీర్ణే ఉండాలి. బీఎస్సీలో ప్రవేశానికి ఇంటర్ సైన్స్ గ్రూపు అభ్యర్థులు అర్హులు. ఏపీ తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ లేదా నేషనల్ ఓపెన్ స్కూల్ నుంచి తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. పదో తరగతి తర్వాత రెండేళ్ల ఒకేషనల్ కోర్సులు చేసిన వారు కూడా అర్హులే. అభ్యర్థులు ఇంగ్లీష్ లేదా తెలుగు మాధ్యమాన్ని ఎంచుకోవచ్చు. బీఏ, బీఎస్సీ కోర్సులు ఉర్దూ మీడియంలో కూడా అందుబాటులో ఉన్నాయి. బ్యాచిలర్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ (బీఎల్‌బీఎస్‌సీ) కోర్సు వ్యవధి ఏడాది. దీనిని తెలుగు ఇంగ్లీష్ మాధ్యమంలో చదువుకునే వీలుంది. ద్వితీయ శ్రేణి మార్కులతో డిగ్రీ పూర్తి చేసిన వారు ఏదేని డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు రికార్డు అసిస్టెంట్‌గా ఏడాది అనుభవం లేదా డిప్లొమా సర్టిఫికెట్ కోర్స్ పూర్తి చేసిన వారు అర్హులు.



పీజీ ప్రోగ్రాములు

కోర్సు ఎవరి రెండేళ్లు ఎంబీఏ, ఎంఏ, ఎం కామ్, ఎంఎస్సీ ప్రోగ్రాములు ఉన్నాయి. ఎంబీఏ ,ఎంఎస్సీ ,ఎం కామ్, ఎంఏ జర్నలిజం ప్రోగ్రామ్‌లను ఆంగ్ల మాధ్యమంలో లాంగ్వేజ్ పోగ్రాములుగా మినహా అన్నింటినీ తెలుగు మాధ్యమంలో చదవాల్సి ఉంటుంది .

ఎంఏ స్పెషలైజేషన్లు

జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ ఎకనామిక్స్ హిస్టరీ పొలిటికల్ సైన్స్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ సోషల్ సోషయాలజీ ఇంగ్లీష్ తెలుగు హిందీ ఉర్దూ.

ఎమ్మెస్సీ స్పెషలైజేషన్లు-1 మ్యాథమెటిక్స్ అప్లైడ్ మ్యాథమెటిక్స్ సైకాలజీ బోటనీ కెమిస్ట్రీ ,ఎన్విరాన్మెంటల్ సైన్స్ ,ఫిజిక్స్, జువాలజీ, ఎంబీఏ, స్పెసలైజేషన్లు, ఫైనాన్స్ ,మార్కెటింగ్ హ్యూమన్ రిసోర్స్ ఆపరేషన్ లో మేనేజ్‌మెంట్.

అర్హత.. ద్వితీయ శ్రేణి మార్పులతో సంబంధిత డిగ్రీ వచ్చినై ఉండాలి ఎంబీఏ ప్రోగ్రామ్‌నకు టీఎస్, ఏపీ ఐసెట్ 2023 తర్వాత లేదా బీఆర్ ఏవోయూ నిర్వహించే ఎంబీఏ ఈటి 2023 అర్హత పొంది ఉండాలి. లాంగ్వేజెస్‌లో ఎంఏ కోర్సుకు డిగ్రీలో సంబంధిత లాంగ్వేజ్‌ని సెకండ్ లాంగ్వేజ్‌గా చదివి ఉండాలి. ఇన్‌కమ్ కోర్సుకు బీఏ, ఎంబీఏ, బీఏకామర్స్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎమ్మెస్సీ మ్యాథమెటిక్స్ అప్లైడ్ మ్యాథమెటిక్స్ ఫోర్స్‌కు బీఏ, బీటెక్ అభ్యర్థులు కూడా అప్లై చేసుకోవచ్చు. ఎమ్మెస్సీ సైకాలజీకి ఏదేని డిగ్రీ పాస్ అయితే చాలు

మాస్టర్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ కోర్స్ వ్యవధి ఏడాది ఇంగ్లీష్ మాధ్యమంలో మాత్రమే ఈ కోర్సు ఉంది. కనీసం 40 శాతం మార్కులతో బీఎల్ఐఎస్సీ పూర్తి చేసిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు

డిప్లొమా ప్రోగ్రాములు

కోర్సు పరిది ఏడాది స్పెషలైజేషన్‌కు నిర్దేశించిన విధంగా సంబంధిత ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు.స్పెషలైజేషన్లు సైకాలజికల్ కౌన్సిలింగ్ మార్కెటింగ్ మేనేజ్‌మెంట్ ,ఫైనాన్సియల్ మేనేజ్‌మెంట్, హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ ,ఆపరేషన్ మేనేజ్‌మెంట్, ఎన్విరాన్ మెంటల్ స్టడీస్ రైటింగ్ ఫర్ మెన్ మీడియా ఇన్ తెలుగు ,హ్యూమన్ రైట్స్ కల్చరల్ అండ్ హెరిటేజ్ టూరిజం ,ఉమెన్ స్టడీస్ రైటింగ్ ఫర్ మాస్ మీడియా ఇన్ తెలుగు విభాగానికి మాత్రం ఇంటర్ ఉత్తీర్ణతతో పాటు మాస్ మీడియాలో కనీసం మూడేండ్ల అనుభవం ఉన్న అభ్యర్థులు కూడా అప్లై చేసుకోవచ్చు.

సర్టిఫికెట్ ప్రోగ్రాములు

కోర్స్ వ్యవధి ఆరు నెలలు విభాగాన్ని అనుసరించి పదవ తరగతి ఇంటర్ ఉత్తీర్ణులు అర్హులు .

విభాగాలు: ఫుడ్ అండ్ న్యూట్రిషన, లిటరసీ అండ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఎన్జీవో, ఎన్జీవోస్ మేనేజ్‌మెంట్ ఎర్లీ చైల్డ్ హ్యాండ్ ఎడ్యుకేషన్.

ఇంటర్మీడియెట్‌లో గ్రూప్ పాత్ర కీలకం

మన విద్యావ్యవస్థలో ఇంటర్మీడియట్ లేదా తత్సమాన కోర్సుతో మొదలయ్యే కాలేజీ దశ విద్యార్థి భావి జీవితానికి అత్యంత కీలకం. పాఠశాల దశకు పూర్తి భిన్నమైన ఇంటర్మీడియట్‌లో వివిధ కోర్సులు, గ్రూపులు ఉంటాయి. తన ఆసక్తి, ఆకాంక్షలకు అనుగుణంగా ఒక స్పష్టమైన నిర్ణయంతో ఇంటర్మీడియట్‌లో విద్యార్థులు ప్రవేశం పొందాలి.



గ్రూప్ కీలక పాత్ర..

పదో తరగతి పూర్తయిందంటే కోరుకున్న కెరీర్‌ను సాధించే క్రమంలో తొలి అడుగు పడినట్లే. అనుకున్న సమయంలో లక్ష్యాన్ని చేరుకోవడంలో ఇంటర్మీడియెట్ లో ఎంపిక చేసుకునే గ్రూప్ కీలక పాత్ర పోషిస్తుంది. అందువల్ల అమ్మానాన్న, స్నేహితులు, సీనియర్లు, శ్రేయోభిలాషుల సలహాలను పరిగణనలోకి తీసుకుంటూనే స్వీయ సామర్థ్యం, కుటుంబ ఆర్థిక పరిస్థితి వంటి వాటిని దష్టిలో ఉంచుకొని గ్రూప్ ను ఎంపిక చేసుకోవాలి. భవిష్యత్తులో సాధించాల్సిన లక్ష్యాలపై స్పష్టమైన అవగాహన, వాటి సాధనకు సరితూగే కార్యాచరణ ఉంటే ప్రపంచ వ్యాప్తంగా పుష్కల అవకాశాలున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఏ గ్రూప్ తీసుకున్నా కెరీర్ బంగారమే అవుతుందన్నది గుర్తించాలి.

బైపీసీతో బంగారు భవిష్యత్తు....

నేచురల్ సైన్స్ సబ్జెక్టులపై ఆసక్తి ఉన్న వారికి సరైన గ్రూప్ బైపీసీ. మొక్కలు, జంతువుల స్థితిగతులను పరిశీలించడం ఇష్టమున్న వారు ఈ గ్రూప్ లో చేరొచ్చు. బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీలకు సంబంధించిన విస్తత సమాచారాన్ని అధ్యయనం చేయాలి కాబట్టి కష్టపడి చదివే తత్వం ఉండాలి. ఈ గ్రూప్ ప్రాక్టికల్స్కు ప్రాధాన్యం ఉంటుంది. అందువల్ల ప్రాక్టికల్ అప్రోచ్, ఎప్పటికప్పుడు చదివిన అంశాలను ప్రయోగశాలలో పరిశీలించేలా సన్నద్ధత అవసరం. బైపీసీ తర్వాత ఎంసెట్, జిప్ మర్, సీఎంసీ, ఎయిమ్స్ వంటి పరీక్షల్లో ప్రతిభ కనబరచడం ద్వారా ఎంబీబీఎస్ లో చేరి డాక్టర్ కెరీర్లో స్థిరపడేందుకు అధిక సమయం అవసరం. ఐదున్నరేళ్ల ఎంబీబీఎస్, ఆ తర్వాత పీజీ మెడిసిన్ (సూపర్ స్పెషాలిటీ) కోర్సు చేయాలి. దీనర్థం బైపీసీ గ్రూప్ లో చేరొద్దని కాదు! కుటుంబ ఆర్థిక పరిస్థితి, స్వీయ ఆసక్తి ఆధారంగా నిర్ణయం తీసుకోవాలి. బైపీసీ తర్వాత బీడీఎస్. పారామెడికల్, అగ్రికల్చర్, హోమియోపతి తదితర కోర్సుల్లోనూ చేరొచ్చు. లేదంటే యూజీ స్థాయిలో నచ్చిన గ్రూప్ చేరొచ్చు. తర్వాత పీజీ, పరిశోధనలు దిశగా అడుగులు వేయొచ్చు.



ఇవి తప్పనిసరిగా ఉండాలి..

మొక్కలు, జంతువులపై ఆసక్తి ఉండాలి. పట నైపుణ్యాలను పెంపొందించుకోవడం తప్పనిసరి. ప్రాక్టికల్స్ ద్వారా జ్ఞాన సముపార్జన అవసరం. సహనం, కష్టపడేతత్వం ఉండాలి.

ఇంజనీర్ గా స్థిరపడాలనుకునే వారికి ఇదే సరైనదారి ..

మ్యాథమెటిక్స్ అంటే అమితాసక్తి ఉండి, ఒకసమస్యను విశ్లేషించి, వేగంగా సాధనను కనుక్కొనే నైపుణ్యాలు ఉన్న విద్యార్థులకు ఎంపీసీ సరైన గ్రూప్. ఈ గ్రూప్ న్ను ఎంపిక చేసుకునే విద్యార్థులకు అధ్యయనం, శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించి సమకాలీన పరిణామాలపై అవగాహన అవసరం. సివిల్, మెకానికల్ వంటి సంప్రదాయ విభాగాలతో పాటు జియోటెక్నికల్, నానో ఇంజనీరింగ్ వంటి అధునాత బ్రాంచ్ సమ్మేళనంగా ఉన్న ఇంజనీరింగ్ కెరీర్ను సుస్థిరం చేసుకునేందుకు ఎంపీసీ గేట్ వే! ఇంటర్ పూర్తయ్యాక రాష్ట్రంలో ఎంసెట్ ద్వారా ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరొచ్చు. జేఈఈ-మెయిన్ ద్వారా నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్), ఐఐటీలు, కేంద్ర ప్రభుత్వ నిధులతో నడిచే సాంకేతిక విద్యాసంస్థలు, ఇతర ప్రతిష్టాత్మక ఇంజనీరింగ్ కాలేజీల్లో ప్రవేశాలుపొందొచ్చు.

జేఈఈ అడ్వాన్స్‌డ్‌ద్వారా ఐఐటీ

ఐఎస్ఎం ప్రవేశించొచ్చు. ఇంజనీరింగ్‌పై ఆసక్తి లేకుంటే మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీతో సంబంధమున్న విభాగాల్లో ఉన్నత విద్య, పరిశోధనల దిశగా కూడా వెళ్లొచ్చు. ఎంపీసీ తర్వాత యూజీ స్థాయిలో బీఎస్సీ పూర్తిచేశాక ఎమ్మెస్సీ, పీహెచ్‌డీ వంటి ఉన్నత విద్యను అందుకోవచ్చు. అయితే సహనం ప్రధానం. ఓర్పు, నేర్పు ఉంటే కొంత అధిక సమయం తీసుకున్నా ఉజ్వల కెరీర్ ఖాయం. ఆర్ అండ్ డీ సెంటర్లు, ఫార్మాస్యూటికల్ పరిశ్రమలు, పరిశోధన సంస్థలు, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు, బెవరేజెస్ కంపెనీలు వంటివి కెరీర్ అవెన్యూస్ నిలుస్తున్నాయి. వీటిల్లో ప్రధానంగా పీజీ/పీహెచ్ అర్హతతో శాస్త్రవేత్తలుగా, సైంటిఫిక్ అసిస్టెంట్గా అవకాశాలు ఉంటాయి.

వీరికి ఇవి ఉండాలి..

గణితంపై అమితాసక్తి, సమస్యల సాధనకు అందుబాటులో ఉన్న మార్గాలను గుర్తించే నైపుణ్యం అవసరం. నిరంతర అధ్యయనం, శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించి సమకాలీన పరిణామాలపై అవగాహన తప్పనిసరి.

ఎంఈసీ, సీఈసీలతో..

సమస్యను విశ్లేషణాత్మక దష్టితో చూసే స్వభావం, క్యాలిక్యులేషన్స్, వ్యాపార లావాదేవీల చిట్టాపద్దులు (అకౌంట్స్), స్టాటిస్టిక్స్పు ఆసక్తి ఉన్నవారికి అనుకూలమైన గ్రూప్లు సీఈసీ (సివిక్స్, ఎకనామిక్స్, కామర్స్)బీ ఎంఈసీ (మ్యాథమెటిక్స్, ఎకనామిక్స్, కామర్స్). వస్తువులు, సేవల అమ్మకాలు, కొనుగోళ్లతో కూడిన ఆర్థిక కార్యకలాపాలను వివరించే శాస్త్రం కామర్స్. ప్రపంచీకరణ, పారిశ్రామికీకరణలో పెరుగుదల, బహుళజాతి కంపెనీలు అడుగుపెడుతుండటం, సేవా రంగం శరవేగంగా విస్తరిస్తుండటం వల్ల సుశిక్షితులైన కామర్స్ నిపుణులకు డిమాండ్ ఏర్పడుతోంది. ఈ అవకాశాలను అందిపుచ్చుకోవాలనుకునే వారు కామర్స్ ఒక సబ్జెక్టుగా ఉన్న సీఈసీ/ఎంఈసీలో చేరొచ్చు. చిన్న వయసులోనే కళ్లుచెదిరే వేతనాల కొలువులకు దగ్గర చేసే సీఏ, సీఎస్, సీఎంఏ కోర్సులను దిగ్విజయంగా పూరిచేసేందుకు ఈ గ్రూప్లు ఉపకరిస్తాయి. మొదటి, ద్వితీయ సంవత్సరం సిలబస్లోని అంశాలను క్షుణ్నంగా అధ్యయనం చేస్తే సీఏ సీపీటీని విజయవంతంగా పూర్తి చేయొచ్చు. చిన్నవయసులోనే భారీగా వేతనాలు వచ్చే ఉద్యోగాలను పొందేందుకు మార్గాలుగా సీఈసీ, ఎంఈసీ గ్రూప్లు నిలుస్తున్నాయి. ఇంటర్ తర్వాత సీఏ, సీఎస్, సీఎంఏ వంటి ప్రొఫెషనల్ కోర్సుల్లో చేరని వారు, బీకాంలో చేరొచ్చు. ఇప్పుడు బీకాంలో కూడా పరిశ్రమ అవసరాలకు తగినట్లుగా ప్రత్యేక స్పెషలైజేషన్లు అందుబాటులో ఉన్నాయి. (ఉదా: బీకాం అడ్వర్టయిజింగ్, సేల్స్ అండ్ సేల్స్ ప్రమోషన్, ఫారిన్ ట్రేడ్ ప్రాక్టీసెస్, ట్యాక్స్ ప్రొసీజర్స్ అండ్ ప్రాక్టీసెస్). బ్యాచిలర్ డిగ్రీలో ఇలాంటివిభిన్న స్పెషలైజేషన్లను ఎంచుకోవడం ద్వారాభవిష్యత్తులో త్వరగా స్థిరపడొచ్చు. తర్వాత ఆసక్తి ఉంటే ఎంకామ్, పీహెచ్ చేయొచ్చు.

వీరి ఇవి ఉంటే..

సమస్యను విశ్లేషణాత్మక దష్టితో చూసే స్వభావం, క్యాలిక్యులేషన్స్, వ్యాపార లావాదేవీల చిట్టాపద్దులు (అకౌంట్స్)పై ఆసక్తి ఉన్నవారికి అనుకూలమైన గ్రూప్లు సీఈసీ, ఎంఈసీ..హెచ్ఐస్ఈసీ గ్రూప్లో చేరాలనుకునే విద్యార్థులకుముఖ్యంగా ఉండాల్సిన లక్షణాలు..

రాత,నైపుణ్యాలు, నిరంతర అధ్యయనం. విస్తతంగాఉండే అంశాల నుంచి కీలకమైన వాటిని గుర్తించే సునిశిత పరిశీలన దష్టితో పాటు సామాజిక అంశాలపై అవగాహన, సమాజంలో నిరంతరం చోటు చేసుకునే పరిణామాలను అన్వేషించే నైపుణ్యం ఉన్న వారికి ఎంతో చక్కని గ్రూప్ హెచ్ఐస్ఈసీ. ఇంటర్ హెచ్ ఈసీ పూర్తిచేసిన తర్వాతఉన్నతవిద్యాపరంగా ఎన్నో అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. సర్టిఫికెట్ కోర్సుల నుంచి డిగ్రీ స్థాయి వరకు వివిధ కోర్సులను వీరు అభ్యసించవచ్చు. సంప్రదాయ డిగ్రీకోర్సులతోపాటు కోర్సులు విద్యార్థులను ఆహ్వానిస్తున్నాయి..ఉన్నతవిద్య మాత్రమే కాకుండా ఉన్నతోద్యోగాల దిశగా కూడా అనేక అవకాశాలనుఉన్నతవిద్య మాత్రమే కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే వివిధ ఉద్యోగ నియామక పరీక్షల్లో విజయం సాధించి ప్రభుత్వ ఉద్యోగాన్ని ఖాయం చేసుకుని ఉన్నత కెరీర్‌కు బాటలు వేసుకోవచ్చు. ఉన్నత విద్య కోణంలోనూ హెచ్ఐసీ తర్వాత అనేక అవకాశాలున్నాయి. ఒకప్పుడు హెచ్ ఈసీ తర్వాత బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ చేరడమే మార్గంగా ఉండేది. కానీ ఇప్పుడుస్పెషలైజేషన్లు (ఉదా: హోటల్ మేనేజ్మెంట్టూరిజం,

అండ్హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్, సోషల్ వర్క్ తదితర వృత్తి విద్య స్పెషలైజేషన్లు) అందుబాటులోకివచ్చాయి

వీటిలో ఈ నైపుణ్యాలు ఉండాలి

విస్తృతంగా ఉండే అంశాల నుంచి కీలకమైన వాటిని గుర్తించే సునిశిత పరిశీలన దష్టితో పాటు సామాజిక అంశాలపై అవగాహన, సమాజంలోనిరంతరం చోటు చేసుకునే పరిణామాలనుఅన్వేషించే నైపుణ్యం ఉన్న వారికి సరైన గ్రూప్ హెచ్ఐసీ..ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ.. ఇంటర్లో చాలా మంది ఎంపిక చేసుకునే గ్రూపులివి! ఉన్నత విద్యా కోర్సుల్లో చేరి, నచ్చిన కెరీర్ను అందుకునేందుకు ఇవి బాటలు వేస్తాయి. అయితే పది తర్వాత రెండేళ్లకే పదిలమైన ఉపాధిని అందించే కోర్సులు ఒకేషనల్ కోర్సులు. విద్యార్థికి ప్రత్యేక వత్తి నైపుణ్యాలు అందించి, కోర్సు పూర్తయిందే తడవు ఉద్యోగాన్ని లేదంటే స్వయం ఉపాధిని ఇంటర్ వొకేషనల్ కోర్సులు అందిస్తున్నాయి. ఈ కోర్సుల్లో చేరాలనుకునే విద్యార్థులకు ప్రాక్టికల్ పరిజ్ఞానం సముపార్జనకు, క్షేత్రస్థాయిలో పనిచేసేందుకు సన్నద్ధత అవసరం. ప్రస్తుతం ఇంటర్లో ఆటోమొబైల్ ఇంజనీరింగ్ టెక్నీషియన్, మెకానికల్ ఇంజనీరింగ్ టెక్నీషియన్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ టెక్నీషియన్,ఎలక్ట్రికల్ టెక్నీషియన్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్,



కన్‌స్ట్రక్షన్ టెక్నాలజీ, క్రాప్ ప్రొడక్షన్ అండ్ మేనేజ్మెంట్, బ్యాంకింగ్అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్‌కోర్సులున్నాయి.

పాలిటెక్నిక్ కోర్సుల్లో..

ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ వొకేషనల్ కోర్సులు పూర్తిచేసిన వారు బ్రిడ్జ్ కోర్సు, ఎంసెట్ ద్వారా ఇంజనీరింగ్ గ్రాడ్యుయేషన్ కోర్సుల్లో చేరొచ్చు. లేదంటే 10 శాతం కోటా కింద సంబంధిత..పాలిటెక్నిక్ కోర్సుల్లో రెండో సంవత్సరంలో చేరొచ్చు. బీఏ, బీకామ్ కోర్సుల్లోనూప్రవేశించవచ్చు.ఉన్నత విద్య కాకుండా ఉపాధి కావాలంటే చేసినకోర్సులను బట్టి ఆయా సంస్థల్లో ఉద్యోగాలు పొందొచ్చు. ప్రారంభంలో రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు వేతనాలు ఉంటాయి. తర్వాత అనుభవం, పనితీరు ఆధారంగా వేతనాలు పెరుగుతాయి. స్వయం ఉపాధి ద్వారా అధిక మొత్తాలను ఆర్జించవచ్చు. మరికొందరికి ఉపాధి కల్పించవచ్చు.విద్యార్థికి ప్రత్యేక వత్తి నైపుణ్యాలు అందించి, కోర్సు పూర్తయిందే తడవు ఉద్యోగాన్ని లేదంటే స్వయం ఉపాధిని ఇంటర్ వొకేషనల్ కోర్సులు అందిస్తున్నాయి. వీటిలో చేరాలనుకునే వారికి ప్రాక్టికల్ పరిజ్ఞానం సముపార్జనకు, క్షేత్రస్థాయిలో పనిచేసేందుకు సన్నద్ధత అవసరం.

గ్రూపు ఆధారంగానే విద్యార్థి భవిష్యత్తు..


పదో తరగతి పరీక్షల్లో విజయం సాధించడం పూర్తయిందంటే విద్యార్థులు తమ విద్యా జీవితంలో ఒక మైలురాయిని చేరుకున్నట్లే! ఆపై ఇంటర్మీడియెట్ లో ఎంపిక చేసుకునే గ్రూపు ఆధారంగానే విద్యార్థి భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. అందువల్ల ఈ విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. పదో తరగతిలో ఏ సబ్జెక్టులో మార్కులు ఎక్కువగా వచ్చాయి? ఫిజికల్ సెన్సెస్, మ్యాథమెటిక్స్ పై ఆసక్తి కనబరిచారా? లేదంటే బొమ్మలు బాగా వేయగలిగి, జీవశాసాలపై...ఒకమైలురాయిని చేరుకున్నట్లే! ఆపైఇంటర్మీడియెట్ లో ఎంపిక చేసుకునే గ్రూపుఆధారంగానే విద్యార్థి భవిష్యత్తు ఆధారపడిఉంటుంది. అందువల్ల ఈ విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. పదో తరగతిలో ఏ సబ్జెక్టులో మార్కులు ఎక్కువగా వచ్చాయి? ఫిజికల్ సెన్సెస్, మ్యాథమెటిక్స్ పై ఆసక్తి కనబరిచారా? లేదంటే బొమ్మలు బాగా వేయగలిగి, జీవశాస్త్రాలపై ఆసక్తి చూపారా? విశ్లేషించుకోవాలి. వీటి ఆధారంగానే ఇంటర్ గ్రూపును ఎంపిక చేసుకోవాలి. గ్రూపు ఎంపిక విషయంలో తల్లిదండ్రులు తమ పిల్లలపై ఒత్తిడి తేకూడదు. పిల్లల ఆసక్తి, సామర్థ్యం ఆధారంగా మార్గనిర్దేశనం చేయాలి. లేదంటే ప్రతికూల ఫలితాలు వచ్చే అవకాశముంది. ఇతర గ్రూపులతో పోల్చితే బైపీసీ చేసుకోవాలనుకున్నప్పుడుగ్రూపును ఎంపిక మరింత బాగా ఆలోచించాలి.

ఇంటర్ తర్వాత బాగా డిమాండ్ ఉన్న కోర్సులివే..!

నవతెలంగాణ-నల్లగొండ డెస్క్

మన విద్యావ్యవస్థలో ఇంటర్మీడియట్ లేదా తత్సమాన కోర్సుతో మొదలయ్యే కాలేజీ దశ విద్యార్థి భావి జీవితానికి అత్యంత కీలకం. పాఠశాల దశకు పూర్తి భిన్నమైన ఇంటర్మీడియట్‌లో వివిధ కోర్సులు, గ్రూపులు ఉంటాయి. తన ఆసక్తి, ఆకాంక్షలకు అనుగుణంగా ఒక స్పష్టమైన నిర్ణయంతో ఇంటర్మీడియట్‌లో విద్యార్థులు ప్రవేశం పొందాలి. ఉన్నత చదువులు, మంచి కెరీర్‌కు ఇక్కడే బీజం పడుతుంది. ఇంటర్మీడియట్‌లో మ్యాథ్స్, సైన్స్, ఆర్ట్స్ వంటి సబ్జెక్టులను ఎంపిక చేసుకునేవారు సంబంధిత సబ్జెక్టుల్లోనే ఉన్నత చదువులకు, మేలైన కెరీర్‌కు బాటలు వేసుకోవాలి. కాలేజీ స్థాయిలోనే కెరీర్‌కు సరైన వ్యూహం అవసరం. ఆసక్తి, అభిరుచి, నైపుణ్యాలతో పాటు భవిష్యత్‌లో అవకాశాలు, లక్ష్యసాధన, ఉపాధి, పరిశోధన వంటి అంశాలను బేరీజు వేసుకోవాలి.

ఇంటర్ తర్వాత బాగా డిమాండ్ ఉన్న కోర్సులివే..!



ఈ-కామర్స్/డిజిటల్ మార్కెటింగ్
హోటల్ మేనేజ్‌మెంట్
యానిమేషన్/మల్టీమీడియా
ఫ్యాషన్ డిజైనింగ్/ ఇంటీరియర్ డిజైనింగ్ తదితరాలు
ఈవెంట్ మేనేజ్మెంట్
స్టాటిస్టిక్స్‌జి
మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ
బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్ మేనేజ్‌మెంట్
ఇన్సూరెన్స్
ఎడ్యుకేషన్ టెక్నాలజీ
లాజిఫైన్ ఆర్ట్స్/ఆర్కిటెక్చర్

నవతెలంగాణ

సివిల్స్ ఉచిత శిక్షణకు జులై 2 వరకు గడువు

నల్లగొండకలెక్టరేట్ :షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖకు చెందిన రాష్ట్ర స్టడీసర్కిల్‌లో సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్స్ (పదినెలల రెసిడెన్షియల్) కోచింగ్ కై దరఖాస్తు చేసుకునేందుకు ఆఖరు తేదీ జూలై 2 తేదీ అని స్టడీసర్కిల్ డైరెక్టర్ శ్రీధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి 2300 మంది దరఖాస్తు చేసుకున్నారని, రాత పరీక్షను హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్‌లలో జూలై 9 వ తేదీన నిర్వహిచనున్నట్టు పేర్కొన్నారు. రాత పరీక్షను అప్లై చేసిన అభ్యర్థులు తమకు అనుకూలమైన, ఎంపిక చేసుకున్న నగరం లేదా పట్టణము నందు రాయవచ్చునని తెలిపారు. ఆశావహులైన పట్టభద్రులు, రాష్ట్ర స్టడీసర్కిల్‌లో ప్రవేశం పొంది ఈ అవకాశం వినియోగించుకునేందుకు ప్రవేశపరీక్షకై వచ్చే నెల రెండవ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. w ww.tsstudycircle.co.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

12వ తరగతిలో ఆర్ట్స్,హ్యూమానిటీస్ తర్వాత కెరీర్

ఈ కోర్సుపై ఓ లుక్కేయండి!



నవతెలంగాణ-నల్లగొండడెస్క్

ఒకప్పుడు సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్‌లలో మాత్రమే కెరీర్ ఉంటుందన్న అపోహ ఉండేది. అయితే తల్లిదండ్రులతో పాటు విద్యార్థుల్లోనూ కొద్దీ కాలంగా ఆ ధోరణి మారుతోంది. ఎందుకంటే కాలం మారుతోంది.. విద్యార్థుల ఎంపికలు కూడా మారుతున్నాయి. హ్యూమానిటీస్ విద్యార్థుల్లో బాగా ప్రాచుర్యం పొందుతోంది. 12వ తరగతిలో ఆర్ట్స్/హ్యూమానిటీస్ తర్వాత కెరీర్ సెట్ అయ్యే ఛాన్స్ లు ఉన్నాయి. విద్యార్థులు ఎంచుకోవడానికి అనేక హ్యూమానిటీస్ కెరీర్ ఆప్షన్లు ఉన్నాయి. వారు చేయవలసిందల్లా హ్యూమానిటీస్ తర్వాత కెరీర్ ఎంపికల గురించి అవగాహన పొందడం మాత్రమే.

హ్యూమానిటీస్ స్ట్రీమ్ అంటే ఏమిటి?

హ్యూమానిటీస్ అనేది ఆర్ట్స్ లో ది బెస్ట్ గా చెప్పే గ్రూప్. మానవ సమాజం గురించి ఇందులో ఉంటుంది. మానవ శాస్త్రం,పురావస్తు శాస్త్రం, మానవ చరిత్ర, ప్రాచీన, ఆధునిక భాషాశాస్త్రం, భాషలు,చట్టం, రాజకీయ శాస్త్రం, సాహిత్యం, తత్వశాస్త్రం ఇందులో భాగం. 12వ తరగతి హ్యూమానిటీస్ గ్రూప్ తీసుకున్న వారికి కెరీర్ లో చాలా మంచి ఆప్షన్లు ఉన్నాయి.

అంతర్జాతీయ సంబంధాల నిపుణుడు

ఇంటర్నేషనల్ రిలేషన్స్ స్పెషలిస్ట్‌గా, మీరు అంతర్జాతీయ వ్యవహారాలు, ప్రపంచంలోని వివిధ దేశాల మధ్య సంబంధాలను అధ్యయనం చేయడం, పరిశోధించడం, విశ్లేషించడం అవసరం. రాజకీయ వ్యవహారాలు, వాణిజ్య వ్యవహారాలు, ఇమ్మిగ్రేషన్, రక్షణ వ్యవహారాలకు సంబంధించిన విధానాలను రూపొందించడంలో మీరు ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభుత్వాలు, వివిధ ప్రభుత్వ సంస్థలకు సహాయం చేస్తారు. సంస్థ విధానాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇతరులతో చర్చిస్తారు.

విద్యా అవసరాలు ఒకరు తమ గ్రాడ్యుయేషన్‌ను పొలిటికల్ సైన్స్ , హిస్టరీ , జియోగ్రఫీ , ఎకనామిక్స్ ,సోషియాలజీ ,లిబరల్ ఆర్ట్స్‌లో లేదా ఇంటర్నేషనల్ రిలేషన్స్‌లో విజయవంతంగా ఇంటర్నేషనల్ రిలేషన్స్ స్పెషలిస్ట్‌గా మార్చవచ్చు, ఆపై సీనియర్ స్థాయి ఉద్యోగాల కోసం పోస్ట్ గ్రాడ్యుయేషన్ స్థాయి అధ్యయనాలు చేయవచ్చు.

జీతం - అంతర్జాతీయ సంబంధాల నిపుణుడు లేదా దౌత్యవేత్త ప్రారంభ జీతం దాదాపు రూ. ప్రభుత్వంలో పనిచేస్తే నెలకు లక్ష. సెక్టార్, ప్రైవేట్ రంగంలో పని చేసే వారు రూ. 50,000- రూ. నెలకు 55,000.

సైకాలజిస్ట్

హ్యూమానిటీస్ తర్వాత ఒక సైకాలజిస్ట్‌గా మారడం ఉత్తమ కెరీర్ ఎంపికలలో ఒకటి కావచ్చు . వీళ్లు భావోద్వేగ, సామాజిక సమస్యలను పరిశీలించడం, పరీక్షించడం, రికార్డులు/చరిత్రను విశ్లేషించడం, అలాగే మానవునిలో ఏదైనా నిర్దిష్ట మానసిక రుగ్మతలను నిర్ధారించడం ద్వారా గుర్తిస్తారు. మనస్తత్వవేత్తగా విశ్లేషణ నైపుణ్యాలు, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, సహనం, విశ్వసనీయత, సమస్య పరిష్కార నైపుణ్యాలు, పరిశీలనా నైపుణ్యాలు కలిగి ఉండాలి. సైకోలజిస్టులు ఆసుపత్రులు, పాఠశాలలు, కార్పొరేట్లు, పునరావాస కేంద్రాలు, ప్రత్యేక పాఠశాలలు, మానసిక ఆరోగ్య క్లినిక్‌లు మొదలైన వాటిలో పని చేస్తారు.

విద్యా అవసరాలు - సైకాలజిస్ట్ కావడానికి, మీరు తప్పనిసరిగా సైకాలజీలో బ్యాచిలర్ డిగ్రీని పొంది ఉండాలి. ఆపై అప్లైడ్ బిహేవియర్ అనాలిసిస్ (సైకాలజీ), అప్లైడ్ సైకాలజీ, బిహేవియరల్ న్యూరోసైన్స్, కౌన్సెలింగ్ సైకాలజీ, క్లినికల్ సైకాలజీ, క్లినికల్ సైకాలజీ, థియాలికల్ సైకాలజీ లాంటి సంబంధిత స్పెషలైజేషన్‌లో మాస్టర్స్ డిగ్రీని పొంది ఉండాలి.

లాయర్:

12వ తరగతిలో హ్యూమానిటీస్ తర్వాత లాయర్‌గా మారడం ఉత్తమ కెరీర్ ఎంపికలలో ఒకటి. దీనికి చాలా డిమాండ్ ఉంది. కార్పొరేట్ చట్టం, అంతర్జాతీయ చట్టం, మానవ హక్కుల చట్టం,సైబర్ చట్టం,పర్యావరణ చట్టం, దివాలా, పన్ను,కుటుంబ చట్టం. ఆర్ట్స్ కెరీర్ ఎంపిక తర్వాత న్యాయవాదిగా మారడం బెస్ట్ కెరీర్ ఆప్షన్

ఆర్కియాలజిస్ట్

తవ్వకాల్లో బయటపడిన ప్రాచీన కళాఖండాలను, ఆయుధాలు వస్తువులను భద్రపరిచే నిపుణులకు ప్రాధాన్యం పెరుగుతోంది. ఆయా వస్తువులతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రదర్శనశాలలను నిర్వహిస్తున్నాయి. చరిత్రకారులు, ఆర్కియాలజిస్టుల అవసరం ఎంతో ఉంది. ఇప్పుడున్న కట్టడాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా, నిర్మాణాలు దెబ్బతినకుండా వాటిని పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఇలా చరిత్రకు సంబంధించి వివిధ విభాగాల్లో ఆర్కియాలజిస్టులుగా అవకాశాలు ఉన్నాయి.



బోలెడు జాబ్స్ మీ సొంతం

హ్యూమానిటీస్/సోషల్ సైన్సెస్లో ఎన్నో పాపులర్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఎప్పటి నుంచో ఉన్నవాటితోపాటు కొత్త స్పెషలైజేషన్లు/సబ్జెక్టులను యూనివర్సిటీలు ప్రవేశపెడుతున్నాయి. దేశ సామాజిక, ఆర్థిక పరిస్థితులు, కంపెనీలు, కార్పొరేట్ల అవసరాలకు తగిన కోర్సులను ఆఫర్ చేయడంలో ముందుంటున్నాయి. బీఏ/ఎంఏలో జాగ్రఫీ, హిస్టరీ, యా నిసెంట్ ఇండియన్ హిస్టరీ-కల్చర్ అండ్ ఆర్కియాలజీ, సోషియాలజీ, సోషల్ వర్క్, రూరల్ డెవలప్మెంట్, ఎకనామిక్స్, ఇంగ్లిష్, స్పానిష్, ఫ్రెంచ్, జర్మన్, పాలిటీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్స్, పబ్లిక్ రిలేషన్స్, ఎడ్యుకేషన్, ఉమెన్స్ స్టడీస్, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ వంటి కోర్సులు చదివిన వారికి నేడు వివిధ రంగాల్లో అపారమైన అవకాశాలు ఎదురు చూస్తున్నాయి.

జిల్లాలో మన ఊరు-మనబడికి మహర్దశ

నవతెలంగాణ-భువనగిరి

పేద పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడానికి మన ఊరు మనబడి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేశారు అందుకోసం డిజిటల్ బోధన వైపు తీసుకరావడం ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. అన్ని రంగులతో కార్పొరేట్ స్థాయిని విద్యను అందించాలని ప్రయత్నాలు చేస్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో విద్యాశాఖ నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించడానికి కృషి చేస్తుంది. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి కె. నారాయణరెడ్డి తో నవ తెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూ

జిల్లాలో ఎన్ని పాఠశాలలు ఉన్నాయి?

జిల్లాలో మొత్తం 921 పాఠశాలల్లో 1,09,387 మంది విద్యార్థులు 1 నుండి 12వ తరగతి వరకు విద్యనభ్యసిస్తున్నారు. 'పాఠశాల విద్యాశాఖ' ఆధ్వర్యంలో 744 ప్రభుత్వ పాఠశాలలు, 158 ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. 19 పాఠశాలలు సంక్షేమశాఖల ఆధ్వర్యంలో నిర్వహించబడే రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి. వీటిలో మొత్తం 7531 మంది ఉపాధ్యాయులు పనిచేస్తుండగా, 3944 మంది ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలల్లోను , 3071 మంది ఉపాధ్యాయులు ప్రైవేటు పాఠశాలల్లో బోధిస్తుండగా, రెసిడెన్షియల్ పాఠశాలల్లో సుమారు 516 మంది ఉపాధ్యాయులు పని చేస్తున్నారు.

విద్యార్థుల మానసిక ఒత్తిడిని ఎలా తగ్గిస్తారు?

విద్యార్థులకు మానసిక ఒత్తిడిని తగ్గించడానికి జిల్లాలో విద్యతోపాటు మోటివేషన్ తరగతులు నిర్వహిస్తాం. క్రీడలు, సంస్కృతి కార్యక్రమాల పట్ల ఆసక్తి పెంచుతాము ప్రైవేట్ స్కూళ్ల వారు ఐఐటి ఇతర కోచింగ్ ల పేరు మీద ఆరో తరగతి నుండి ఇతర పుస్తకాలు చదువుపిస్తూ భారం వేస్తున్నారు. పాఠశాలలో విద్యాశాఖ నిబంధనల మేరకు అర్హత ఉన్న టీచర్లు మాత్రమే ప్రైవేట్ పాఠశాలల్లో నియమించాలి. పుస్తకాలను క్యాంపస్‌లో అమ్మరాదు. ఒకవేళ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

మన ఊరు మనబడి ద్వారా ఉపయోగాలు

తెలంగాణ ప్రభుత్వ బడి 'మన ఊరు - మన బడి' , 'మన బస్తీ - మన బడి' కార్యక్రమంతో సకల వసతులతో కొత్త రూపును సంతరించుకున్నది. ఈ కార్యక్రమం ద్వారా వందలాది పాఠశాలలు మొదటి దశలో ఆకర్షణీయంగా, అందంగా సింగారించుకున్నాయి. దీంతో ఆయా పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మారిపోవడంతో పాటు గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు ఉన్నతమైన నాణ్యమైన



విద్య లభిస్తున్నది. జిల్లాలోని 712 ప్రభుత్వ, స్థానిక సంస్థల ఆధ్వర్యంలోని పాఠశాలల్లో చదువుతున్న సుమారు 55012 మంది విద్యార్థులకు సమగ్రమైన, నాణ్యమైన విద్యనందించడడానికి ప్రభుత్వ ఆదేశాలను అమలు చేస్తున్నాము.
దశల వారీగా రానున్న 3 సంవత్సరాల కాలంలో సకల సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను సమూలంగా మార్చి అత్యున్నత స్థాయిలో విద్యనందించేలా, సగర్వంగా తలెత్తుకునేలా చేయడానికి అన్ని రకాల సౌకర్యాలతో సమాజ భాగస్వామ్యంతో బడిని తీర్చిదిద్దుతున్నారు. ఇందులో భాగంగా మొదటి దశలో 251 (35) పాఠశాలల్లో కార్యక్రమాన్ని ప్రారంభించారు. తద్వారా మొదటి దశలో 19250 మంది విద్యార్థులు లబ్ధి పొందుతున్నారు. ఇందుకోసం రూ.81.4 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నారు. 3 దశల్లో దీన్ని పూర్తి చేయడానికి రూ. 244.2 కోట్ల రూపాయలతో ప్రణాళికలు రూపొందించి ఖర్చు చేస్తున్నారు.

మధ్యాహ్న భోజన పథకం

మన జిల్లాలోని 712 ప్రభుత్వ పాఠశాలల్లోని సుమారు 55012 మంది పిల్లలు 'మధ్యాహ్న భోజన పథకం' ద్వారా లబ్ధి పొందుతున్నారు. ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నిర్వహించబడే పథకం అయినప్పటికీ, మన రాష్ట్రంలో దీనికి ప్రత్యేకత ఉండడం గమనార్హం. కేంద్ర ప్రభుత్వ సహకారంతో మన రాష్ట్రంలో 8వ తరగతి వరకు అమలయ్యే ఈ పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 9, 10 తరగతులకు విస్తరించి సన్న బియ్యంతో కూడిన నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నది.

ఫోర్టిఫైడ్ రాగి జావ (మాల్ట్)

జిల్లాలోని 712 ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుకుంటున్న 55012 మంది విద్యార్థులకు ఉదయం రాగి జావను అందిస్తున్నాము అల్పాహారంగా . . దీని వల్ల విద్యార్థులకు అవసరమైన కాల్షియం, ఇనుము, మినరల్స్, విటమిన్స్ వంటివి సమృద్ధిగా లభిస్తాయి. తద్వారా ఆరోగ్యం మెరుగుపడుతుంది.

గురుకులాలు (రెసిడెన్షియల్), ఆదర్శ పాఠశాలలు ఎన్ని?

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు 05 సంక్షేమ శాఖలు (బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ) పాఠశాలలు ఉండగా, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత జిల్లాలో 19 రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటుచేసి నాణ్యమైన విద్యనందిస్తున్నాయి. మన గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు దేశంలో నాణ్యమైన విద్యనందించడంలో ఆదర్శంగా నిలిచి అగ్ర స్థానంలో ఉన్నాయి. అలాగే పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించడుతున్న 7 తెలంగాణ ఆదర్శ పాఠశాలలు (మోడల్ స్కూల్స్) కూడా



ఇదే కోవలో పయనించి 6 నుండి 12వ తరగతి వరకు నాణ్యమైన విద్యకు ప్రతిరూపంగా నిలుస్తున్నాయి.

నాణ్యమైన విద్యగుణాత్మక కార్యక్రమాలు ఉన్నాయా?

బడీడు పిల్లలు బడికి రావడం ఎంత ముఖ్యమో ! వారందరూ వారి వయసుకు తగ్గ తరగతికి చెందిన సామర్థ్యాలను సాధిం చడం అంతే ముఖ్యం. దీనిని దష్టిలో ఉంచుకొని విద్యార్థులందరు నాణ్యమైన విద్యను పొందేలా చేయడానికి శ్రీకారం చుట్టాము.

ఆంగ్ల మాధ్యమం

పేద, బడుగు వర్గాల పిల్లలు కూడా ప్రభుత్వ బడుల్లో ఆత్మవిశ్వాసంతో నేర్చుకునేలా 2022-23 విద్యాసంవత్సరం నుండి 8వ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టారు. ఈ సంవత్సరం 9వ తరగతికి విస్తరించారు. ఇందుకనుగుణంగా ద్విభాషా వాచకాలను ఎస్.సి.ఇ.ఆర్.టి. రూపొందించింది. ఆంగ్లభాష మాధ్యమంలో బోధించే ఉపాధ్యాయుల ఆంగ్ల భాష బోధన సామర్థ్యాలను పెంపొందించడానికి ఐదు వారాలు శిక్షణా కార్యక్రమాలను నిర్వహించారు.

తొలిమెట్టు కార్యక్రమం

సంవత్సరం నుండి ప్రాథమిక పాఠశాలలో 1 నుండి 5 తరగతుల విద్యార్థులందరూ ఆయా తరగతులకు చెందిన సామర్థ్యాలను సాధింపజేయడం కోసం 'తొలిమెట్టు' ప్రతీ విద్యార్థి స్థాయిని గుర్తించడానికి 'ప్రారంభ పరీక్ష' నిర్వహించారు. ఆ తరగతికి అవసరమైన 'కనీస సామర్థ్యాల'ను సాధింపజేసి ఆ తదుపరి ఆయా తరగతుల యొక్క సామర్థ్యాలను సాధింపజేయడానికి ప్రణాళిక చేశారు. ఇందుకోసం జిల్లాలోని 1364 మంది ఉపాధ్యాయులకు శిక్షణా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా 24919 మంది విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందుతున్నారు. ఈ కార్యక్రమాన్ని నిశితంగా పరిశీలించి ఉపాధ్యాయులకు తగిన సలహాలు, సూచనలు ఇవ్వడానికి 17 మంది మండల నోడల్ అధికారులను నియమించాం.

ఉన్నత పాఠశాలల్లో అభ్యసన అభివృద్ధి కార్యక్రమం

ప్రాథమిక పాఠశాలల్లో 'తొలిమెట్టు' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న విధంగానే ఉన్నత పాఠశాలల్లో 6 నుండి 9వ తరగతి వరకు అభ్యసన అభివృద్ధి కార్యక్రమంను 2023-24 విద్యా సంవత్సరం నుండి నిర్వహించడానికి ప్రణాళికలు రూపొందించారు.

10వ తరగతికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక

10వ తరగతిలో చేరిన విద్యార్థులందరూ ఉత్తీర్ణత పొందేలా, ఉన్నత గ్రేడులు సాధించేలా మాస వారీగా సూక్ష్మ స్థాయి ప్రణాళికతో కూడిన కార్యాచరణ ప్రణాళికలను విద్యాశాఖ రూపొందిస్తున్నది. పాఠ్యాంశాల ఆధారంగా విద్యార్థుల స్థాయికి అనుగుణమైన అభ్యాసాన్ని కల్పిస్తారు. ఇందుకోసం 'అభ్యాస దీపిక'లను అందించి అభ్యాసం కల్పిస్తున్నాం. వాచకాల ఆధునీకరణ ఎప్పటికప్పుడు చేస్తున్నారు.

పుస్తక ప్రపంచం రీడింగ్ కార్నర్లు

ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు చదువడం అలవాటుగా చేయడానికి వీలుగా గ్రంథాలయాలను బలోపేతం చేయడం ద్వారా పుస్తక ప్రపంచం రీడింగ్ కార్నర్లు ను ఏర్పరుస్తున్నారు. వీటి వల్ల విద్యార్థుల్లో పఠన సామర్థ్యం పెంపొందడంతో పాటు అవగాహన పరిధి విస్తతమవుతుంది. ఇందుకోసం మొదటి దశలో 152 ప్రాథమిక పాఠశాలల్లో, ప్రాథమికోన్నత పాఠశాలల్లో గ్రంథాలయ పుస్తకాలను పంపిణీ చేశారు. దశల వారీగా అన్ని పాఠశాలలకు పంపిణీ చేయడానికి ప్రణాళిక చేశారు. అన్ని తరగతులకు ప్రతీ రోజు పుస్తక పఠనం కోసం ఒక పిరియడ్‌ను కేటాయించారు. ఈ పీరియడ్‌లో పఠన వ్యూహాలను అమలుపరుస్తారు.
బాలికా సాధికారత బాలికల విద్య కేజీబీవీల ద్వారా బాలికా విద్యను వృద్ధిపరచడం మీద పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక దృష్టిని సారించింది. 2017 నుండి పాఠశాల విద్యాశాఖలో 'పారదర్శక సుపరిపాలన' విధానాల కోసం ఐఎస్ఎంఎస్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ మేనేజ్మెంట్ సిస్టం ప్రారంభించాం. ఆన్లైన్లో ద్వారా పరిపాలన సంస్కరణలకు శ్రీకారం చుట్టాం. ఇప్పటికే అన్ని పాఠశాలకు ట్యాబ్‌లు అందజేసి సంస్కరణలకు శ్రీకారం చుట్టాం. ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు, అన్ని రకాల సమాచారాలను, బదిలీలు, పదోన్నతులు మొదలగు వివరాలను సాంకేతికత సహాయంతో సేకరించి నిర్వహిస్తున్నాం.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు - ప్రోత్సాహకాలు

పాఠశాల విద్యలో అందించే ప్రోత్సాహకాలు అనగా 2 జతల యూనిఫామ్స్, ఉచిత పాఠ్యపుస్తకాలు, రవాణా భత్యం, స్కాలర్ షిప్స్, నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నాము. ప్రతి విద్యార్థికి అనగా 55012 మందికి ఈ విద్యా సంవత్సరం నుండి ఉచిత నోటుబుక్కులు పంపిణీ చేస్తున్నాము

10వ తరగతి విద్యార్థులకు అభ్యాస దీపికలు

పాఠశాల విద్యలో 10వ తరగతి చివరిది. 10వ తరగతి ఉత్తీర్ణత వల్ల విద్యార్థులకు గుర్తింపు లభిస్తుంది. ఉన్నత విద్యకు, ఉపాధికి అవకాశాలు లభిస్తాయి. కాబట్టి 10వ తరగతి చదువుతున్న ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత పొందేలా పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి అమలుపరుస్తున్నది. విద్యార్థుల అభ్యాసం కోసం 'అభ్యాస దీపిక' లను రూపొందించి అందిస్తున్నారు. దీని వల్ల ప్రతి విద్యార్థి ఉత్తీర్ణత పొందేలా, అలాగే ప్రతిభావంతులు ఉత్తమ గ్రేడులను సాధించడానికి అవకాశం లభిస్తుంది.

భవిత కేంద్రాలు

వికలాంగులైన పిల్లల గురించి కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి వారంతా విద్యా స్రవంతిలో కొనసాగేలా, అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టింది. 17 మండల కేంద్రాల్లోలభవిత' కేంద్రాలను ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తున్నారు. వైకల్యం కలిగిన విద్యార్థులను ఈ కేంద్రానికి తీసుకొని రావడం కోసం వారి తల్లి దండ్రులకు సంవత్సరానికి రూ.3500 చొప్పున డబ్బులు చెల్లిస్తున్నారు. వైకల్యం కలిగిన బాలికలకు సంవత్సరానికి రూ.2000ల స్కాలర్‌షిప్‌ను మంజూరు చేస్తున్నాం.

కొలుపుల వివేకానంద,
నవతెలంగాణ-భువనగిరి



పది తర్వాత ఏ కోర్సు తీసుకోవాలో తెలియట్లేదా?

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

పదో తరగతి విద్యార్థుల్లో ఒకటే కన్‌ఫ్యూజన్.. ఏ కోర్సు తీసుకోవాలి? ఏ కోర్సు తీసుకుంటే కెరీర్‌లో దూసుకెళ్లవచ్చు. ఏ రంగంలో ఎటువంటి ఉద్యోగావకాశాలు ఉంటాయి అసలు పదో తరగతి తర్వాత చదవదగిన కోర్సులు ఎన్ని ఉంటాయి.. వంటి ఎన్నో ప్రశ్నలు. సమాధానాలు మాత్రం కొందరి దగ్గరే ఉంటాయి. తోటి స్నేహితులు, క్లాస్ మెట్స్, పక్కింటి వాళ్లు తీసుకున్నారు కదా! అని కళ్లు మూసుకుని ఏదో ఒక కోర్సులో జాయిన్ అయినా.. ఏ మాత్రం తప్పుడు నిర్ణయం తీసుకున్నా జీవితమంతా బాధపడవల్సి ఉంటుంది. అందుకే ఇప్పుడు తీసుకునే నిర్ణయం తెలివైనదై ఉండాలి. విద్యార్థుల ఆసక్తికి అనుగుణంగా కెరీర్‌ను ఎంపిక చేసుకునేదై ఉండాలి. అందుకు ఇప్పుడు వేసే అడుగు పదిలంగా వేయాలి. టీచర్లు, ఉన్నత చదువులు చదువుకున్న పెద్దల నుంచి సరైన సలహాలు, సూచలను తీసుకొని ముందుకు వెళ్లాలి. అన్ని కోణాల్లో ఆలోచించిన తర్వాతే భవిష్యత్తు నిర్ణయం తీసుకోవాలి. కోర్సు లేదా కెరియర్ ఎంపిక సరిగా ఉంటే దాదాపు సగం విజయం ఖాయమైనట్టే. అలాకాకుండా ఎంపీసీలో చేరిన ఆరు నెలల తర్వాత అయ్యో బైపీసీ తీసుకోవాల్సిందే అనుకోవడం వల్ల విలువైన ఏడాది సమయం వృథా కావడం తప్ప మరే ప్రయోజనమూ ఉండదు. ఇలా జరగకుండా ఉండాలంటే ఇంటర్‌లో ఉండే వివిధ గ్రూపులు, పాలిటెక్నిక్, ప్రత్యేక డిప్లొమాలు, ఒకేషనల్ విద్య, ఐటీఐ.. వంటి పదో తరగతి తర్వాత ఇంటర్‌లో ఎన్నుకోదగ్గ కోర్సుల వివరాలు ఇక్కడ మీ కోసం పొందుపరిచాం.. చదివి మీ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోండి..

ఇంటర్ గ్రూపులు-స్పెషలైజేషన్లు

ఎంపీసీ గ్రూపు: ఇంజనీర్‌గా కెరీర్‌లో స్థిరపడాలనుకునే వారు ఇంటర్మీడియెట్‌లో మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులతో (ఎంపీసీ) గ్రూపులో చేరొచ్చు. ఇంటర్ తర్వాత ఐఐటీ, నిట్, ఎంసెట్, జేఈఈ మెయిన్, బిట్‌శాట్ .. వంటి టాప్ ఇంజనీరింగ్ కాలేజీల్లో సీటు సంపాదించాలంటే ఇంటర్‌లో సరైన పట్టు ఉండాలి. అప్పుడే ఇటువంటి పోటీ పరీక్షల్లో మంచి ర్యాంకు వస్తుంది. ఎంపీసీ తర్వాత బీఎస్సీ, ఎమ్మెస్సీ, పీహెచ్‌డీ వంటి ఉన్నత విద్యను అభ్యసించి పరిశోధనలు దిశగా కెరీన్‌ను నడిపించుకోవచ్చు.

బైపీసీ: బైపీసీ గ్రూపులో బోటనీ, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులుంటాయి. వైద్య వత్తిలో స్థిరపడాలనుకునే వారు తొలుత పూర్తిచేయాల్సిన గ్రూప్ ఇది. బైపీసీ తర్వాత ఎంసెట్, ఎయిమ్స్, జిప్‌మర్, సీఎంసీ పరీక్షల ద్వారా ఎంబీబీఎస్‌లో చేరి డాక్టర్ అవవచ్చు.

ఎంఈసీ: ఎంఈసీ గ్రూపులో ఎకనామిక్స్, కామర్స్, మ్యాథమెటిక్స్ సబ్జెక్టులుంటాయి. ఎంఈసీ తర్వాత ఎకనామిక్స్ ఆనర్స్, మ్యాథమేటిక్ష్ ఆనర్స్, బీఎస్సీలో కంప్యూటర్ సైన్స్, బీబీఏ, బీకాం, బీఎమ్ఎస్, సీఏ, సీఎస్, బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చు.

సీఈసీ, ఎంఈసీ: ప్రస్తుత కార్పొరేట్ యుగంలో ఈ కోర్సులకు యమ డిమాండ్ ఉంది. వ్యాపార వ్యవహారాలు, గణాంకాల విశ్లేషణపై ఆసక్తి ఉన్నవారు సీఈసీ, ఎంఈసీ గ్రూపులను ఎంపిక చేసుకోవచ్చు. కామర్స్‌లో నైపుణ్యాలున్న వారు చార్టర్డ్ అకౌంటెన్సీ, కాస్ట్ అకౌంటెన్సీ, కంపెనీ సెక్రెటరీ వంటి ప్రొఫెనల్ కోర్సుల్లో రాణించేందుకు ఈ గ్రూపులు అనుకులమైనది.

హెచ్ఈసీ: ఇంటర్ హెచ్ఈసీ గ్రూపులో హిస్టరీ, ఎకనామిక్స్, సివిక్స్/కామర్స్ సబ్జెక్టులుంటాయి. సంప్రదాయ డిగ్రీ కోర్సులతోపాటు జాబ్‌ఓరియెంటెడ్ డిప్లొమా కోర్సులు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయి. ఉన్నతవిద్య మాత్రమే కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పొందే దిశగా కూడా అనేక అవకాశాలున్నాయి.

ఐటీఐ,ఐటీసీ ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ (ప్రభుత్వ), ఇండస్ట్రియ ల్ ట్రైనింగ్ సెంటర్ (ప్రైవేటు)లు సాంకేతిక రంగంలో శిక్షణ ఇచ్చే సంస్థలు. ఇవి కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని డెరైక్టరేట్ జనరల్ ఆఫ్ ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రైనింగ్ (డీజీఈటీ) పర్యవేక్షణలో పనిచేస్తున్నాయి. మూడు నెలల నుంచి మూడేళ్ల కాల పరిమితి గల ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, వెల్డర్, ప్లంబర్, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్, కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్, టర్నర్, రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండీషనింగ్ తదితర కోర్సులు చదవవచ్చు. ఈ కోర్సులు పూర్తయ్యాక అప్రెంటీస్‌గా పనిచేయవచ్చు. ఈ విధమైన కోర్సులను పూర్తిచేసిన వారికి రైల్వే, ఆర్మీ, పోలీసు, పారా మిలిటరీ తదితర ప్రభుత్వ ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగావకాశాలుంటాయి.

పాలిటెక్నిక్-స్పెషలైజేషన్లు

ఇంజనీరింగ్ పాలిటెక్నిక్ ఈ కోర్సు కాల పరిమితి మూడేళ్లు. యువత సత్వర ఉపాధి పొందేందుకు తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులను ఎన్నుకోవచ్చు. చిన్న వయసులోనే ఉన్నత ఉద్యోగాలు, అత్యున్నత సాంకేతిక విద్యకు ఈ కోర్సులు బలమైన పునాదులు వేస్తాయి. పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ ద్వారా ఈ కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చు. ఈ పరీక్షను స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ నిర్వహిస్తోంది. ఇందులో సాధించిన ర్యాంకు ద్వారా ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలలలో డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చు. సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్ ఇంజనీరింగ్, ఆటోమొబైల్ ఇంజనీరింగ్, రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్‌కండీషనింగ్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ వంటి మూడేళ్ల కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చు. కంప్యూటర్ ఇంజనీరింగ్, ఎంబెడెడ్ సిస్టమ్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ వంటి మూడున్నరేళ్ల కోర్సుల్లో కూడా ప్రవేశాలు పొందవచ్చు.

పాలిటెక్నిక్ డిప్లొమా కోర్సులు పూర్తిచేసిన వారు ఇంజనీరింగ్ బ్యాచిలర్ డిగ్రీ (బీటెక్/బీఈ) కోర్సుల్లో నేరుగా రెండో సంవత్సరంలో లేటరల్ ఎంట్రీ స్కీం ద్వారా ప్రవేశాలు పొందవచ్చు. దీనికి రాయాల్సి ఉంటుంది. డిప్లొమా కోర్సులు పూర్తిచేసిన వారు స్వయం ఉపాధిని కూడా పొందొచ్చు.అగ్రికల్చర్ పాలిటెక్నిక్ ఈ కోర్సుల కాల పరిమితి రెండేళ్లు. దీనిలో మూడు రకాల



కోర్సులుంటాయి. అవేంటంటే.. డిప్లొమా ఇన్ అగ్రికల్చర్, డిప్లొమా ఇన్ సీడ్ టెక్నాలజీ, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ డిప్లొమా. దీనిలో ప్రవేశాలు పొందాలంటే ఇంటర్, ఆపై కోర్సులు పూర్తిచేసిన వారు అర్హులు కారు. పదో తరగతి మాత్రమే అర్హత. దీనికి అగ్రి పాలీసెట్ పరీక్ష నిర్వహిస్తారు. ఈ అర్హత పరీక్షలో సాధించిన ర్యాంక్ ఆధారంగా ఆయా కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు. ఈ డిప్లొమా కోర్సులు పూర్తిచేసిన వారికి ఎరువులు, పురుగు మందులు, విత్తనాల సంస్థలు వంటివాటిలో ఉద్యోగాలు లభిస్తాయి.

వొకేషనల్ కోర్సులు ఇంటర్మీడియెట్‌లో రెండేళ్ల కాల వ్యవధిగల ఒకేషనల్ కోర్సులు ఇవి. ఆరు కేటగిరీల్లో మొత్తం 27 కోర్సులు అందుబాటులో ఉన్నాయి. క్రాప్ ప్రొడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్, అకౌంటింగ్ అండ్ ట్యాక్సేషన్, బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్, ఆఫీస్ అసిస్టెన్స్‌షిప్, ఆటోమొబైల్ ఇంజనీరింగ్ టెక్నీషియన్, మెకానికల్ ఇంజనీరింగ్ టెక్నీషియన్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ టెక్నీషియన్, ఎలక్ట్రికల్ టెక్నీషియన్ వంటి గ్రూపులు అందుబాటులో ఉన్నాయి.



ఇంటర్ వొకేషనల్ కోర్సుల్లో ముఖ్యమైనవి ఇంజనీరింగ్, టెక్నాలజీ కోర్సులు. వీటిల్లో టెక్నికల్ గ్రూపుల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు నేరుగా పాలిటెక్నిక్ సెకండియర్‌లో ప్రవేశం పొందవచ్చు. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ నిర్వహించే అప్రెంటీస్ పరీక్ష రాసే అవకాశం ఈ కోర్సులు చదివిన ఐటీఐ విద్యార్థులకు ఉంటుంది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన రైల్వేలు, గెయిల్, సెయిల్ వంటి భారీ కంపెనీల్లో ఉపాధి అవకాశాలు పొందవచ్చు.పై చదువులపై పెద్దగా ఆసక్తి లేనివాళ్లు పది అర్హతతో ఉన్న ఉద్యోగాలకోసం ప్రయత్నిస్తూనే దూరవిద్యలో దారులు వెతుక్కోవచ్చు. కాలేజీకి వెళ్లి చదవడం వీలు కానివారు ఓపెన్ స్కూల్ లేదా ఇగ్నో నుంచి నచ్చిన కోర్సుల్లో నైపుణ్యాలు పెంచుకోవచ్చు.

కోర్సును ఎలా ఎంచుకోవాలి?

కోర్సును ఎంచుకునే ముందు విద్యార్థులు తమ స్వీయ సామర్థ్యాలను విశ్లేషించుకోవాలి. ఇలా జరిగినప్పుడే సరైన నిర్ణయం తీసుకోవడానికి అవకాశముంటుంది. మ్యాథ్స్ అంటే భయం కాబట్టి బైపీసీ, సైన్స్‌పై ఆసక్తి లేదు అందుకే సీఈసీ ఎంపిక ఇలా ఉండకూడదు. బైపీసీ తీసుకోవడానికి మ్యాథ్స్‌పై భయం కారణం కాకూడదు. సైన్స్ అంటే ఇంటరెస్టు లేదు అందుకే ఆర్ట్స్ కోర్సుల్లో చేరుతున్నాను.. ఇవన్నీ తప్పుదోవలో నడిపించేవి. ముందుగా ఏ అంశాల్లో ప్రావీణ్యం ఉందో గుర్తించి, ఆ దిశగా అడుగులేయాలి. ఒక సబ్జెక్టులో ఆసక్తి, ప్రావీణ్యం లేదనే కారణంతో ఇంకో దాన్ని ఎంచుకోకూడదు. ఏ నిర్ణయం తీసుకున్నప్పటికీ అంతిమంగా వ్యక్తిగత ఆసక్తి, అభిరుచులకే పెద్ద పీట వేయాలి. మ్యాథ్స్‌పై గట్టి పట్టున్నవారు ఎంపీసీ లేదా ఎంఈసీని పరిగణనలోకి తీసుకోవచ్చు. సైన్స్, ఇంజినీరింగ్‌పై ఆసక్తి ఉంటే ఎంపీసీని ఖాయం చేసుకోవచ్చు. సీఏ, సీడబ్ల్యుఏ చేయాలనుకుంటే ఎంఈసీవైపు మొగ్గు చూపవచ్చు. బయాలజీని బాగా ఇష్టపడేవాళ్లంతా బైపీసీని ఎంచుకోవడమే మంచిది. సామాజికాంశాలపై ఆసక్తి ఉంటే హెచ్ఈసీలో చేరిపోవచ్చు. వ్యాపార గణితంపై మనసున్నవారు.. మ్యాథ్స్‌పై పట్టుంటే ఎంఈసీ, లేకుంటే సీఈసీ తీసుకోవచ్చు. సాంకేతికతను ఇష్టపడేవారు, యంత్రాలతో పనిచేయాలనే తపన మెండుగా ఉన్నవాళ్లు పాలిటెక్నిక్ కోర్సుల దిశగా అడుగులేయవచ్చు. తక్కువ వ్యవధిలో స్థిరపడాలని ఆశించేవారు ఒకేషనల్ కోర్సులు లేదా ఐటీఐలో చేరడానికి ప్రాధాన్యం ఇవ్వవచ్చు.ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విద్యార్థులకు ఉచితంగా చదువుకునే మార్గాలు.. కొంతమంది ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థిక సమస్యల కారణంగా పది తర్వాత చదువే స్థోమతలేక ఫుల్ స్టాప్ పెట్టేస్తారు. ఇలాంటి వారి కోసం ఎన్నో మార్గాలున్నాయి. ఇంటర్‌తోపాటు ఇంజినీరింగ్ విద్యను ఆరేళ్లు ఉచితంగా చదువుకోవడానికి రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ట్రిపుల్‌ఐటీలు ఉన్నాయి. పదో తరగతిలో సాధించిన గ్రేడ్ పాయింట్లు లేదా పరీక్షల్లో చూపిన ప్రతిభతో వీటిలో ప్రవేశాలు పొందవచ్చు. రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో ఇంటర్ చదవవచ్చు. ప్రవేశపరీక్షతో వీటిలో చేర్చుకుంటున్నారు. సాంకేతిక విద్య కోసం అన్ని జిల్లాల్లోనూ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లు ఉన్నాయి. అలాగే అనేక ప్రభుత్వ ఐటీఐలు కూడా ఉన్నాయి. ఒకేషనల్ కోర్సులు కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే అందిస్తున్నారు.



తెలంగాణ ఎస్సీ గురుకులాల్లో
నీట్ కోచింగ్

ముఖ్య సమాచారం

దరఖాస్తు ఫీజు 200,
ఎంపికైన అభ్యర్థుల జాబితా విడుదల : జూలై 3
తరగతులు ప్రారంభం :జూలై 4 నుంచి
దరఖాస్తు చివరి తేదీ జూన్ 30
సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జూలై 4
వెబ్‌సైట్ : www.tswreis.ac.in

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

హైదరాబాదులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలను సంస్థ టీఎస్ డబ్ల్యూఆర్ఈఐ ఆపరేషన్ బ్లూ క్రిస్టల్ లో భాగంగా నీట్ 2024కు హాజరయ్యే అభ్యర్థుల కోసం లాంగ్ టర్న్ ఇంటెన్సివ్ కోచింగ్ ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తోంది. నీట్ 2023లో సాధించిన మార్కుల ఆధారంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గురుకుల లో అడ్మిషన్స్ ఇస్తారు. బాల బాలికల క్యాంపస్‌లు వేరుగా ఉంటాయి. బోధన, ఉచితం భోజనం. వసతి సౌకర్యాలు కల్పిస్తారు. రాష్ట్రానికి చెందిన ఎస్సి . ఓబీసీ, ఈ డబ్ల్యూఎస్ కేటగిర్ల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు .

సీఓఈ గురుకులాలు సీట్లు గౌల్దొడ్డి సీఓఈ ఈ మొత్తం 200 సీట్లు ఉన్నాయి. వీటిలో బాలబాలికలకు చెరు సమానంగా 100 సీట్లు కేటాయించారు. మొత్తం మీద ఎస్సీ అభ్యర్థులకు 190 ఓ బి సి లకు ఐదు ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు ఐదు సీట్లు నిర్దేశించారు.

చిలుకూరు సిఓఈ ఎస్సీ బాలురకు 50 సీట్లు ఉన్నాయి. నార్సింగ్ సీఓఈ ఎస్సీ బాలికలకు 50 సీట్లు ఉన్నాయి. అర్హత అభ్యర్థులు 2023 రాసి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల్లో 1,50,000 పట్టణ ప్రాంతాల్లో రెండు లక్షలు మించకూడదు గతంలో ఆపరేషన్ బ్లూ క్రిస్టల్ కింద ఈ అవకాశాన్ని వినియోగించుకున్న వారు ప్రస్తుతం దరఖాస్తుకు అనార్హులు .


JBM VOCATIONAL JUNIOR COLLEGE
Near Gandhikpark, Choutuppal, Dist. Yadadri Bhuvanagiri, Cell : 9848959976, 7997749976
2023 ఇంటర్ పరీక్ష ఫలితాలలో రాష్ట్ర స్థాయి మార్కులతో సంచలనం సృష్టించిన మా కళాశాల ఆణిముత్యాలు
477/500 (MLT-I)
476/500 (MLT-I)
439/500 (MPHW-I)
463/500 (ET-I)
JBM
983/1000 (MPHW-II)
974/1000 (MLT-II)


సిద్ధార్థ ITI
Website:https://siddarthapvtiti.com
Email:Siddarthaitibngr@gmail.com
విజ్ఞాన్ స్కూల్ దగ్గర, బిలిది కోటయ్య కాంపౌండ్
కిసాన్‌నగర్, భువనగిరి
శ్రీ శివసాయి ITI
Website:https://srishivasaipvtiti.com
Email:srishivasaiitibngr@gmail.com
రైల్వేగేట్ దగ్గర,శ్రీరామ్‌నగర్, భువనగిరి,
జిల్లా యాదాద్రి భువనగిరి.
(QCI ద్వారా APPROVE అయి DGE & T భారత ప్రభుత్వంచే గుర్తింపబడినది.
- ఎలక్ట్రీషియన్-SSC పాస్ (2 సం॥లు) -ఫిట్టర్-SSC పాస్ (2 సం॥లు)
-మెకానిక్ డీజిల్ -SSC పాస్ (1 సం॥లు)
యాదాద్రి భువనగిరి జిల్లాలోనే
CBT EXAM SELF CENTRE
కలిగిన ఏకైక విద్యాసంస్థ
- జిల్లాలోనే అత్యధిక ఉత్తీర్ణత కలిగిన విద్యాసంస్థ
-బస్‌పాస్,రైల్వేపాస్ సౌకర్యం కలదు.
-స్కాలర్‌షిప్ సౌకర్యం కలదు.
ప్రిన్సిపల్: కట్ట మోహన్‌రెడ్డి
సెల్: 9848571409
ప్రిన్సిపల్: వారాల వైశాఖరెడ్డి
సెల్: 9848228052
సరోజిని ఒకేషనల్ జూనియర్ కళాశాల,ఆలేరు. కోర్సులు: MLT,MPHW


MAHARSHI
MODEL HIGH SCHOOL
ESTD : 1997
25 YEARS ANNIVERSARY
GPA 9.5 10
N. SWEETY
9.3
A. SHIVA KUMAR
9.2
N. ANKITHA
9.2
G. BHARATH RAJ
9.0
P. VYSHNAVI
9.0
G. RENUKA
P.MALLESH GOUD
M.Sc,B.Ed.
(Principal & Correspondent)
P.JYOTHI
MBA,B.Ed.
Vice Principal & Director
Venkiryala (V), Bibinagar (M), Yadadri BhongiriDist.
Ph: 9000124312 / 9866428721


SSC RESULTS APRIL - 2023
100% RESULTS
M. BHAVANA
S. MANIKANTA
సాయి మోహిత్ ఒక గొప్ప ఎంపిక
D. BRAHMAM
Director & Correspondent
MCA, M.Sc., (Maths), B.Ed., LLB
SAI MOHITH MEMORIAL HIGH SCHOOL
(Recognised by Govt. of Telangana)
Venkirala (V), Bibinagar (M), Yadadri - Bhongir Dist - 508 126
Email: smmhs.director@gmail.com
9866417417 | 8919687573


SR
E/M SCHOOL WADAPARTHY
SRINIVASA RAMANUJAN
ENGLISH MEDIUM HIGH SCHOOL
WADAPARTHY
SSC 2022-23 RESULTS
Congratulations
9.3
K.VAISHALI
9.2
P.VARSHINI
B.BINDU 9.0
T.HEERALAL 9.0
K.BALAJI 8.8
T.VAISHALI 8.3
B.SHARATH 8.3
B.SHARATH 8.2
M.BHARATH 8.0
K.AKHILA 7.8
D.AKHILA 7.5
D.DILEEP 7.5
D.SANDEEP 7.5
D.SIDHU 7.2
K.SRAVANI 6.8
A.MANI CHARAN 6.8
ADMISSIONS ARE OPEN
D.NIKITHA 6.7
B.KIRAN 6.7
M.SANDEEP 6.7
M.MANISRI 6.5
B.REVANTH 6.5
PAKASH 6.2
CONTACT NO:
9949831288
9912071427
9848972487


10/10
M. Meghana
B. Nandini
K. Sathwika
montessori
Group of Schools -Bibinagar
K. Rohit Sai
Rajeev Kumar Singh
SSC 2022 - 23 సం॥ లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన మన మాంటిస్సోరి ఆణిముత్యాలు
GPA 9.0 Above 25 Students 100% Results
Top In Mandal SSC 2022 - 2023
Congratulations
Jose Nedumthundam


Observation!
Concentration!!
Achievement!!!
CHANDANA SCHOOL
(Recognised by Govt.of Telangana)
Vidyanagar, CHOUTUPPAL, Yadadri Bhongir District.
Play,Nursery,LKG,UKG &
1st Class to 7th Class
Admission are in Progress
కరస్పాండెంట్ & ప్రిన్సిపాల్
శ్రీమతి అవ్వారు రామేశ్వరి M.A., B.Ed
Cell:9492358997


అత్యధిక 10/10 SGPA తో యూనివర్సిటీ స్థాయి 1st RANK సాధించిన
స్థాపితం: 1994
శ్రీ నవభారత్
రాష్ట్ర స్థాయిలోనూ అగ్రస్థానమే
డిగ్రీ & పి.జి.కళాశాల (కో-ఎడ్యుకేషన్)
జిల్లా కోర్టు వెనుక,భువనగిరి,జిల్లా యాదాద్రి భువనగిరి.
సెల్: 9291203666, 9640514341,9848819252,
9908140400, 9912388303.
10/10 SGPA 10
Above 9.5 SGPA 76
Above 9.0 SGPA 185
2022-23 విద్యా సంవత్సరానికి MGU ప్రకటించిన డిగ్రీ
I,III & V సెమిస్టర్ ఫలితాలలో శ్రీ నవభారత్ ప్రభంజనం

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని నర్సింహులగూడెం గ్రామానికి చెందిన పలువురు యువకుల మంగళవారం బీజేపీ నుండి బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. నాంపల్లి మండల రైతు బంధువు కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి వారికి గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలోని సర్పంచ్ బలుగూరు విష్ణువర్ధన్ సాగర్, సుంకరి గణేష్, కాటం స్వామి, కొమ్మనబోయిన రాజు, కొమ్మన బోయిన లోకేష్, జింకల శంకర్, కాటం కోటేష్, జెట్టి రాకేష్ పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంప్ సర్టిఫికెట్స్ పంపిణీ

నవతెలంగాణ-దేవరకొండ

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సమ్మర్ క్యాంపు సర్టిఫికెట్స్ అధ్యక్షుడు ఎన్వీటీ, కోశాధికారి కృష్ణ కిషోర్‌తో కలిసి కరాటే పిల్లలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎన్వీటీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సమ్మర్‌లో క్రీడాకారులకు, కళాకారులకు సంబంధించిన క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్‌గౌడ్, అగ్రికల్చర్ ఏవో రవికుమార్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, ఉపాధ్యక్షులు లెండాల మోహన్‌రావు, జపాన్ కరాటే జిల్లా జాయింట్ సెక్రెటరి మాస్టర్ శ్రీను, డాన్స్ మాస్టర్ జగన్, శంకర్, కరాటే మాస్టర్స్ వెంకట్, బాలు, రమేష్, ప్రసన్న, మహేశ్వరి, ధనుష్, క్రీడాకారులు, కలకారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం తాళ్ల వెళ్లాంల గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామశాఖ అధ్యక్షుడు చికలంమెట్ల సైదులు, గ్రామశాఖ ఉపాధ్యక్షుడు షేక్ సలీం అనారోగ్యంతో తమ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు దైద రవీందర్ తమ తమ స్వగృహాలకు వెళ్లి పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, మాజీ సింగిల్ విండో చైర్మెన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చంద్రమౌళి, చిట్యాల మండల జనరల్ సెక్రెటరీ శివ, పెద్దులు, దొడ్డి ముత్తయ్య, మహేష్, కోటేష్, జానపాటి వినయ్, విష్ణువర్ధన్, వంటెపాక సతీష్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ కళాశాలను ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



కొండమల్లేపల్లి పట్టణంలో ప్రభుత్వ కళాశాలతో పాటు సంక్షేమ హాస్టల్లో వసతి గృహన్ని ఏర్పాటు చేయాలని ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కోఆర్డినేటర్ ఎండీ.ఖదీర్ అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి పట్టణంలోని ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొండమల్లేపల్లి పట్టణంలో ప్రతి సంవత్సరం 800 నుంచి 1000 మందికిపైగా విద్యార్థులు పదవ తరగతి చదువుతున్నారని, పై చదువుల కోసం కొండమల్లేపల్లి పట్టణంలో ప్రభుత్వ కళాశాల లేకపోవడంతో విద్యార్థులు హైదరాబాద్, నల్లగొండ, మిర్యాలగూడ వంటి ప్రయివేటు కళాశాలకు వెళ్లి లక్షలకు లక్షల ఫీజులు పెట్టి చదవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థులపై చదువులు చదవలేక మధ్యలో చదువులను నిలిపివేస్తూ కూలి పనుల్లో నిమగ్నమైతున్నరన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి కొండమల్లేపల్లి పట్టణంలో ప్రభుత్వ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కే.నాగేంద్ర, ఎం.ఆంజనేయులు, పీ.శివ, ఆర్.రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో కొంపెల్లి విద్యార్థులకు ప్రథమ బహుమతి

నవతెలంగాణ-మునుగోడు



చండూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మునుగోడు, చండూరు బ్లాక్ లెవల్‌లో ఆర్థిక అక్షరాస్యత అనే అంశంపై నిర్వహించిన క్విజ్ పోటీలలో మునుగోడు మండలంలోని కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎస్.మణిదీప్, ఎం .నిరంజన్ ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి బహుమతి ఎంపికయ్యారు. ద్వితీయ బహుమతి మండలంలోని పలివెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జి.స్పందన , సిహెచ్ సాహితి ఉత్తమ ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతికి ఎంపికయ్యారు. ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించిన విద్యార్థులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నగతి ప్రోత్సాహంతో పాటు ప్రశంస పత్రాలను అందజేసి అభినందించారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన బహుమతులు పొందిన విద్యార్థులను మునుగోడు మండల విద్యాధికారి కుకుట్ల నర్సింహ, మండల నోడల్ అధికారి ఎం.యాదగిరి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, దేవదాస్, పరమేష్, ఆనంద్ పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయురాలిపై చీటింగ్ కేసు నమోదు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని మహిళను మోసగించిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలిపై మంగళవారం టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ నర్సింహా రావు తెలిపిన వివరాల ప్రకారం...పట్టణంలోని బంగారుగడ్డ కాలనీకి చెందిన భార్గవి అనే యువతికి ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామని ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న మంగళ, పాండునాయక్ లు నమ్మించారు. దీని నిమిత్తం రూ. 2 లక్షల నగదు తీసుకున్నారు. డబ్బులు ఇచ్చి నాలుగు నెలలు గడిచినప్పటికీ ఉద్యోగం ఇప్పించకపోవడంతో భార్గవి తనను మోసం చేశారని గ్రహించి టూ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు విచారించిన పోలీసులు మంగళపాండునాయక్ లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

బీఆర్ఎస్ పాలన బంగాళాఖాతంలో కలుపుదాం

- పీపుల్స్ మార్చ్‌లో భట్టి విక్రమార్క

నవతెలంగాణ-మోతె



త్వరలో జరగబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పాలనను బంగాళాఖాతంలో కలుపుదామని సీఎల్పీ నేత బట్టి విక్రమార్క అన్నారు. మంగళవారం ఆయన చేపట్టిన పీపుల్ మార్చ్ పాదయాత్ర మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ప్రజలను ఆదుకోవడంలో అన్ని రంగాలలో విఫలమయ్యారని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యం వస్తే పేదోని ఇంటికి ఐదు లక్షల రూపాయలు అందిస్తామన్నారు కేసీఆర్ మోడీ ప్రభుత్వంలో గ్యాస్ ధరలు మండుతున్నాయన్నారు. తమ ప్రభుత్వం వస్తే మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ ధర సప్లై చేస్తామన్నారు రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో తొమ్మిది రకాల నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తామన్నారు దళిత బంధు దొంగల పాలు అయిందన్నారు రైతులు కూలీలు అన్ని రంగాలలో దగాపడ్డారన్నారు. 2023-24 లో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ప్రజలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా బట్టిని గజమాలతో సన్మానించారు తెలంగాణ అమరవీరులకు రెండు నిమిషాలు మౌన పాటించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట కోదాడ మాజీ ఎమ్మెల్యేలు ఆర్.దామోదర్‌రెడ్డి, ఉత్తమ పద్మావతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి ,వంగవీటి రామారావు, కోదాడ , హుజూర్‌నగర్ నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

మాదిగల హక్కుల కోసం పోరాడాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



మాదిగల హక్కుల కోసం ఎమ్మార్పీఎస్ నాయకులందరూ పోరాడాలని ఆ సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జి ఎం.గోపాల్, అంకూరి నాగరాజు అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామంలో ఆ సంఘం నియోజకవర్గ ఇన్‌చార్జి పోతం సహదేవుడు ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై నెలలో హైదరాబాదులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఈ సభకు భారీ సంఖ్యలో మాదిగలందరూ హాజరుకావాలని పిలుపునిచ్చారు. అనంతరం గుమ్మడవెల్లి గ్రామంలో నూతన కమిటీ వేశారు. గ్రామ శాఖ అధ్యక్షులుగా నౌసు లింగయ్య, గౌరవ అధ్యక్షులు నౌసు అంజయ్య, ఉపాధ్యక్షులుగా జినుక సాయన్న ప్రధాన కార్యదర్శిగా జింక లింగయ్య, సహాయ కార్యదర్శిగా ఆదిరాల గణేష్, అధికార ప్రతినిధిగా జింక ప్రభు, తోపాటు మరికొంత మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

సురాంబా మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని ఒగోడు గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు రంగు వీరయ్య మాతృమూర్తి రంగు సురాంబా అనారోగ్యంతో మృతి చెందింది. మంగళవారం టీపీసీసీ మాజీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ మృదేహన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట టీపీసీసీ ప్రతినిధి నకిరేకంటి ఏసు పాదం, సీనియర్ నాయకులు వన్నాల రాఘవరెడ్డి, గార్లపాటి రవీందర్‌రెడ్డి, దుబ్బాక యాదగిరిరెడ్డి, బ్రహ్మదేవర రమేష్, దూలం సోములు, అబ్బగోని మహేష్, అబ్బగోని వెంకటేష్, జానీ, అబ్బాగోని శివ, విగ్నేష్, సందీప్, ఎండీ. యూసుఫ్, పందిరి సతీష్ పాల్గొన్నారు.

వీధి కుక్కల దాడిలో జింక మృతి

నవతెలంగాణ-మర్రిగూడ

వీధి కుక్కల దాడిలో జింక మృతి చెందిన సంఘటన మంగళవారం మర్రిగూడ మండలం దామెర భీమనపల్లి గ్రామంలో జరిగింది. ఎంపీటీసీ సిలువేరు విష్ణు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామ శివారులోని ఒక రైతు వ్యవసాయ బావి వద్ద సంచరిస్తున్న జింకను వీధి కుక్కలు విచక్షణ రహితంగా దాడి చేయడంతో జింక తీవ్రంగా గాయపడిందని, విషయం తనకు తెలియడంతో సంఘటన స్థలానికి చేరుకొని జింకను గ్రామంలోకి తీసుకువచ్చి అటవీశాఖ అధికారుల ఆధ్వర్యంలో చికిత్స అందించిన ఫలితం లేకుండా పోయిందని, తీవ్రగాయలైన జింక మృతి చెందిందని ఆయన పేర్కొన్నారు. తరచూ ఇలాంటి సంఘటనలు జరుగుతున్న అటవీ శాఖ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని, వన్యప్రాణుల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మృతి చెందిన జింకను అటవీ శాఖ అధికారుల సమక్షంలో ఖననం చేశారు. ఆయన వెంట అటవీ శాఖ అధికారి నవీన్ కుమార్, కాస నరేష్, వస్పరి సురేష్,జంగయ్య, నీల రమేష్,నరసింహ,గిరి, యాదయ్య,శంకర్ ఉన్నారు.

నోట్ బుక్స్ పంపిణీ

భువనగిరి : పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హనుమాన్ వాడ , మాస్కుంట్ల (యూసఫ్ నగర్) పాఠశాలలో మనం ఫౌండేషన్ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు నోట్ బుక్స్ ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ రెడ్డి ,మాస్కుంట్ల (యూసఫ్ నగర్) ప్రధానోపాధ్యాయురాలు నిర్మల , మనం ఫౌండేషన్ సభ్యులు అంబోజు అనిల్ కుమార్,రమేష్ , పాశం కిరణ్ కుమార్ , చింతల గణేష్, ,అశోక్, పవన్ పాల్గొన్నారు.

ఏఎన్ఎం పోస్టుల నియామకానికి దరఖాస్తులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు, ప్రీ-మెట్రిక్, పోస్ట్-మెట్రిక్ హాస్టళ్లలో 2023-24 సంవత్సరానికి 42 ఏ.ఎన్.ఎం.పోస్టుల కోసం ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేయడానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారు 18 నుండి 44 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి పదవ తరగతి/ ఇంటర్ ఉత్తీర్ణులై ఉండి, ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యా సంస్థలో 18 నెలల ఏఎన్ఎం శిక్షణలో ఉత్తీర్ణులై ఉండాలి లేదా దానికి సమానమైన అర్హత కలిగి ఉండాలని తెలిపారు. గిరిజన విద్యా సంస్థలలో పనిచేసిన అనుభవం కలిగిన వారికి 20 శాతం వెయిటేజ్ ఇవ్వడం జరుగుతుందని, వెయిటేజీ ఒక సంవత్సరానికి గాను 5 శాతం చొప్పున, గరిష్ఠంగా 4 సంవత్సరాలకు వెయిటేజ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అర్హత పరీక్షలో మెరిట్ మార్కులు, గిరిజన సంక్షేమశాఖ విద్యా సంస్థలలో పని చేసిన అనుభవానికి వెయిటేజ్ ద్వారా ఎంపిక చేయ నున్నట్లు తెలిపారు. ఎంపికైన వారికి నెలకు రూ. 22,750 రూపాయలు అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా జీతం చెల్లించ నున్నట్లు తెలిపారు. గిరిజ బాలికల పాఠశాలలో కేవలం మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తును అవసరమైన అన్ని పత్రాలతో ఆన్ లైన్ వెబ్ సైట్ tsobmms.cgg.gov.in ద్వారా జూలై 3 నుండి జూలై 13 లోపు లోపు దరఖాస్తులు అందజేయాలని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు 9885385580,9515181080 సంబర్లకు ఫోన్ చేసి కార్యాలయ వేళల్లో ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు సంప్రదించాలని ఈ ప్రకటన లో తెలిపారు.

తెలుగుదేశం పార్టీ మండల కమిటీలు రద్దు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ మండల కమిటీలను రద్దు చేస్తున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి యాతకుల అంజయ్య తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నకిరేకల్ మండలం, నకిరేకల్ పట్టణం, కేతేపల్లి, కట్టంగూర్ మండల కమిటీలు అసంపూర్తిగా ఉన్నందున వాటిని కూడా రద్దు చేసి త్వరలో పూర్తిస్థాయి కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

పల్లె రవికుమార్‌కు సన్మానం

నవతెలంగాణ-మర్రిగూడ



రాష్ట్ర తాడి కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవికుమారు మంగళవారం మర్రిగూడ మండలానికి చెందిన గౌడ సంఘం నాయకులు హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు చెరుకు లింగంగౌడ్, కల్మెర రాములుగౌడ్, అయితగోని వెంకటేష్‌గౌడ్, కర్నాటి సైదులుగౌడ్, నగేష్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

భువనగిరి: విద్యుద్ఘాతంతో గేదే మృతి చెందిన సంఘటన మంగళవారం సాయంత్రం భువనగిరి పట్టణంలో చోటుచేసుకుంది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం భువనగిరి పట్టణానికి చెందిన గుండెబోయిన రాజు యాదవ్ సంబంధించిన గేదె వ్యవసాయ బావి వద్ద మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతానికి గురై మృతి చెందింది. గేదె విలువ సుమారు రూ.50 వేల ఉంటుంది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

ఆలేరుటౌన్ : ఆలేరు పట్టణానికి చెందిన, 12వ వార్డులోని, అంకర్ల శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా మంగళవారం మృతుని కుటుంబాన్ని మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్యపరామర్శించారు.ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. చిత్రపటానికి పులమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ పత్తి వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్,12 వార్డు అధ్యక్షులు ఆలేటి బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.



భవనాలను సందర్శించిన ప్యానల్ ఇంజనీర్

నవతెలంగాణ -మోతే

ఇటీవల నూతనంగా నిర్మించిన సిరికొండ పీఏసీఎస్ గోదాము దానికి అనుబంధం గా నిర్మించిన నామవరం గోదామును రాఘవపురం ఎక్స్ రోడ్డు గ్రామంలోని నిర్మించిన భవనాన్ని మంగళవారం ప్యానల్ ఇంజనీర్ సీతారాంరెడ్డి సందర్శించారు. నిర్మాణాలు చక్కగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు, ఆయన వెంట సూర్యాపేట గడ్డమీది బ్యాంకు సూపర్వైజర్ ఉదయ్ బ్యాంకు సీఈఓ బాణాల అనంతరెడ్డి బ్యాంకు సిబ్బంది శ్రీను మధు ఉన్నారు.

మా భూములు మాకు కావాలని నిరసన

నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలోని ఎస్సీ కాలనీ సమీపంలోని ప్రభుత్వ భూములు, తిరిగి తమకు పెందేలా చూడాలని కోరుతూ మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ ఎండి .ఇంద్రస్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ , బాధిత మహిళలు ఎల్లమ్మ, లక్ష్మీ , ఉప్పలమ్మ, బాలమ్మ, నరసమ్మ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కూర గాయాలు

తీవ్రమైన ఎండలు.. అకాల వర్షాలు సామాన్యులకు తీవ్ర కష్టాలు తెచ్చిపెట్టాయి. చేతికందిన పంటలు, కూరగాయలు ఎండకు వాడిపోయి వడగండ్ల వానకు పాడైపోయాయి. దీంతో ఉన్న పంటకు విపరీతమైన డిమాండ్ పెరిగింది. కూరగాయల ధరలు ఒక్కసారిగా పెరిగి సామాన్యుని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఆకాశానంటిన పప్పు ధరలు.. కొండెక్కిన నిత్యావసర ధరలు.. తాజాగా కూరగాయలకు రెక్కలు.. ఏది కొనలేక..తృప్తిగా తినలేక సామాన్యుడు పడుతున్న పాట్లు అన్ని ఇన్ని కావు.







జిల్లాలో కిలో కూరగాయల ధరలు...

పచ్చిమిర్చి	160	టమాటా	100
బెండకాయ	80	దొండకాయ	80
వంకాయ	60	బీరకాయ	80
కాకరకాయ	80	దోసకాయ	60
మునగకాయ	80	క్యాప్సికం	50
క్యారెట్	80	బీట్రూట్	60
గోకరకాయ	60	క్యాప్సికం	120

- కొనాలంటేనే భయపడుతున్న సామాన్యులు
- దయనీయంగా మారిన రోజువారి కూలీల పరిస్థితి
- పెరిగిన ధరలతో ప్రజలు ఇబ్బందులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లాలో ఈ ఏడాది వేసవిలో ఉష్ణోగ్రతలు రాష్ట్రస్థాయిలోనే అత్యధికంగా నమోదయ్యాయి. దీంతో కూరగాయల పంటలు వాడిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. జిల్లాలో అరకోర పంటనే మిగిలిందని పలువురు రైతులు ఆవేదన చెందుతున్నారు. దాని ప్రభావంతోనే తీవ్రమైన కొరత ఏర్పడి కూరగాయల ధరలు అమాంతం పెరిగి సామాన్యుడి నడ్డి విరుస్తున్నాయి. ఇంతకుముందు రూ.200కే వచ్చిన కూరగాయలు నేడు 500 రూపాయలకు దొరకని పరిస్థితి. రైతు బజార్లలోను ఇదే పరిస్థితి కొనసాగుతుంది. ఏది కొనాలన్నా కిలో 50కి అస్సలు దొరకడం లేదు. పప్పు ధరలకు తోడు కూరగాయల ధరలు కూడా పెరగడం వల్ల మధ్యతరగతి ప్రజలు, చిరు ఉద్యోగులు, రోజువారి కూలీలు ఇక్కట్లు పడుతున్నారు. విపరీతమైన ధరలు పెరుగుతున్నందున కూరగాయలు కొనాలంటే భయంగా ఉంది అంటున్నారు మహిళలు. మరోపక్క దిగుబడి తక్కువగా ఉందని ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు పేర్కొంటున్నారు.



గ్రామీణ ప్రాంతాల్లో రైతులు సాగు చేసే కూరగాయలు మార్కెట్‌కు వస్తేనే ధరలు తగ్గు ముఖం పడుతాయి. రైతుల వద్ద కూరగాయలు లేకుంటే ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేస్తారు. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో చాలా వరకు కూరగాయల పంటలు లేవు. దీనితో స్థానిక వ్యాపారులు ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేస్తున్నారు. దీనితో రవాణా, ఇతర చార్జీలతో కలిపి విక్రయిస్తారు. దాని మూలంగానే మార్కెట్‌లో కూరగాయల ధరలు పెరిగినట్లు వ్యాపారులు చెబుతున్నారు. దీనితో పాటు పెళ్ళిల్ల సీజన్ కూడా ఉండడంతో కూరగాయలకు మంచి డిమాండ్ ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకొని వ్యాపారులు అమాంతం ధరలను పెంచినట్లు ప్రజలు వాపోతున్నారు.

గాటెక్కిన మిర్చి

పచ్చిమిర్చి ధర బగ్గు మంటుంది. కోసి తినకుండానే మంట పుట్టిస్తుంది. నెలలో దీన్ని ధర విపరీతంగా పెరిగి కొండెక్కి కూర్చుంది. విపరీతంగా ధర పెరగడంతో వినియోగదారులు ఆచి తుచి కొనుగోలు చేస్తున్నారు. పచ్చిమిర్చి ధర గత కొంతకాలంగా పెరుగుతూనే వస్తోంది. ప్రస్తుతం మార్కెట్‌లో పచ్చిమిర్చి ధర కిలో ధర రూ.160 ఉంది. ఇదే ధర ఇంకా రెండు నెలల వరకు కొనసాగే అవకాశం ఉందని వ్యాపారాలు పేర్కొంటున్నారు.

ఆకాశంని తాగుతున్న టమాట


టమాటా ధరలు సైతం పెరిగాయి. మొన్నటి వరకు కిలో టమాట 20 రూపాయల వరకు ఉండగా నేడు రూ.100 రూపాయలకు చేరువలో ఉంది. కొద్ది రోజుల్లోనే ధర విపరీతంగా పెరగడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. వేసవిలో ఆకార వర్షాలకు టమాట పంట దెబ్బతినడంతో ధరలు పెరుగుతూ పోయింది. ఏ కూరగాయ వండిన అందులో టమాటా వాడటం పరిపాటిగా మారింది. టమాటా వాడకం వల్ల అన్ని వర్గాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కొనాలంటే కష్టంగా ఉంది
వై.నాగలక్ష్మి గృహిణి



పచ్చిమిర్చి కిలో 160 రూపాయలు. టమాట వందకు చేరువుగా ఉండటంతో కొనాలంటే కష్టంగా ఉంది. రానున్న రోజుల్లో ధరలు మరింత పెరుగుతాయని అంటున్నారు. సామాన్యులకు పెరిగిన ధరలు అదనపు భారమే. ఏడాది పొడవున ధరలు నియంత్రణలో ఉండేలా చూడాలి.

ధర స్థిరంగా ఉండేలా చూడాలి
ఎం.చంద్రయ్య విశ్రాంత ఉద్యోగి



ప్రతి నెల బడ్జెట్ ప్రణాళిక వేసుకొని ముందుకు సాగుతూ ఉంటాం. అకస్మాత్తుగా ధరలు పెరగడం వల్ల ఇబ్బందులు కలుగుతున్నాయి. నెల రోజులలోనే ధరలు విపరీతంగా పెరగటం ఆందోళన కలిగిస్తుంది. ధరలు తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలి.



ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి
- తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-దామరచర్ల

అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దామరచర్ల తహసీల్దార్ కార్యాలయం మంగళవారం ధర్నా నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలోని ఎంతో మంది పేద ప్రజలు ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. కూలికి వెళ్తేనే జీవనం గడిసే వారు సిమెంటు, ఇసుక, ఇటుకలు ఇతర వస్తువుల ధరలో పెరిగినందున ఇల్లు నిర్మించలేకపోతున్నారన్నారు. మరి కొందరికి స్థలం లేక ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. తక్షణమే ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, గ్రామీణ ప్రాంతంలో అర్హులైన పేదలందరికీ ఐదు లక్షల రూపాయలు చొప్పున, పట్టణ ప్రాంతంలో అర్హులైన పేదలందరికీ 10 లక్షల రూపాయల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కల్లేపల్లి, నర్సాపురం, దామరచర్ల, కేశవపురం, వీర్లపాలెం, వాడపల్లి గ్రామాలలో ప్రభుత్వ భూములులో కబ్జాలో ఉన్న వారందరికీ సర్వే నిర్వహించి పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దామరచర్ల మండలంలోని వేలాదిమంది రైతులను సమీకరించి ప్రత్యక్ష పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లేష్, వివిధ ప్రజాసంఘాల నాయకులు పాపానాయక్, ఎర్ర నాయక్, దయానంద్, బాల సైదులు, ఖాజా మొహిదీన్, శ్రీనునాయక్, కోటిరెడ్డి, గోపి, దుర్గయ్య, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

యువకుని హత్య

నవతెలంగాణ-దేవరకొండ



దేవరకొండ పట్టణం పాత రామాలయం వీధికి చెందిన పులిజాల రఘురాములు(36) హత్యకు గురయ్యారు. ముఖంపై గుర్తు తెలియని వ్యక్తులు కొట్టిన దెబ్బలతో ముఖంపై నల్లగా కమీలి మృతి చెందిన సంఘటన మంగళవారం ఉదయం స్థానిక మిషన్ కాంపౌండ్ చర్చి సమీపంలో జరిగింది. అతని హీరో యాక్టివా వాహనం మృతదేహానికి అడ్డంగా పెట్టి వెళ్లారు. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక పాత రామాలయం వీధికి చెందిన పులిజాల చంద్రమౌళి జయమ్మలకు ఏకైక కుమారుడు రఘు. మృతుని తండ్రి చంద్రమౌళి సబ్ రిజిస్టర్ కార్యాలయ సమీపంలో స్టాంపు వెండర్‌గా పని చేస్తుండడంతో ఆరోగ్యం సహకరించకపోవడంతో రఘురాములు తండ్రి వృత్తిని కొనసాగిస్తున్నాడు. దీంతో పాటు స్థానిక విష్ణు కాంప్లెక్స్‌లో సెంట్రల్ కిడ్స్ వేర్ రెడీమేడ్ షాప్‌ను భార్య శ్రీలక్ష్మి నిర్వహిస్తుంది. సోమవారం రాత్రి సబ్ రిజిస్టర్ కార్యాలయం నుండి షాప్‌కు వచ్చి తన భార్య శ్రీలక్ష్మిని బండిపై ఇంటిదగ్గర దింపాడు. ఇప్పుడే వస్తానని చెప్పి బయటకు వెళ్లినట్లు తెలిపారు. రాత్రి 10 గంటల సమయం అయినప్పటికీ ఇంటికి రాకపోవడంతో ఫోన్ చేసిన ఎత్తకపోవడంతో బంధువులకు, స్నేహితులకు ఫోన్ చేసి రఘు వచ్చాడని తెలుసుకున్నారు. వారు రాలేదని చెప్పడంతో వస్తాడులే అనుకొని రాత్రి నిద్ర పోయినట్లు తెలిపారు. మంగళవారం ఉదయం వాకింగ్‌కు వెళ్తున్న వారు చూసి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటనా స్థలానికి ట్రైనీ ఐపీఎస్ శేషాద్రిరెడ్డి, దేవరకొండ డీఎస్పీ మేక నాగేశ్వరరావు, డిండి సీఐ పందిరి పరుశు రాం, ఎస్సై సతీష్, చేరుకొని ఆధారాలు సేకరించారు. రఘురాములను హత్య చేసి ఇక్కడ పడేశారని బంధువులు ఆరోపణలు చేయడంతో నల్లగొండ నుండి క్లూస్ టీం, డాగ్ స్క్వాడ్‌ను రప్పించి వివరాలు సేకరించారు. డాగ్ స్క్వాడ్ సేకరించిన వివరాల ప్రకారం పట్టణంలోని తులచమ్మ కుంటలో హత్య చేసి మిషన్ కాంపౌండ్ చర్చి వద్ద వేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మృతునికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. మృతదేహాన్ని దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుని తండ్రి చంద్రమౌళి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ నాగేశ్వరరావు తెలిపారు.

కర్ణాటకలో వచ్చిన ఫలితమే తెలంగాణలో సునామీలా రాబోతుంది

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క
నవతెలంగాణ- చివ్వేంల



కర్ణాటకలో వచ్చిన ఫలితమే తెలంగాణలో సునామీలా రాబోతుందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 104 వ రోజు మోదిని పురం, తిమ్మాపురం, చందుపట్ల గ్రామాలలో పాదయాత్ర చేశారు.చందుపట్ల (బి) లో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేశారు.సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ బీఆర్ఎస్‌కు వేసే ప్రతి ఓటు బీజేపీ కి వేసినట్లే.. ఈ విషయాన్ని మైనారిటీ లో మదిలో పెట్టుకోవాలని తెలిపారు.లౌకిక పార్టీ కాంగ్రెస్ ఓటు వేస్తేనే బిజెపికి వ్యతిరేకంగా వేసినట్టు అవుతుంది.మైనార్టీలకు 12 శాతం రిజర్వేషన్ ఇస్తానని మోసం చేసిన సీఎం కేసీఆర్‌కు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలన్నారు.మంత్రి కేటీఆర్ ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులను కలవడంతోనే బీజేపీ, బీఆర్ఎస్ వేర్వేరు కాదని మరోసారి స్పష్టమైనదని, పార్లమెంట్లో బీజేపీ తీసుకొచ్చిన అనేక చట్టాలకు బీఆర్ఎస్ ఎంపీలు మద్దతు ఇచ్చారు.భారత్ జూడో యాత్రకు భయపడి రాహుల్ గాంధీ అభ్యర్థిత్వాన్ని రద్దు చేయించిన మోడీ దురుద్దేశంతోనే రాహుల్ గాంధీని క్వార్టర్స్ ఖాళీ చేయించారని తెలిపారు.కేంద్రం ఎలాంటి చట్టాలు తీసుకువచ్చినా... మద్దతు తెలుపుతూ బీజేపీతో బీఆర్ఎస్ కలిసి పని చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అవినీతిపై మాట్లాడుతున్న కేంద్ర ప్రభుత్వ పెద్దలు కేసీఆర్ పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో చెప్పాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ లేకుండా చేయాలని కుట్రలో భాగమే బిజెపి బిఆర్ఎస్ రహస్య ఒప్పందం ప్రకారం పరస్పర ఆరోపణలు చేసుకుంటున్నారు. తెలంగాణలో 50శాతం ఉన్న బీసీలకు కేసీఆర్ ప్రభుత్వం ఐదు శాతం నిధులు కేటాయించి గొర్లు, బర్లు, చేపలంటూ దగా చేస్తున్నారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీసీలకు జనాభా దామాషా పద్ధతి ప్రకారం నిధులు కేటాయిస్తామన్నారు. బీసీ సబ్ ప్లాన్ తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రజా గాయకుడు గద్దర్ మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్, పీసీసీ జనరల్ సెక్రెటరీ పటేల్ రమేష్ రెడ్డి, టీపీసీసీ మహిళా కాంగ్రెస్ చైర్మెన్ సునీతా రావ్, వేణారెడ్డి, పోతు భాస్కర్, ధారావత్ వీరన్న నాయక్, వెన్న మధుకర్ రెడ్డి, సమీర్, దొనకొండ మహేష్,గాయం చంద్ర శేఖర్ రెడ్డి, సంకర మద్ది రాకేష్ రెడ్డి, సైదులు, గుద్దేటి వెంకన్న, హరికృష్ణ, కొండల్, లలిత్ తదితరులు పాల్గొన్నారు.

3న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీసభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జులై 3న ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటి సభ్యులు తుమ్మల వీరారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ అధికారంలో వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు పేద ప్రజలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వలేదన్నారు. దీంతో పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరబాటంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ప్రవేశపెట్టి ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో పూర్తి చేయకుండా అర్హులైన వారందరికీ ఇవ్వకుండా పెండింగ్లో ఉన్నాయన్నారు. వెంటనే డబ్బుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేసి అర్హులైన ప్రజలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గృహ లక్ష్మి వ ధ కా నికి ఇచ్చే మూడు లక్షలు ఏ వి ధ ం గా సరిపోతాయో ప్రభుత్వం తెలపాలన్నారు. అలకాకుండ రాష్ట్ర ప్రభుత్వం పది లక్షలు, కేంద్ర ప్రభుత్వం ఐదు లక్షలు ఇస్తేనే ఇల్లు సంపూర్ణంగా పూర్తి చేసుకోవచ్చని చెప్పారు. లేకుంటే ప్రజలు అప్పుల పాలయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. గృహలక్ష్మి ఎంపికలో ఎలాంటి రాజకీయ ఒత్తిడి లేకుండా అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని, కమిటీ ద్వారా లేదా గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని కోరారు. లేని పక్షంలో ప్రజల ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు జిట్టా నాగేష్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అవి శెట్టిశంకరయ్య, పెంజర్ల సైదులు, నార్కట్‌పల్లి మండల కార్యదర్శి చెరుకు పెద్దలు, చిట్యాల రూరల్ మండల కార్యదర్శి ఆలూరి శ్రీను, రామస్వామి, లింగస్వామి, నారబొయిన శ్రీను, రాజయ్య, రవీంద్రాచారి, మోహన్, బయ్యన్న, కొప్పు శ్రవణ్, రవి, సత్తయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేటు పాఠశాలల ఫీజుల దోపిడీని అరికట్టాలి

నవతెలంగాణ- రామన్నపేట

మండల కేంద్రంలోని ప్రయివేటు పాఠశాలల్లో వసూలు చేస్తున్న ఫీజుల దోపిడీని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మేకల జలెందర్ విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం పాఠశాలల్లో సర్వే నిర్వహించి, అనంతరం స్థానిక మండల విద్యాధికారి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయివేటు పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా ఫీజులు




నిర్ణయించి వసూలు చేస్తున్నాయన్నారు. పాఠశాలలోనే పుస్తకాల దుకాణాలు ప్రారంభించి విద్యా వ్యాపారం చేస్తుంటే విద్యాధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు వట్టిపల్లి శివ కుమార్, కంబాలపల్లి సాయికుమార్, పుట్టల ఉదయ్ కుమార్, గట్టు మళ్ళికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

పొరపాట్లకు తావులేని ఓటర్ జాబితా రూపొందించాలి

- ఇంటింటి సర్వేను పగడ్బందీగా చేయాలి
- 18 ఏండ్లు నిండిన వారిని ఓటరుగా నమోదు చేయాలి
- జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



పొరపాట్లకు తావు లేకుండా శుద్ధీకరించిన ఓటరు జాబితా తయారు చేయాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అర్.డి. ఓ.లు, మండలాల తాసిల్దారులతో ఓటరు జాబితా రూపకల్పనపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై, 13 నాటికి డబల్ ఓటర్లు, చనిపోయిన వారు లేని ఓటర్ జాబితాను సిద్ధం చేయాలన్నారు. జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు అన్ని వివరాలు అందుబాటులో ఉంచాలన్నారు. బి ఎల్ ఓ లు, సూపర్వైజర్లు అందరూ విధులలో చురుకుగా పనిచేసేలా చూసుకోవాలని తాసిల్దార్లకు సూచించారు.బి.ఎల్. ఓ .లు,సూపర్వైజర్ లు మార్పులు వుంటే ప్రతిపాదనలు కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారికి పంపి తుది జాబితా ఆమోదం పొందాలని అన్నారు. బిఎల్ఓల ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ప్రతి బిఎల్ఓ దగ్గర కొత్తగా రూపొందించిన ఓటరు జాబితా లిస్టుతో పాటు బిఎల్ఓ రిజిస్టర్ అందుబాటులో ఉండాలన్నారు. ఇంటింటి సర్వే ను పకడ్బందీగా నిర్వహించి పూర్తి చేయాలని, ఈ ఆర్ ఓ నెట్ ఆన్లైన్ సేవలు జూలై 13 వరకు మాత్రమే పనిచేస్తుందని, ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు అన్నింటిని క్షేత్రస్థాయిలో పరిశీలించుకొని పనులు పూర్తి చేసుకోవాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని గుర్తించి ఓటరుగా నమోదు చేయాలని ఆదేశించారు. ఓటర్ జాబితా లో ట్రాన్స్ జెండర్ లు ఎంత మంది నివసిస్తున్నారు పరిశీలించి మార్క్ చేయాలని అన్నారు. అర్హత గల అంగవైకల్యం కల వారు ఓటర్ గా నమోదు అయ్యారా లేదా పరిశీలించి ఓటర్ జాబితా లో ఫాం 8 ద్వారా మార్క్ చేయించాలని తెలిపారు. నూతన ఓటర్ గా నమోదుకు ఫాం 6 ద్వారా దరఖాస్తు చేయించాలని అన్నారు. తహశీల్దార్ లు పోలింగ్ కేంద్రాలు కనీస వసతులు 5 రోజుల్లో పరిశీలించాలని అన్నారు.పోలింగ్ కేంద్రాలు రేషనలై జేషన్ నిబంధనలు అనుసరించి చేయాలని,ఒక కుటుంబం లో వారు ఒకే పోలింగ్ కేంద్రం లో ఓటు వేసేలా ఉండాలని అన్నారు.రాజకీయ పార్టీల ప్రతినిధులతో మంగళవారం సమావేశం లు నిర్వహించి ఓటర్ జాబితా చేరికలు, తొలగింపులు అంద చేయాలని, మినిట్స్ రికార్డ్ చేయాలని సూచించారు. రాబోవు ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు తహసిల్దారులు అందరూ పూర్తి బాధ్యతతో పని చేయాలని ఆదేశించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో డీఆర్డీఓ కాళిందిని, జెడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి, జిల్లా మహిళా, శిశు, వయో వృద్ధులు, వికలాంగుల శాఖ అధికారిణి కృష్ణ వేణి తదితరులు పాల్గొన్నారు.



తులసిచందుపై బెదిరింపులను ఖండిస్తున్నాం

● చిన్నపాక లక్ష్మీనారాయణ, ఏర్పుల యాదయ్య

నవతెలంగాణ-మర్రిగూడ

స్వతంత్ర జర్నలిస్ట్, సామాజిక విశ్లేషకురాలు తులసి చందును ఫోన్ చేసి చంపుతామని బెదిరిస్తున్న ఆర్ఎస్ఎస్ మతోన్మాదుల చర్యలను ఖండిస్తున్నామని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చిన్నపాక లక్ష్మీనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మనువాదల ఆగడాలు ప్రశ్నిస్తూ దేశంలో శాంతి మత సామరస్యాలను పెంపొందించాలనే దృఢ సంకల్పంతో అనేక సామాజిక మాధ్యమాలలో విశ్లేషణలు చేస్తున్న తులసి చంద్‌పై బెదిరింపులకు పాల్పడటం అప్రజాస్వామిక చర్య అని పేర్కొన్నారు. గతంలో బీజేపీ మతోన్మాదుల ఆగడాలను ప్రశ్నించినందుకు గౌరీ లంకేష్, కల్బుర్గి, ఫన్సారే, ధబోల్కర్ లను హతమార్చిన మతోన్మాద గుండాలు ఇప్పుడు తులసి చందును హత్య చేస్తామంటూ బెదిరిస్తున్నారని తెలిపారు. ఆమెకి ఏహాని తలపెట్టిన అందుకు బీజేపీ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తులసి చందుకు ఎలాంటి హాని జరగకుండా రక్షణ కల్పించి బెదిరింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

మా సారు మాకే కావాలి.. తిరిగి పంపించండి

● ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-పెద్దవూర



మా సారూ మాకే కావాలి మళ్ళీ మా పాఠశాలకే పంపించండి అని మండలంలోని చిన్నగూడెం గ్రామస్తులు మంగళవారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు నోముల భగత్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ చిన్నగూడెం ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు మారేపల్లి ప్రదీప్ పాఠశాల అభివృద్ధిలో నిరంతరం కృషి చేశారని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించారని, ఉపాధ్యాయులకు సహకారం అందిస్తూ గడిచిన ఏనమిదేళ్లలో 50 మంది విద్యార్థులు వివిధ రెసిడెన్సియల్ స్కూళ్లలో సీట్లు సాధించే విధంగా ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఆసారు బదిలీ పై అడవిదేవులపల్లి మండలం మొల్కచర్లకు వెళ్లడంతో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య బాగా తగ్గిపోయిందని చెప్పారు. ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డును అందుకున్న మారేం ప్రదీప్ సారును డిప్యుటేషన్ పద్ధతిలో మళ్ళీ చిన్నగూడెం పాఠశాలకే పంపించాలని కోరారు. వెంటనే స్పందింధిచిన ఎమ్మెల్యే భగత్ డీఈఓకు తెలిపి మళ్ళీ మీ ఊరికే వచ్చేవిదంగా చేస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. వినతి పత్రం అందిచిన వారిలో వార్డు మెంబర్ చెన్ను కోటిరెడ్డి, చెన్ను నాగిరెడ్డి, కూన్‌రెడ్డీ రాజశేఖర్‌రెడ్డి, మేలోజు శైలజ, అమృత రెడ్డి, జానపాటి అంజయ్య, సత్యనారాయణ, అంజయ్య తదితరులు ఉన్నారు.

పాఠశాలల తనిఖీ

నవతెలంగాణ- చిట్యాలటౌన్



బడిబాట, పాఠనోత్సవం కార్యక్రమంలో భాగంగా చిట్యాల మండల పరిధిలోని చిట్యాల ప్రాథమిక పాఠశాల , ముత్యాలమ్మగూడెం ప్రాథమిక పాఠశాల, భవిత కేంద్రాన్ని మంగళవారం సెక్టోరియల్ అధికారి-1 రావిరాల వీరేంద్రకుమార్ తనిఖీ చేశారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులను పఠనం చేయిస్తూ.. వారికి ఏలాంటి డౌట్ వచ్చిన వెంటనే ఉపాధ్యాయులను అడిగి నేర్చుకోవాలని, ఆడుతూ పాడుతూ నేర్చుకోవాలని విద్యార్థులకు తెలిపారు. అలాగే భవిత కేంద్ర తల్లిదండ్రులతో మాట్లాడుతూ పిల్లలను నిత్యం కేంద్రానికి తీసుకొస్తే ఖచ్చితంగా మంచి మార్పు వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు స్లీవమ్మ, ఉపాధ్యాయులు బాదం భిక్షపతి, విజయ లక్ష్మి, వనజ, భవిత ఉపాధ్యాయులు బోయ శ్రీనివాసులు, ఆవుల గీత, సీఆర్‌పీ జయకాంత్ పాల్గొన్నారు.

సారా రహిత గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

నవతెలంగాణ-దేవరకొండ

నాటు సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమని ఎక్సైజ్ సీఐ వెంకటేశ్వర్లు అన్నారు. దేవరకొండ ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో మండలంలోని మర్రి చెట్టు తండా గ్రామపంచాయతీలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. గ్రామంలో నాటు సారా కాచిన, ముడి సరుకులు రవాణా చేసినా చట్టరీత్యా నేరమని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామంలో నాటు సారా తాగిన వారి ఆరోగ్యం, కుటుంబ సంసారాలు చెడిపోయి రోడ్డున పడతారని, ఈ విషయాన్ని గ్రహించాలని సూచించారు. గ్రామాలలో ఎవరైనా ముడి సరుకులు రవాణా చేసిన ఎక్సైజ్ శాఖ పోలీస్ సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు నేనావత్ శ్రీను నాయక్, ఎక్సైజ్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మానవత్వానికి సత్కారం

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన ఆర్టీసీ డ్రైవర్ దండంపల్లి సత్తయ్య స్టాఫ్ నెంబర్ 237448 కొన్ని రోజుల క్రితం తను డ్యూటీలో ఉండగా ఒక వృద్ధురాలు అకస్మాత్తుగా స్పృహ కోల్పోయింది. వెంటనే స్పందించిన డ్రైవర్ సత్తయ్య ఆ వృద్ధురాలికి ప్రథమ చికిత్స చేస్తూ ఉండగా హఠాత్ మరణానికి గురైంది. ఆ వృద్ధురాలు శరీరంపైన 25 తులాలు బంగారం, ముప్పై వేల రూపాయలు ఉన్నాయి. అది చూసిన సత్తయ్య వాళ్ళ కుటుంబ సభ్యులకు తెలియజేసి మృతదేహాన్ని అప్పగించారు. వృద్ధురాలి దశదిన కార్యక్రమాలు ముగిసిన తర్వాత వాళ్ళ కుటుంబ సభ్యులు మంగళవారం ఆర్టీసీ డ్రైవర్ సత్తయ్యను, కుటుంబ సభ్యులను అభినందిస్తూ సన్మానించారు.

వృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వయోవృద్ధుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పామనుగుల్ల అచ్చాలు అన్నారు. మంగళవారం చిట్యాల పట్టణ కేంద్రంలోని మున్సిపల్ భవన్‌లో నిర్వహించిన ఆ సంఘం సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ జిల్లా అధికారి నాగిరెడ్డికి వినతి అందజేశారు. రాష్ట్రంలోని 60 సంవత్సరాలు పైబడిన వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు అమలు చేయాలని కోరారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం వారి వారసుల ఆదాయం నుండి ప్రతినెల 5000 రూపాయలు వీరికి వచ్చేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం చట్టాలు చేయడమే కాకుండా ఆ చట్టాలను పకడ్బందీగా అమలు జరిపి వారికి న్యాయం జరిగేలా చూడాలన్నారు.

తహసీల్దార్‌కు వినతి

అనంతరం తాసిల్దార్ శ్రీనివాస్ కు మండల కేంద్రంలో వయోవృద్ధుల సంక్షేమ భవన్ ఏర్పాటుకు భూమిని కేటాయించి భవన్ నిర్మాణానికి కృషి చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వయోవృద్ధులు ముత్తులింగం, కంచర్ల శంకర్‌రెడ్డి, వడ్డేపల్లి ఎల్లయ్య, సత్తయ్య ఆరూరి పెంటయ్య, ఎం.డి జాంగిర్, బిక్షపతి, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

చెరువుగట్టు హుండీ ఆదాయం రూ.70,01,240

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మండల పరిధిలోని చెరువు గట్టులో శ్రీ పార్వతీజడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం భక్తులు సమర్పించిన కానుకల హుండీని గట్టుక్రింద అమ్మవారి ఆలయ హుండీలు, గట్టుపైన శ్రీ స్వామివారి ఆలయ హుండీలను లెక్కించారు. గట్టుక్రింద అమ్మవారి ఆలయ హుండీ ఆదాయము రూ. 9,70,140, గట్టుపైన స్వామివారి ఆలయ హుండీ ఆదాయం రూ.60,31,100, అన్నదాన హుండీ ఆదాయము రూ. 66,080లు మొత్తం 90 రోజులకుగాను రూ.70,01,240 ఆదాయం వచ్చింది. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో నల్లగొండ దేవాదాయ ధర్మాదాయశాఖ సహాయ కమీషనర్ కే.మహేంద్రకుమార్, దేవస్థానకార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్, దేవాదాయశాఖ నల్లగొండ డివిజన్ పరిశీలకురాలు ఎమ్. వెంకటలక్ష్మి, శ్రీ దుర్గ శివసాయి సేవా సమితి సభ్యులు, నందిగామ, బ్యాంకు ఆఫ్ బరోడా, నార్కట్‌పల్లి బ్రాంచి సిబ్బంది, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 28న స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అండాలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

పలువురిని పరామర్శించిన వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణానికి చెందిన కందాల లక్ష్మినారాయణరెడ్డి మోకాలి శస్త్ర చికిత్స చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నాడు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం నారాయణరెడ్డిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

నార్కట్‌పల్లి : ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన యల్ల శివ కుటుంబ సభ్యులను మంగళవారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ప్రజ్ఞాపురం శ్రీలక్ష్మిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేముల నరసింహ, శ్యాంసుందర్‌రెడ్డి, మట్టిపల్లి శీను, గడ్డం పశుపతి, కొరివి శివరాం, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన జాల మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం మంగళవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం కంటి ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న పల్లపు రాజుని పరామర్శించి, ప్రస్తుత ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకొని ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట సింగిల్ విండో డైరెక్టర్ నర్ర మోహన్‌రెడ్డి, వార్డు సభ్యులు పల్లపు భీమయ్య తదితరులు ఉన్నారు.

అర్హులైన పేదలకు ఇండ్లు, స్థలాలు ఇవ్వాలి

● డిప్యూటీ తహసిల్దార్‌కు వినతి

● జులై 3న కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలి

● తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

అర్హత కలిగిన పేదలందరికీ ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి 120 గజాల చొప్పున స్థలం ఇవ్వాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి సయ్యద్ హాశమ్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గుండాల నరేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక పిలుపు మేరకు నల్లగొండ మండల డిప్యూటీ తహసీల్దార్ బండ కవితకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పోరాట వేదిక నాయకులు మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో జీవనోపాధి కోసం వివిధ ప్రాంతాల నుండి వలస వచ్చి వేలాది మంది అద్దె ఇండ్లలో నివాసం ఉంటున్నారన్నారు. గత 20 సంవత్సరాలుగా పేదలకు ఎక్కడ ఇంటి స్థలం ప్రభుత్వం కొనుగోలు చేసి పంపిణీ చేయలేదు. అనేకచోట్ల ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురవుతున్న పట్టించుకునే పరిస్థితి లేదు. మండలంలో దోమలపల్లి, అన్నారెడ్డి గూడెం, తదితర గ్రామాల్లో నిర్మించిన డబల్ బెడ్రూమ్ ఇల్లు శిథిలావస్థకు చేరుతున్న వాటిని పంపిణీ చేయడం లేదని ఆరోపించారు. 1995లో ప్రభుత్వం భూమి కొనుగోలు చేసి ఇండస్థలాల కోసం పంచిన భూమిని పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్ యార్డులు, స్మశాన వాటికల పేరుతో పేదల నుండి ప్రభుత్వం గుంజుకుంటుందని ఆరోపించారు. ఇండ్ల స్థలాల కోసం అవసరమైన భూమిని ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న వారికి వెంటనే పట్టా పత్రాలు ఇవ్వాలన్నారు. అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు బడ్జెట్ కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించాలి లాటరీ ద్వారా ఎంపిక చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులకు వెంటనే స్వాధీనపరచాలని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు పుచ్చకాయల నర్సిరెడ్డి, నలపరాజు సైదులు, మన్నె బిక్షం, గాదె నరసింహ, భూతం అరుణ, జిల్లా అంజయ్య, పాలాధి కార్తీక్, గడ్డం రాములు, తెలకపల్లి శ్రీనివాస్, నుస్రత్ అనిత తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండడెస్క్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా ఇంటి స్థలాలు ఇవ్వలేదని అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 10 లక్షలు ఇవ్వాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. మంగళవారం ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో కనగల్లు తహసీల్దార్ శ్రీనివాస్‌కి



వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభావతి మాట్లాడారు. కనగల్లు మండలంలో భూములు సేకరించిన గ్రామాలలో మిగిలి ఉన్న స్థలాలను వెంటనే పంపిణీ చేయాలని అన్నారు. జూలై 3వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు మహ్మద్ అక్రమ్, ఎండి.సుల్తానా, రాంబాబు, సాయమ్మ, సమ్రీన్, రాధిక, ధనమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) అడవిదేవులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కో కన్వీనర్ కుర్ర శివనాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముది మాణిక్యం, మాజీ ఎంపీటీసీ సర్వయ్య, కేవీపీఎస్ మండల బాధ్యులు రాంబాబు, పిట్టల వెంకయ్య, హనుమంతు, రంగానాయక్, సైదులు, కోటి తదితరులు పాల్గొన్నారు.

కర్ణభేరి ఖరాబ్..!



● చెవులు పిక్కటిల్లేలా మిల్లు శబ్దం..!

● లాభాపేక్ష తప్ప ప్రజాభిప్రాయాన్ని పట్టించుకోని యజమాని

● 24గంటల శబ్దంతో ప్రజల ఇబ్బందులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆయా కాలనీలు మిర్యాలగూడ పట్టణానికి కూతవేటు దూరంలోనే ఉన్నాయి. పట్టణ సమీపంలో నివసిస్తే సౌకర్యాలు మెరుగుపడతాయన్న కాలనీ వాసుల ఆశలపై రైస్ మిల్లు యజమాని నీళ్ళు పోస్తున్నారు. ఇటీవల మిల్లు ఆధునీకరణ పేరుతో ఎటువంటి అనుమతులు పొందకుండా శ్రీ లక్ష్మి గణపతి ట్రేడింగ్ కంపెనీ యజమాని భారీ శబ్దం చేసే యంత్రాలు బిగించడంతో భారీ శబ్దాలు వచ్చి కర్ణభేరి దెబ్బతినే పరిస్థితి నెలకొన్నది. నిత్యం చెవులు పగిలేలా శబ్దం వస్తున్నాయని కాలనీ వాసులు ఆందోళన చెందుతున్నారు. ప్రజలు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాల్సిన మిల్లు యజమాని లాభార్జన తప్ప ప్రజల ఆవేదనను పట్టించుకునే పరిస్థితి కన్పించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇంతటి పరిస్థితి ఎక్కడో మారుమూల ప్రాంతం అనుకుంటే పప్పులో కాలేసినట్లే... మిర్యాలగూడ పట్టణ సరిహద్దు అయిన జంకుతండకు అనుకుని ఉన్న పారిశ్రామికవాడలోని ప్రజల అవస్థలు వర్ణణాతీతం. పారిశ్రామిక వాడ సమీపంలో అనేక కాలనీలు ఉండగా 24 గంటలు చెవులు పిక్కటిల్లేలా శబ్దం వస్తుండడంతో నిద్రరావడం లేదని మలోత్ తండ, ఇండస్ట్రియల్ కాలనీ, జంకుతండ, రాజీవ్‌నగర్, జంగాలకాలనీ, దుర్గనగర్, వెంకటాద్రిపాలెం కాలనీ ప్రజలు వాపోతున్నారు. దాదాపు 3నెలల నుండి శబ్దం వస్తోందని మిల్లు యజమాని దృష్టికి తీసుకువెళ్లితే పట్టించుకోవడం లేదని ఆయా కాలనీ వాసులు పేర్కొంటున్నారు. అంత భారీ శబ్దంతో కూడుకున్న మిల్లు అనుమతిని కాలుష్య నియంత్రణ మండలి అధికారులు అనుమతించే అవకాశం లేదని, తక్షణం మిల్లును మూసివేసి శబ్ద కాలుష్యాన్ని నివారించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యాలు కాపాడాల్సిన అధికారులు, నేతలు ఇంత జరుగతున్నా పట్టించుకోకుండా చూసీచూడనట్లు వ్యవరించడంలో ఆంతర్యం ఏమిటని గ్రామ ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.



శబ్ద కాలుష్యాన్ని నివారించాలి

కే.లక్ష్మయ్య

మిల్లులు ద్వారా వచ్చే శబ్ద కాలుష్యాన్ని నివారించాలి. ఉదయం రాత్రి అని తేడా లేకుండా 24 గంటల పాటు మిల్లులు నడుపుతున్నారు. నిత్యం మిల్లులు నడవడం వల్ల దాని ద్వారా వచ్చే శబ్దాన్ని తట్టుకోలేకపోతున్నాం. ఇండ్లలో ఉండే పరిస్థితి లేకుండా పోయింది. శబ్దం రాకుండా మిల్లులు జాగ్రత్తలు తీసుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి.



బక్రీదుకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణచారి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఈనెల 29న నిర్వహించే బక్రీద్ పండుగకు తగిన అన్ని ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ.రమణాచారి సంబంధిత సిబ్బందికి సూచించారు. మంగళవారం మునుగోడు రోడ్డులో గల ఈద్గా వద్ద ఈద్గా కమిటీ సభ్యులతో కలిసి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ, ఎలాంటి లోటు జరగకుండా కావలసిన త్రాగునీరు, టెంట్లు, మైకులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈద్గా వద్దనే కాకుండా నల్లగొండ పట్టణంలో ఉన్న ప్రతి మసీదు వద్ద అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. పండుగను అందరూ కలిసిమెలిసి జరుపుకోవాలని కోరారు. బక్రీద్ రోజు వ్యర్థాలను డ్రైనేజీలలో, ఖాళీ స్థలంలో వేయకుండా మున్సిపల్ వాహనాలలోనే వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏసీపీ నాగిరెడ్డి, డిఈ నరసింహారెడ్డి, ఏఈ ప్రవీణ్, శానిటరీ ఇన్స్‌పెక్టర్‌లు శంకర్, మూర్తిజ, హరితహారం, శానిటేషన్, ఎలక్ట్రిషన్ సిబ్బంది, కమిటీ సభ్యులు డాక్టర్ ఏఏ.ఖాన్, గులాం వాహిద్, మహమ్మద్ షరీఫ్, హలీం తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం విజయవంతం చేయాలి

● సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సిహెచ్.లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-నాంపల్లి



కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై కేంద్ర కార్మిక సంఘాలు చేస్తున్న పోరాటంలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం సీఐటీయూ నాంపల్లి మండల జనరల్ బాడీ సమావేశం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో కోరే లలిత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి కార్మిక హక్కులు కాలరాస్తుందని విమర్శించారు. 1948 కనీస వేతనాల చట్టం ప్రకారం రూ.26 వేల కనీస వేతనాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకం, కార్మిక హక్కులపై దాడి, అధిక ధరలు నిరుద్యోగం ప్రజలందరి సమస్యలపైన 11 కేంద్ర కార్మిక సంఘాలు ఆగస్టు నెలలో పెద్ద ఎత్తున చేయనున్న ఆందోళన పోరాటంలో కార్మిక వర్గం పాల్గొనాలని కోరారు. కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో వీఆర్ఏ, జూనియర్ పంచాయతీ కార్యదర్శుల, గ్రామపంచాయతీ కార్మికులకు, ఐకేపీ వీవోఏ, ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా కార్మిక వర్గం పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతుందని హెచ్చరించారు. ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ జూలై 3న ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న కలెక్టరేట్ ధర్నాలో కార్మిక వర్గం పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కొమ్ము లక్ష్మయ్య, వివిధ యూనియన్ల నాయకులు ఎస్‌కే. సైదా బేగం, రెడ్డిమల్ల గోవిందరాజు, గాదపాక మరియమ్మ, పగిళ్ల నరేష్, సునీత, ఎదుల కవిత, కే.శ్రీకాంత్, వంగూరి యాదయ్య, మల్లీశ్వరి, ఎల్లయ్య, సైదమ్మ, లక్ష్మమ్మ, సులోచన, సుజాత, బిక్షపమ్మ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

నవతెలంగాణ-చండూరు



అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని జులై 3న కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. మంగళవారం చండూరులో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశం ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయగౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇండ్ల స్థలాలు ఉన్నవారికి మూడు లక్షల రూపాయలు కేటాయిస్తామని చెప్పి, ఇంతవరకు నెరవేర్చలేదని విమర్శించారు. అర్హులైన నిరుపేదలందరికీ సొంత ఇంటి స్థలం ఉన్నవారికి మూడు లక్షల రూపాయలు ఏ మూలకు సరిపోవని, 5 లక్షల రూపాయలకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన నిరుపేదలైన లబ్ధిదారులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇల్లు నిర్మించుకునే పేదలందరికీ 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, పట్టణ ప్రాంతాలలో 10 లక్షల రూపాయలు ఇవ్వాలని చెప్పారు. ఇండ్ల స్థలాలు పేదలకు కేటాయిస్తామని చెప్పిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందడంతో పేద ప్రజలకు న్యాయం జరగాలంటే ప్రజాసంఘాల ఐక్య పోరాట వేదిక ఆధ్వర్యంలో ఉద్యమాలు చేయక తప్పదని పేర్కొన్నారు. అర్హులైన నిరుపేదలకుఇండ్ల స్థలాలు, ఇంటి స్థలం ఉన్నవారికి ఐదు లక్షల కేటాయించకపోతే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మోగుదాల వెంకటేశం వెంకటేశం,కొత్తపల్లి నరసింహ,చిట్టి మల్ల లింగయ్య, గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ హాస్టళ్ల విద్యార్థుల ప్రవేశాలు ఆఫ్‌లైన్‌లో నిర్వహించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ



బీసీ సంక్షేమ హాస్టళ్ల ప్రవేశాలు ఆన్‌లైన్ కాకుండా ఆఫ్‌లైన్‌లో నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్ కోరారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమ హాస్టల్లో ఉండే విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని ఆరోపించారు. పేద మధ్యతరగతి విద్యార్థులు గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చి పట్టణాలలో ఉన్నత చదువులు చదువుకోవాలంటే ప్రయివేట్ కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు కట్టలేక ప్రభుత్వ హాస్టల్‌లో ఉండి చదువుకుందాం అంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ విద్యార్థుల పట్ల గుండు మీద కారం చల్లినట్టు చేస్తుందన్నారు. తక్షణమే బీసీ సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్ బీసీ సంక్షేమ హాస్టల్ విద్యార్థుల ఆన్‌లైన్‌ను ప్రవేశాలను ఆపివేసి ఆఫ్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకునే విధంగా జీవో జారీ చేయాలన్నారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మిర్యాలగూడ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదానాయక్, జగన్, వీరన్న, రాజు పాల్గొన్నారు.



మెస్ చార్జీలను పెంచాలి

● జాజుల లింగంగౌడ్

నవతెలంగాణ-మిర్యాలగూడ

బీసీ వసతి గృహాలలో మెస్ చార్జీలను పెంచాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న నిరుపేద విద్యార్థులకు మెస్ చార్జీలు 25శాతం పెంచుతున్నామని, మార్చి 1న మంత్రివర్గ ఉప సంఘం నిర్ణయించి ఆమోదం తెలిపిందని, కాని 5 నెలలు కావస్తున్న ఇంతవరకు జీవో ఊసే లేదని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మిర్యాలగూడలోని బీసీ బాలికల వసతి గృహంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహ విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు వసతి కల్పిస్తున్నామని, మెస్ చార్జీలు పెంచామని చెప్పడమేగాని ఇంతవరకు దాని గురించి మాట్లాడే దిక్కేలేదన్నారు. పాఠశాలలు, కళాశాలల వసతి గృహాలు ప్రారంభమైనందున్న వెంటనే మెస్ చార్జీల పెంపు జీవో విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ఊరిబండి శ్రీనివాస్‌యాదవ్, భూమిక వినీత, లావణ్య, శివాని, కావేరీ, దివ్య, మాధవి, కల్యాణి, సుమ, నాగమణి, యమున తదితరులు పాల్గొన్నారు.

నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే కఠిన చర్యలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని విజయపురి టౌన్ పోలీసులు తెలిపారు. మంగళవారం నాగార్జునసాగర్ చెక్‌పోస్టు వద్ద నాగార్జునసాగర్ సీఐ బిసన్న ఆధ్వర్యంలో విజయపురి టౌన్ ఎస్ఐ సురేష్ నిర్వహించిన తనిఖీల్లో నెంబర్ ప్లేట్, సరైన పత్రాలు లేని మూడు ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ..నాగార్జునసాగర్ పట్టణ పరిధిలో తిరుగుతున్న వాహనాలు నెంబర్ ప్లేట్ పూర్తిగా లేకుండా, సరైన పత్రాలు లేని వాహనాలు తిరుగుతున్నట్లు గమనించి విజయపూర్ టౌన్ పోలీస్ వాహనాలు తనిఖీ చేసి సీజ్ చేసినట్టు తెలిపారు. నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే వారిపై కేసు నమోదు చేసి ఆ వాహనాలను సీజ్ చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయపురి టౌన్ పోలీసులు, హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని దానాలలో కెల్లా రక్త దానం గొప్పది

నవతెలంగాణ-దేవరకొండ



అన్ని దానాల కెల్లా రక్త దానం గొప్పదని దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్ కుమార్ అన్నారు. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక ఆర్టీసీ డిపోలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎం మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు రక్తం లేక ఇబ్బందులకు గురవుతున్నారని, ఆక్సిడెంట్ అయిన వారికి రక్తం అందక ప్రాణాలు కోల్పోయిన వాళ్ళు ఎంతో మంది ఉన్నారని తెలిపారు. అందుకే ఒక్కరి రక్తదానం ముగ్గురికి ప్రాణదానమని, ఇలాంటి రక్త దాన శిబిరాలలో పాల్గొని రక్తదానం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ భారతిబాయ్, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్వీటీ, ఎంఎఫ్ సునీత, నారాయణ, సుజాత, ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామరాజు, స్థానిక అన్ని బ్యాంకుల సిబ్బంది, రెడ్‌క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

●పీఏసీఎస్ చైర్మెన్ ఆవుల రామారావు

నవతెలంగాణ-కోదాడరూరల్



రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్ అని పీఏసీఎస్ చైర్మెన్ ఆవుల రామారావు అన్నారు. మంగళవారం పట్టణంలోని స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో రైతు బంధు పథకానికి నిధులు విడుదల చేయటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ బుడిగం నరేష్, డైరెక్టర్లు గుండపునేని ప్రభాకర్‌రావు, సోమపంగు. పార్వతి, సీఈఓ మంద వెంకటేశ్వర్లు, రైతులు, పీఏసీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోదాడకు చేరుకున్న అశుతోష్ పాండే యాత్ర

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రకృతి ప్రేమికుడు అశుతోష్ పాండే పర్యావరణ పరిరక్షణకై చేపట్టిన భారతదేశ యాత్ర మంగళవారం పట్టణంకు చేరుకుంది. పెరుగుతున్న జనాభాకు అనుకూలమైన వాతావరణం కావాలంటే ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షిస్తూ మొక్కలను పెంచాలన్నారు. 4 డిసెంబర్ 2022న ఉత్తరప్రదేశ్ అయోధ్యలో మొదలుపెట్టిన పాదయాత్ర నేటికీ 4,600 కిలోమీటర్లు పూర్తి చేసుకొని కోదాడకు చేరుకున్నాడు. దేశవ్యాప్తంగా పదివేల కిలోమీటర్లు కాలినడక నడుచుకుంటూ వెళుతూ ఆకు పచ్చని భారత దేశ నిర్మాణానికి ప్రాణవాయువు ఆక్సిజన్ విలువ మొక్కల ప్రాధాన్యాన్ని ప్రజలందరికీ తెలియజేస్తూ ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రకృతిని కాపాడుతేనే మానవ మనుగడ సాధ్యమవుతుందని భావి భారత పౌరులకు పచ్చదనాన్ని అందించడం కోసమే తాను ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. 90 వేల రూపాయల జీతం కలిగిన ఉద్యోగాన్ని వదిలి పర్యావరణ పరిరక్షణకు తాను చేస్తున్న ఈ పాదయాత్రతో ప్రజల్లో ముఖ్యంగా యువతలో తప్పక మార్పు వస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు.

రక్తదానం మహాదానం

●డిపో మేనేజర్ సురేందర్

నవతెలంగాణ-కోదాడరూరల్



రక్తదానం మహాదానమని ఆర్టీసీ డిపో మేనేజర్ సురేందర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఆర్టీసీ డిపోలో రెడ్ క్రాస్ సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని డిపో మేనేజర్ సురేందర్ ప్రారంభించి మాట్లాడారు. టీఎస్‌ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశానుసారం అన్ని డిపో యూనిట్లలో మెగా రక్తదాన శిబిరంలు ఏర్పాటు చేశారని తెలిపారు. 28 మంది రక్తదానం చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి డిపో మేనేజర్ సురేందర్, అసిస్టెంట్ మేనేజర్ సైదులు, డ్రైవర్లు, కండక్టర్లు, డిపో సిబ్బంది, పట్టణవాసులు పాల్గొన్నారు.

పీవైఎల్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని లాల్ బంగ్లాలో ప్రగతిశీల యువజన సంఘం(పీవైఎల్) రాష్ట్ర 8వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డీ. రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసపూరితమైన వాగ్దానాలు చేసి నేడు రాజ్యమేలుతుందన్నారు. రాష్ట్ర 8వ మహాసభలు జూలై 4, 5 తారీకులలో ఇల్లందు పట్టణంలో నిర్వహిస్తున్నామని, ఈ మహాసభల్లో భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకొని గత ఉద్యమాలను సమీక్షించుకోనున్నట్టు తెలిపారు. ఈ మహా సభలకు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) డివిజన్ అధ్యక్షులు అనంతరామయ్య, పీవైఎల్ నాయకులు సురేష్, డీ. సైదా, రాజు, మహేష్, రాజేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నాగారం

నాగారం మండల కేంద్రానికి చెందిన పాల్వాయి రేణుక ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తుంగతుర్తి నియోజకవర్గ వైయస్సార్ టీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఏపూరి సోమన్న ఆమె కుటుంబాన్ని పరామర్శించి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్టిపి జిల్లా దళిత విభాగం అధ్యక్షులు దున్నపోతుల చంద్రశేఖర్, మందుల రాము, దిలీప్, రిషి, ఏపూరి యాకన్న తదితరులు పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని ఎస్‌ఎస్పీ క్యాంప్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శ్రీవెంకటేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో 1,20,000 విలువైన నోటు పుస్తకాలను ఫౌండేషన్ చైర్మెన్ డాక్టర్ రావూరి శివప్రసాద్ మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మెన్ రావూరి శివప్రసాద్ మాట్లాడుతూ తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో వివిధ సేవా కార్యక్రమాలను చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలనుంచుకొని కష్టపడి చదువుకొని తమ లక్ష్యాలను సాధించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావు, శ్రీ వేంకటేశ్వర ఫౌండేషన్ డైరెక్టర్లు వేమల నరసయ్య, అద్దంకి పవన్ కుమార్, భువనగిరి రమణ, ప్రధానోపాధ్యాయురాలు మల్లెల ఉదయశ్రీ, రాధా, దుర్గా , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య పరీక్షలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

మండలంలోని శ్రీనివాసాపురం గ్రామంలో లేబర్ కార్డు ఉన్న భవన నిర్మాణ కార్మికులకు మంగళవారం ఉచితంగా 50కిపైగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ రమ్య నాగరాజు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ఉచిత పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ముందస్తుగా ఆరోగ్యపరీక్షలు చేయించుకుని ఏదైన ఆరోగ్య సమస్య వస్తే దానికి తగిన మందులు వాడాలని సూచించారు. కార్మికులు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని తెలిపారు. ఉచితంగా ఆరోగ్య పరీక్షలు చేయటం చాలా మంచి పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ శ్రావణ్‌కుమార్, క్యాంప్ కోఆర్డినేటర్ నజీర్ ఖాన్, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

వానరానికి వీడ్కోలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని నాగులపహాడ్ గ్రామంలో మంగళవారం వానరానికి హిందూ సంప్రదాయం ప్రకారం ఘనంగా అంత్యక్రియలను నిర్వహించారు. ప్రమాదవశాత్తు మరణించిన కోతిని గమనించిన స్థానికులు విషయాన్ని సర్పంచ్ లక్ష్మిశ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా, సర్పంచ్ రాయిలి లక్ష్మి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు సంకరమద్ది శ్రవణ్ రెడ్డిల ఆధ్వర్యంలో గ్రామస్తులు వానరానికి శాస్త్రోక్తంగా, డప్పు వాయిద్యాల మధ్య ట్రాక్టర్‌పై ఊరేగిస్తూ అంతిమ యాత్రను నిర్వహించారు. అనంతరం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు సంకరమద్ది మధుసూదన్, సంకరమద్ది జగ్గారెడ్డి, శ్యామ్ సుందరరెడ్డి, శనగోని యాదగిరి, కందుకూరి వెంకన్న, గజ్జల నాగయ్య, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత న్యాయ సహాయ న్యాయవాదిగా నరసింహారావు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



హుజూర్‌నగర్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి కోర్టు ఉచిత న్యాయ సహాయ న్యాయవాదిగా కుక్కడపు నరసింహారావును తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ కార్యదర్శి నియామకం చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. నరసింహారావు మూడు సంవత్సరాలు ఈ పదవిలో ఉన్నారు. సొంతంగా న్యాయవాదిని నియమించుకోలేని వారికి న్యాయ సహాయం అందిస్తారు వారి తరఫున న్యాయస్థానంలో కేసుల విషయంలో వాదించనున్నారు. నరసింహారావు నియామకం పట్ల భారసోసియేషన్ అధ్యక్షుడు సామల రామిరెడ్డి, న్యాయవాదులు కుక్కడపు బాలకృష్ణ, రవికుమార్, యాదగిరి, ప్రవీణ్, వట్టికూటి అంజయ్య, రమణారెడ్డి, నగేష్ రాథోడ్ , క్రాంతి కుమార్, కృష్ణయ్య, ప్రదీప్తి, వెంకట్‌రెడ్డి, నాగార్జున, నారాయణరెడ్డి, పెడమర్తి చంద్రయ్య, రమాదేవి, సైదులు, హుస్సేన్, వీరయ్య, నరేశ్‌లు హర్షం వ్యక్తం చేశారు.

పోగుల బిక్షంరెడ్డి వర్థంతి

నవతెలంగాణ -తుంగతుర్తి



పేద ప్రజల కోసం అనునిత్యం పరితపించిన పోగుల బిక్షం రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కుంచాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో మాజీ సర్పంచ్ పోగుల బిక్షం రెడ్డి వర్ధంతి సందర్భంగా నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మట్టపల్లి వెంకట్,ఏటెర్గ శ్రీనివాస్ రెడ్డి, ఉప్పుల సైదులు, రేగటి శ్రీనివాస్, అండెం వెంకట్ రెడ్డి, బిక్షం రెడ్డి, నాగార్జున ,షాబుద్దీన్, లింగస్వామి ,వీరారెడ్డి, పోగుల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో మితి మీరుతున్నా వసూల్ రాజాలు

●ఉద్యోగులు,వ్యాపారులు,విద్యా సంస్థలే లక్ష్యంగా బ్లాక్ మెయిల్స్ ●సమాచార హక్కు చట్టం దుర్వినియోగం
●చర్యలు తీసుకోవాలని పలు సంఘాల డిమాండ్



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలో కొంతమంది వసూల్ రాజాలు చేయబట్టి పలువురు అధికారులకు, ఉద్యోగులు, వ్యాపారులు,విద్యా సంస్థలకు తలనొప్పిగా మారింది. ప్రధానంగా తెలంగాణ రాష్టం ఏర్పడిన తర్వాత ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు గాను ప్రభుత్వం నూతనంగా జిల్లాలను ఏర్పాటు చేసింది. దీంతో జిల్లా అభివృద్ధి చెందడంతో పాటు వ్యాపారాలు వృద్ధి చెందుతున్నాయి. అన్ని విధాలుగా ప్రతి ఒక్కరూ కూడా తమ తమ పనుల్లో బిజీగా ఉంటూ ఆనందంగా ఉంటున్నారు.అదేవిధంగా అధికారులు కూడా ప్రజల సమస్యలు,విజ్ఞప్తు లను పరిష్కారిస్తూ మన్ననలను పొందుతున్నారు. ఈ క్రమంలో కొంతమంది పట్టణంలో వసూల్ రాజాలు గా అవతరించి అధికారులను, వ్యాపారులను, విద్యా సంస్థల యాజమాన్యాలను డబ్బులు కోసం పీడీస్తున్నారు. జిల్లా కేంద్రంలో "వసూలు రాజా"లు పేట్రేగి పోతున్నారు. వీరి చేష్టలతో ఉద్యోగులు తమ విధులు నిర్వర్తించ లేక మనో వేదన కు గురవుతున్నారు. ఇదిలావుండగా ఇంకొందరు మీడియాలో వచ్చే వార్తలను ఆసరాగా చేసుకోని జిల్లాలో పని చేస్తున్న అధికారులను,సిబ్బంది ని వ్యాపారులను బ్లాక్ మెయిల్ చేయడం తో పాటు పదే పదే ఫోన్ లు చేస్తూ ఇబ్బంది పెట్టడం నిత్యకృత్యంగా మారింది. మరికొందరు మాత్రం ఆఫీస్ లలో తిష్ట వేసి అధికారులను, సిబ్బందిని విధులు చేయ నివ్వకుండా అడ్డంకులు సృష్టిస్తున్నారు. కాగా ఇంకొందరూ మాత్రం సమాచార హక్కు చట్టం -2005ను అడ్డం పెట్టుకొని అవసరం లేని సమాచారము కావాలని పలు ప్రభుత్వ కార్యాలయాలకు దరఖాస్తులు చేస్తున్నారు. అందులో అధికారులు ,సిబ్బంది ని టార్గెట్ చేస్తూ వారి పై దరఖాస్తులు పెట్టి పలు రకాలుగా ఇబ్బందులు పెట్టిన తర్వాత "కాంప్రమైజ్" కోసం డబ్బులు చెల్లించాలని వేధింపులకు గురి చేస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇంకొందరు మాత్రం అదేపనిగా పదే పదే అధికారులను ,సిబ్బందిని ఇబ్బంది పెట్టే విధంగా సోషల్ మీడియాలో మెస్సేజ్‌లు పెడుతూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారు.

వీరి పరిస్థితి ఇలా ఉండగా మరికొందరూ మాత్రం కుల సంఘాల పేరుతో సమావేశాలు, సభలు, మీటింగ్‌లు,పలు కార్యక్రమాలు ఉన్నాయంటూ ప్రభుత్వ కార్యాలయాలు, వ్యాపారులను, విద్యా సంస్థల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ చందాలు, మామూళ్ల కావాలంటూ వారిని టార్చర్ చేస్తున్నట్లు బహిరంగ ఆరోపణలు నెలకొన్నాయి. ఇదిగాక "చోటా-మోటా" ప్రజాప్రతినిధులు పాఠశాలలకు వెళ్లి అక్కడ యాజమాన్యం తో మామూళ్ల గురించి వేధింపులకు గురి చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో వారు పోలీసులకు ఫిర్యాదులు చేయడానికి ధైర్యం సరిపోక లోలోపల మదన పడుతూ అడిగిన మామూళ్ల ఇస్తున్నట్లు ఒక పాఠశాల కు చెందిన యాజమాన్యం నవ తెలంగాణ తో ఆవేదన వెలిబుచ్చారు. తమ తమ విధుల్లో నిజాయితీగా పని చేస్తున్నప్పటికీ వీరు పెడుతున్న వేధింపులతో డ్యూటీ కి రావలంటేనే భయంగా ఉందని పలువురు పేర్కొంటున్నారు.వీరి ఆగడాలు ఈ మధ్య కాలంలో జిల్లా కేంద్రంలో అధికమయ్యాయి. ప్రధానంగా జిల్లాలో వివిధ రకాల పత్రికలు, ఛానల్స్, చిన్న పత్రికలు, పిడిఎఫ్ లు, యూ ట్యూబ్ ఛానల్స్ అధికమయ్యాయి.ఇది గాక సోషల్ మీడియాలో వివిధ రకాల వార్తలు, విశేషాలు, పలు సమాచారాలతో బిజీ బిజీగా మారింది. వీటిలో కొన్ని ఉపయోగకర మైనవి ఉండగా.... మరికొన్ని మాత్రం ఇబ్బందులు పెట్టే విధంగా ఉంటున్నాయి. ప్రధానంగా ప్రింట్ చేయని కొన్ని చిన్న పత్రికల డిజిటల్ కటింగ్ లు , పిడిఎఫ్ కటింగ్ లు,సోషల్ మీడియాలో పుంఖాలూ పుంఖాలూ గావస్తున్న విషయం తెల్సిందే. వివిధ రకాల వార్తల రూమర్లతో పాటు అసభ్యకరంగా కించపరిచే విధంగా ఉండడం ఇంకా అధికారులు, సిబ్బందికి ఇబ్బందులు కలిగించే విధంగా పోస్టింగ్ లు పెడుతూ బ్లాక్ మెయిల్ కు పాల్పడుతున్నారు. ఇలాంటి దుష్ప్రచారం వల్ల "అస్సలు సిస్సలైన" వార్తలు ఎదో అర్థం కాక ప్రజలు అయోమయానికి గురవుతున్నారు.వాట్సాప్ లలో నిరాదారమైన వార్తలతో నిత్యం గందరగోళం సృష్టిస్తున్న ఈ నకిలీ,బ్లాక్ మెయిల్ దారుల పరిణామాలతో అసలు "నిజమైన పత్రిక విలేకరి" ఎవరు అనేది అర్థం కాని పరిస్థితి నేడు సమాజంలో నెలకొంది. ఎల్లో జర్నలిజంతో పాటు సమాచార హక్కు చట్టాన్ని దుర్వినియోగం చేస్తూ ఉద్యోగులను, సిబ్బంది ని ఇబ్బందులకు గురి చేస్తున్న బ్లాక్ మెయిలర్ల పై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కేంద్రంలో పలువురు ఉద్యోగులు, సిబ్బంది,విద్యా సంస్థల యాజమాన్యాలు మంత్రి జగదీశ్‌రెడ్డి,జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

రైతాంగ సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్



రైతాంగ సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు ఓటు లక్ష్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని అఖిలభారత రైతు కూలీ సంఘం ఏఐకేఎస్ ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలపై తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాహసీల్దార్ చల్ల శ్రీనివాసరావుకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభమైందని ప్రభుత్వం రైతాంగానికి విత్తనాలు, ఎరువులు, రుణాలు అందుబాటులో ఉంచాలని, నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లక్షలోపు రుణాలను వాటికి అయిన వడ్డీని ప్రభుత్వం వెంటనే మాఫీ చేయాలని, తిరిగి రైతాంగానికి కొత్త రుణాలు ఇవ్వాలన్నారు. సన్నా, చిన్నకారు రైతాంగానికి వ్యవసాయ పరికరాలు సబ్సిడీపై అందించాలని, సాగర్ ఎడమ కాలువపై ఉన్న లిఫ్టులను ప్రభుత్వమే నిర్వహించాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం పంటల ధరలపై కేంద్రానికి సిఫార్సు చేసిన ప్రకారం మద్దతు ధరలను ప్రకటించాలని తాహసిల్దార్ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్టు చెప్పారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతాంగ సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలీ సంఘం డివిజన్ అధ్యక్షులు పారేల్లి నాగయ్య, డివిజన్ కార్యదర్శి మేకల కనకారావు, జిల్లా నాయకులు వల్లబుదాసు రాజు, వీ. నరసింహరావు, ఉదయగిరి, ధారావత్ సైదా, తమ్మిశెట్టి వెంకన్న, మద్దెల జానయ్య, కోడి సైదులు, అనంతరామయ్య తదితరులు పాల్గొన్నారు.

కస్తూరిబా పాఠశాల అదనపు తరగతిగదులు ప్రారంభం





నవతెలంగాణ-మఠంపల్లి

మండలంలోని బక్కమంతలు శివారులో ఉన్న కస్తూరిబా గాంధీ పాఠశాలలో దాతల సహకారంతో నిర్మించిన అదనపు తరగతి గదులను మంగళవారం ప్రారంభించారు. రౌండ్ టేబుల్ ఆఫ్ ఇండియా సంస్థ 20 లక్షలు, సాగర్ సిమెంట్స్, మైహోమ్ సిమెంట్స్, యజమాన్యం వారు ఐదైదు లక్షలు అందించడంతో



పాఠశాలలో 5 అదనపు తరగతి గదులను నిర్మించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ పాఠశాలలో తరగతిగదులు సరిపడా లేకపోవడంతో విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. విషయాన్ని గుర్తించిన మండలంలోని గుండ్లపల్లికి చెందిన గుండా బ్రహ్మారెడ్డి దాతల సహకారం కోరగా స్పందించి వారు తరగతి గదుల నిర్మాణానికి సహకరించారని పలువురు తెలిపారు. దాతలను పలువురు కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాలలో మొక్కలు నాటారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రౌండ్ టేబుల్ ఆఫ్ ఇండియా సంస్థ చైర్మెన్ డాక్టర్ శ్రీహర్ష, మనోజ్ భన్ సాలి, సోరబ్ ధనుక, సందీప్‌రెడ్డి, డాక్టర్ శాంతి, డాక్టర్ ప్రశాంతి, సంపత్, చైతన్య, గుండా బ్రహ్మారెడ్డి, ఎంపీపీ ముడావత్ పార్వతి, జెడ్పీటీసీ జగన్నాయక్, ఎంపీటీసీ చింతారెడ్డి నాగిరెడ్డి, వీరనాగిరెడ్డి, చింతారెడ్డి భాస్కర్‌రెడ్డి, సాగర్ సిమెంట్స్ వైస్ ప్రెసిడెంట్ ఎంవీ.రమణ మూర్తి, మై హోమ్ సిమెంట్స్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, సాగర్ సిమెంట్ డీజీఎం హరిదాసు, సుబ్రహ్మణ్యం, తూడి వెంకటరెడ్డి, మైహోం సిమెంట్ డీజీఎం నాగేశ్వరరావు, జగన్నాధరావు, ఎంఈఓ పానుగోత్ శత్రునాయక్, ఎంపీడీవో మామిడి జానకి రాములు, పాఠశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో ఖమ్మం నందు
ఒ.యస్. నెం. 9/2019

బిట్వీన్ :
మున్నె నగేష్ ....వాది
మరియు
1) వంకా వెంకటరెడ్డి (డైడ్)
2) లంకెల లక్ష్మినారాయణరెడ్డి ....ప్రతివాదులు
టు,
ప్రతివాదులు నెం.3 టు 6
3) వంకా మంగమ్మ, భర్త : వంకా వెంకటరెడ్డి, వయస్సు : 65 సం.లు, వృత్తి : గృహిణి
4) వంకా రవీందర్‌రెడ్డి, తండ్రి: వంకా వెంకటరెడ్డి, వయస్సు : 45 సం.లు, వృత్తి : వ్యవసాయం
5) వంకా మాధవరెడ్డి, తండ్రి : వంకా వెంకటరెడ్డి, వయస్సు : 40 సం.లు, వృత్తి : వ్యవసాయం
6) వంకా నరేందర్ రెడ్డి, తండ్రి : వంకా వెంకటరెడ్డి, వయస్సు : 38సం.లు, వృత్తి : డిఫెన్స్ ఉద్యోగి
వీరందరి నివాసం : గుడిబండగ్రామం, కోదాడ మండలం, నల్లగొండ జిల్లా, (ప్రస్తుతం సూర్యాపేట జిల్లా). ....ప్రతివాదులు

పైన పేర్కొనబడిన దావా ఒయస్. నెం. 9/2019 నందు వాది ప్రతివాదులపైన 1) వంకా వెంకటరెడ్డి మరియు 2) లంకెల లక్ష్మీనారాయణ రెడ్డి లపై స్పెసిఫిక్ పెర్ఫామెన్స్ దావా వేసి ఉన్నారు. అట్టి దావా పెండింగ్ లో ఉండగా ప్రతివాది నెం.1 అయిన వంకా వెంకటరెడ్డి ది. 08-03-2020న మరణించినారు. కావున చట్ట ప్రకారం వారి వారసులను ప్రతివాదులుగా చేర్చినారు. అట్టి దావాలో వారి వారసులైన మీరు ప్రతివాదులు నెం.3,4,5 & 6 మీరుపైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు కాలేదు. పై దావా వాయిదాలో మీ హాజరు నిమిత్తం ది. 10-07-2023న వాయిదా కలదు. కావున మీరు ఆరోజున ది. 10-07-2023న ఉ.గం. 10.30 నిలకు పై కోర్టు వారి నందు స్వయంగా గాని లేక లాయరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు, అభ్యంతరములు ఉన్నచో తెలుపుకోగలరు. లేని యెడల దావా మీ పరోక్షమున తీర్పు ఇవ్వబడును.
//శ్రీ కోర్టు వారి అనుమతితో//
దండా సుధాకర్‌రావు
న్యాయవాది, ఖమ్మం.
సెల్ : 9399311809

ఏఎన్ఎం పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

నవ తెలంగాణ -సూర్యాపేట కలెక్టరేట్

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలు, ప్రీ-మెట్రిక్ పోస్ట్-మెట్రిక్ హాస్టళ్ల లో 2023-24 సంవత్సరానికి ఏఎన్ఎం పోస్ట్ కోసం ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేయుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి కే.శంకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుదారులు 10వ ఇంటర్ ఉతీర్ణలై ఉండి, ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యసంస్థలో 18 నెలల ఏఎన్ఎం శిక్షణలో ఉతీర్ణలై ఉండాలని, లేదా దానికి సమానమైన అర్హత కలిగి ఉండాలని పేర్కొన్నారు.. అలాగే గిరిజన విద్యా సంస్థలలో పనిచేసిన అనుభవం కలిగిన వారికి 20 శాతం వెయిటేజీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.అర్హత పరీక్షలో మెరిట్ మార్కులు టి డబ్ల్యూ డి విద్యసంస్థలలో పని చేసిన అనుభవానికి వెయిటేజీ ద్వారా ఎంపిక జరుగుతుందని అన్నారు. ఇందులో వయసు 18 నుండి 44 ఏండ్ల కలిగి ఉండాలని, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా నెలకు రూ.22,750 అందించనున్నట్టు తెలిపారు.గిరిజన బాలికల పాఠశాలల్లో కేవలం మహిళలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు తమ దరఖాస్తును అవసరమైన అన్ని పాత్రలతో ఆన్లైన్ https://tsobmms.cgg.gov.inజూలై 03. నుంచి13. వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు సెల్ : 9908986256, 9966614074 నెంబర్లకు ఉదయము 10. 30 గంటల నుండి సాయంత్రం 5. 00గంటల వరకు సంప్రదించాలని పేర్కొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆర్బీఐ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై ఎస్బిఐ గడ్డిపల్లి మేనేజర్ సుకుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డబ్బు వ్యక్తిగత పొదుపు, అందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రవర్తనల గురించి వివరించారు. అనంతరం ఆర్థిక అక్షరాస్యత అంశంపై విద్యార్థులకు మండల స్థాయి క్విజ్ పోటీ నిర్వహించగా జడ్పీ లింగాల ఉన్నత పాఠశాల, అనాజీపురం ఆదర్శ పాఠశాల, పెన్ పహాడ్ జెడ్పీ ఉన్నత పాఠశాలల విద్యార్థులు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు సాధించగా, మండల విద్యాధికారి ఎస్. రవి బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. విజేతలకు రూ.5000, రూ.4000, రూ.3000 నగదును వారి బ్యాంకు అకౌంట్లో జమ చేస్తారని సుకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వెంకన్న, వివిధ పాఠశాల నుండి గైడ్ టీచర్స్ పాల్గొన్నారు.

రుణమాఫీ ఒకే విడతలో అమలు చేయాలి

●వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లిసైదులు

నవతెలంగాణ -చివ్వెంల

బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో ప్రకటించిన రూ. లక్ష రుణమాఫీని ఒకే విడత లో వెంటనే అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టి పెళ్లి సైదులు డిమాండ్ చేశారు . మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వం నేటికీ రుణమాఫీ చేయకపోవడంతో వడ్డీలు పెరిగి రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రుణమాఫీ కాకపోవడంతో రైతాంగానికి కొత్తగా రుణాలు బ్యాంకులు ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం 2018లో రైతులకు రూ. లక్ష వరకు రుణమాఫీ చేస్తున్నట్టు ప్రకటించిందన్నారు. ఈ రుణమాఫీని 4 వార్షిక విడతల్లో మాఫీ చేస్తామని స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటించారని తెలిపారు. 2014 ఏప్రిల్ ఒకటి నుండి 2018 డిసెంబర్ 11 మధ్య రుణం పొందిన వారికి రూ.21,557 కోట్లు మాఫీ చేస్తున్నట్టు ప్రకటించారన్నారు. మొదటి విడత 25 వేల లోపు రుణం5.83 లక్షల మంది రైతులకు1,198 కోట్లు ఇచ్చి ఒకే విడత రుణమాఫీ చేయడంతో పాటు మిగిలిన రుణం నాలుగో విడతలు మాఫీ చేయబోతున్నట్టు ప్రకటించారని గుర్తు చేశారు. 50 వేల లోపు రుణాలు ప్రభుత్వ నిధులు జమ చేసిందని 2018 -19 నుండి 2023- 24 వరకు బడ్జెట్ లో గాని రివైజ్డ్ చేసిన బడ్జెట్ తో సహా రూ.16,261 ఓట్లు కేటాయించిందన్నారు. ప్రభుత్వం చెప్పిన ఐదవ విడత రెండువేల 23 -24 తో ముగిసిపోతుందని గుర్తు చేశారు. ఇప్పటివరకు ఉన్న రైతుల రుణమాఫీ బాకీ కి ఒకే విడత గా ప్రభుత్వం విడుదల చేసి రైతులను రుణముక్తిని చేయాలని కోరారు. ప్రస్తుతం బ్యాంకులో రైతులకు రుణాలు ఇవ్వడం లేదన్నారు. వారి రుణాలను తిరగరాసి బుక్ అడ్జెస్టింట్ చేస్తున్నారని తెలిపారు. రైతులు వారి అంచనా ప్రకారం 20వేల కోట్ల అధిక వడ్డీలకు ప్రైవేటు రుణాలు తెచ్చి వ్యవసాయలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మాఫీలో మొత్తం 40.66 లక్షల మంది రైతులు రూ.21,557 ఓట్లు వాకి ఉన్నట్టు ప్రభుత్వం గుర్తించిందన్నారు. ప్రభుత్వం గుర్తించిన మేరకు రైతుల రుణమాఫీ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా వ్యవసాయం కోసం నగలు తాకట్టు పెట్టిన వారికి కూడా లక్ష లోపు మాఫీ చేస్తామని ప్రభుత్వం జీవోలో పేర్కొందని దాన్ని అమలు చేయాలని కోరారు. వానాకాలం పంట సాగు చేస్తున్న వారికి రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత బీఆర్ఎస్‌దే

●బీఆర్ఎస్ జిల్లా నాయకులు నాయకులు గండూరి కృపాకర్

నవతెలంగాణ-సూర్యాపేట



పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత బీఆర్ఎస్‌దేనని ఆ పార్టీ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 351 రోజులుగా రోగులకు, రోగుల బంధువులకు అందిస్తున్న అల్పాహార కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ హాస్పిటల్లో కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందుతున్నందున, రోగుల సంఖ్య పెరిగిందని, రోగులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోనే అల్పాహారం పంపిణీ చేయటం సరైనదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి తెలపటంతో వారి సూచనల మేరకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం అందజేస్తున్నట్లు వివరించారు. మంత్రి కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి సూర్యాపేట ను అభివృద్ధి చేశారన్నారు. ఐదు నెలలో ఎన్నికలు రానున్నందున, ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా బీఆర్ఎస్ పార్టీ నే మళ్లీ గెలిపించాలన్నారు. జూలై మాసం నుండి ఒక ఏడాది పాటు తన సొంత ఖర్చులతో రోగులకు అల్పాహారం అందజేయనుట్లు తెలిపారు. మంత్రి జగదీష్ రెడ్డి స్ఫూర్తితో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి రాచకొండ శ్రీనివాస్, శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం ప్రధాన కార్యదర్శి పైడిమరి కేశవులు, నామ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు కాంగ్రెస్ పార్టీ విస్తరణలో కీలక పాత్ర పోషించాలి

నవతెలంగాణ-సూర్యాపేట



మహిళలు కాంగ్రెస్ పార్టీ విస్తరణకు కీలక పాత్ర పోషించాలని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు అన్నారు.మంగళవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం లో జరిగిన మహిళా కాంగ్రెస్ సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి, తెలంగాణ రాష్ట్రంలోని బిఆర్ ఎస్ పార్టీ లు పరిపాలనలో నిత్యావసర వస్తువులు, గ్యాస్, విద్యుత్ ధరలు, ఆర్టిసి చార్జిలు పెరగడంతో మధ్యతరగతి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆమె పేర్కొన్నారు. పెరుగుతున్న ధరలతో పాటు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేవని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గిస్తామన్నారు. బిఆర్ ఎస్ పాలనలో ఫీజు రిఎంబర్స్ మెంట్ రాకపోవడం వలన విద్యార్థులు నష్టపోతున్నారని, చదువు మధ్యలోనే వదిలివేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ విధానాలపై మహిళా నాయకులకు ఆమె అవగాహన కల్పించారు. రాజీవ్ గాంధి ఆన్ లైన్ క్విజ్ పోటీలలో పాల్గొని బహుమతులు పొందాలన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు, నీలా పద్మ , దుర్గారాణి, వివిధ మండలాల నుండి వచ్చిన మహిళా నాయకులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో గేదె మృతి

నవతెలంగాణ - ఆత్మకూర్‌ఎస్

విద్యుద్ఘాతంతో గేదె మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని తుమ్మల పెన్ పహాడ్ గ్రామం లో సోమవారం సాయంత్రం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన అలుగువెల్లి వెంకటరెడ్డి గేదె రోజు మాదిరిగా మేతకు వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా ఇటీవల తెగిపడిన విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో గేదె మృతిచెందగా దానితోపాటు గడుపులో ఉన్న దూడ బయటికి వచ్చి మృతిచెందింది. ఈ సంఘటన పలువురు ఆవేదనకు గురి చేసింది. ఈ గేదెవిలువ సుమారు రూ.70వేలు ఉంటుందని రైతు వెంకట్ రెడ్డి తెలిపారు. గాలి దుమారం కు తెగిపడిన విద్యుత్ వైర్లు నిర్లక్ష్యం చేసిన అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
13
బుధవారం 28 జూన్ 2023

స్ఫూర్తి అవార్డును అందుకున్న పాండు

నవతెలంగాణ - భువనగిరి



సాంస్కృతిక, సామాజిక శిల్ప కళల్లో నైపుణ్యం కనబరచినందుకు భువనగిరి పట్టణం రాయగిరి గ్రామానికి చెందిన దాసరి పాండుకు ఉజ్వల కురుగంటి కళాక్షేత్రం సాంస్కృతిక సామాజిక స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో స్ఫూర్తి అవార్డును సోమవారం రాత్రి హైదరాబాదులో అందజేశారు. ఈ సందర్భంగా పాండు మాట్లాడుతూ ఈ అవార్డురాకతో తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు.

బాల కార్మిక వ్యవస్థను రూపుమాపాలి

నవతెలంగాణ - భువనగిరి

పూర్తిస్థాయిలో బాల కార్మిక వ్యవస్థను రూపుమాపుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఛాంపియన్ ఆగస్టే చైల్డ్ లేబర్ సంస్థ రాష్ట్ర కన్వీనర్ ఎంఎ.రహీం విజ్ఞప్తి చేశారు మంగళవారం భువనగిరిలో బాల కార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు స్వచ్ఛంద సంస్థలు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. శిశు సంక్షేమ శాఖ చైర్‌పర్సన్ బండారు జయశ్రీ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బాల కార్మిక వ్యవస్థతో పిల్లలు విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాల కార్మిక వ్యవస్థను రూపుమాపడానికి సిఏసిఎల్ సంస్థ దేశమంతా ప్రచారం నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు నిమ్మయ్య, బండారు శ్రీనివాస్, నర్సింగరావు, భాస్కర్ పాల్గొన్నారు.

పంట పొలాల్లో వేలాడుతున్న కరెంట్ తీగలు

- ఇనుప స్తంభాలే దిక్కు
- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ -ఆలేరురూరల్



ఆలేరు మండలంలోని మందనపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో గల డబల్ ఎస్ ఫైవ్ ట్రాన్స్‌ఫార్మర్ ఇక్కుర్తి ఫీడర్ లైన్ల వదులుగా ఉన్నాయి. పంటపొలాల్లో వైర్లు చేతికందే ఎత్తులో వేలాడుతున్నాయి. ఈ విషయంపై చుట్టుపక్కల రైతులు ఇక్కుర్తి లైన్‌మెన్ కృష్ణారెడ్డికి సమాచారం వచ్చారు. మోటకొండూరు విద్యుత్ ఏఈ వెంకటేశ్వర్లును ఈ విషయంపై చుట్టుపక్కల ఉండే రైతులు 20 రోజుల క్రితం ఏఈ ని కలిసి వినతి పత్రం అందజేశారు. మా బావల దగ్గర కరెంటు వైర్లు కిందికి వేలాడుతున్నాయని ,అదేవిధంగా ఇనుప స్తంభాలు తీసివేసి సిమెంట్ స్తంభాలు నాటాలని కోరారు. ఏఈ ప్రభుత్వం దగ్గర బడ్జెట్ లేదని వచ్చాక చేస్తారని సమాధానం ఇచ్చాడని చెబుతున్నారు. సమస్య పరిష్కారం అవుతలేదని ఏడీకి చెప్పాలని అతని ఆఫీసుకు రైతులు వెళ్లారు. అక్కడ వారు లేరు. ఫోనులో వారితో మాట్లాడడానికి పదిసార్లు ఫోన్ చేసినా స్పందించలేదు. చుట్టుపక్కల రైతులకు పంట పొలాల్లో ఇనుప స్తంభాలు ఉండడంతో వర్షాలు వరుసగా పడుతుండగా వాటిని పట్టుకుందామంటే రైతులు భయంతో వణికి పోతున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

బడ్జెట్ లేదని చెబుతున్నారు
రైతుమటూరి వెంకటేష్ మందనపల్లి

కరెంటు తీగలు మార్చాలంటే విద్యుత్ సంబంధించిన అధికారికి ఫోన్ చేస్తే బడ్జెట్ లేదని ముక్కు సూటిగా చెబుతున్నారు. వ్యవసాయం చేసుకోవాలంటే భయంగా ఉంది. అసలే వర్షాకాలం కరెంటు తీగలు కిందికి ఉన్నాయి పొలంలో ట్రాక్టర్ దున్నాలంటే భయంగా ఉంది . వెంటనే సంబంధించిన అధికారులు కరెంటు తీగలను పైకి ఉంచే విధంగా సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేయాలి.

అధికారులు స్పందించడం లేదు-
దొంకెన బాలరాజు రైతు



మందనపల్లి గ్రామ శివారులో ఉన్నటువంటి ఆరు ఎకరాల వ్యవసాయ భూమిలో కరెంటు తీగలు కిందికి వేలాడి ఉన్నాయి వాటిని తీసివేయాలని పదిసార్లు విద్యుత్ అధికారులకు సమాచారం ఇచ్చినా పట్టించుకోవడం లేదు. ఆలేరు ఏడీఏకి ఎన్నిసార్లు ఫోన్ చేసినా తీయడం లేదు. ఎస్‌సీ చొరవ తీసుకొని కిందికి వేలాడుతున్న కరెంట్ తీగలను సిమెంట్ స్తంభం నాటి పైకి లేపే విధంగా చూడాలి.

విరిగిన స్తంభాలను తీసివేసి కొత్త స్తంభాలను వేస్తాం
ట్రాన్స్‌కో మోట కొండూరు ఏఈ వెంకటేష్

కరెంటు తీగలను పైకి లేపాలంటే బడ్జెట్ లేదు. విరిగిన స్తంభాలు, ఇనుప స్తంభాలు ఉన్నాయని వాటిని మార్చాలని రైతులు చెప్పారు. కానీ వాటిని తొలగించి సిమెంటు స్తంభాలు వేయాలంటే బడ్జెట్ లేదు. ఈ విషయంపై పై అధికారులకు సమాచారం ఇచ్చాం. రైతులు వినతి పత్రం అందజేసిన మాట వాస్తవం..



ఉన్నతమైన ఆశయాలతో ఇండియా మిషన్ స్కూల్

నవతెలంగాణ- భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో 1989వ సంవత్సరంలో స్థాపించబడి ఉన్నతమైన ఆశయాలతో నడపబడుతున్న ఏకైక విద్యాసంస్థ ఇండియా మిషన్ హై స్కూల్ అని ఆ పాఠశాల కరస్పాండెంట్ రేవ ఎస్ జూడా తెలిపారు. మంగళవారం ఆయన నవతెలంగాణ తో మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి చుట్టుపక్కల మండల కేంద్రాలు, గ్రామాలనుంచి విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నట్లు తెలిపారు. తక్కువ ఫీజులతో గత 34 సంవత్సరాలుగా భువనగిరిలో నడుపుతున్న ఏకైక విద్యాసంస్థలు అన్నారు. నైపుణ్యం అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే ఉత్తమ విద్యా బోధన చేస్తున్నామని తెలిపారు. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు డాక్టర్స్ ఇంజనీర్స్ గా విదేశాలలో స్థిరపడినట్లు తెలిపారు. విశాలమైన ఐదున్నర ఎకరాల ప్రాంగణంలో ప్రకృతి ఒడిలో విద్యార్థులు సేద తీరుతున్న నడుపుతున్న ఏకైక ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఇండియా మిషన్ అన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటల్ విద్యాబోధన చేస్తూ విద్యార్థులలో నూతన ఒరవడిని సృష్టిస్తున్న పాఠశాల అన్నారు. నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధిస్తున్న విద్యాలయం అన్నారు.

అన్ని రంగాల్లోనూ రాణిస్తున్న విద్యాసంస్థ ఇండియా మిషన్
పాఠశాల కరస్పాండెంట్ రేవా ఎస్.జూడా

34ఏండ్లుగా విద్యారంగంలో నూతన వరవడిని సృష్టిస్తూ క్రీడల్లో, సాంస్కృతిక కార్యక్రమాల్లో, పోటీ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధించింది. చుట్టూ గ్రామాల నుంచి స్కూలు మీద నమ్మకంతో విద్యార్థులను పాఠశాలకు పంపిస్తున్నారు. తల్లిదండ్రుల అభిమానాన్ని చూడకుండా విద్యాసంస్థ , పట్టణం నుంచి ఎక్కువ సంఖ్యల విద్యార్థులు ఇండియా మిషన్‌కు వస్తున్నారు. విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రంగాల్లోనూ శిక్షణ ఇస్తున్నాం.


ఎల్‌ఓసీ చెక్కు అందజేత

నవతెలంగాణ -భువనగిరి రూరల్

మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రెడ్డి సురేఖకు వైద్య ఖర్చుల నిమిత్తం 1 ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ సహకారంతో మంజూరైన లక్ష రూపాయలు ఎల్‌ఓసీని మంగళవారం బీఆర్ఎస్ జిల్లా నాయకులు జక్క రాఘవేందర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, మండల సమితి కోఆర్డినేటర్ కంచి మల్లయ్య , జెడ్పిటిసి సభ్యులు సుబ్బూరు బీరుమల్లయ్య మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు,బిఆర్ఎస్ నాయకులు అబ్బగాని వెంకట్, మాజీ సర్పంచ్ చింతల శంకర్ గౌడ్,గ్రామ ప్రధాన కార్యదర్శి పిన్నింటి మధుమోహన్ రెడ్డి,జిట్టా ప్రశాంత్ రెడ్డి లు పాల్గొన్నారు.

క్విజ్ ఆన్ ఫైనాన్స్ లిటరసీ పరీక్ష

నవతెలంగాణ- రామన్నపేట



ఉన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం కెనరా బ్యాంక్ రామన్నపేట శాఖ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా క్విజ్ ఆన్ ఫైనాన్స్ లిటరసీ ఫర్ స్కూల్ చిల్డ్రన్ మండల స్థాయి పరీక్ష స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ పోటీలో వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు మొదటి స్థానం, టీఎస్ఆర్ఎస్ రామన్నపేట బాలికల పాఠశాల రెండవ స్థానం, సిరిపురం జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు మూడో స్థానం సాధించాయని పరీక్ష కోఆర్డినేటర్ సుదర్శన్ రెడ్డి , ఇన్విజిలేటర్ అబ్దుల్ రహీం తెలిపారు. పరిశీలకులుగా సందీప్ వ్యవహరించారు. పోటీలో పాల్గొన్న విద్యార్థుల కు సర్టిఫికెట్లు అందజేశారు. వచ్చే నెల 4న జిల్లా స్థాయి క్విజ్ పరీక్ష నిర్వహించనున్నట్టు తెలిపారు.

ఆలేరుటౌన్ : స్థానిక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యాశాఖ, ఎస్‌బీఐ ఆధ్వర్యంలో క్విజ్ ఆన్ ఫైనాన్స్ లిటరసీ ఫర్ స్కూల్ చిల్డ్రన్ పోటీలను మంగళవారం నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ,ప్రశంసా పత్రాలను ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ చంద్రశేఖర రావు అందజేశారు. ఇనివిజిలేటర్ గా కోటా శ్రీనివాసరావు వ్యవహరించారు.ఈ క్విజ్‌లో ఆర్‌పిఆర్‌పి పాఠశాల విద్యార్థులు, కొలనుపాక శారాజుపేటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్యామ సుందరి, ఇందిరా ప్రియదర్శిని, రామచంద్ర య్య, కాంతారావు, సత్య నారాయణ,పాల్గొన్నారు.

సాయి కృష్ణకు లాప్‌ట్యాప్

నవతెలంగాణ -రామన్నపేట



మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన తుంగ యాదగిరి కుమారుడు సాయి కృష్ణ బాసరలో ట్రిబుల్ ఐటీ పూర్తి చేసిన సందర్భంగా స్థానిక పీఏసీఎస్ వైస్ చైర్మెన్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి, వార్డు సభ్యులు కూనూరు ముత్తయ్య ఆర్థిక సహకారంతో మంగళవారం రూ.52 వేల గల ల్యాప్‌ట్యాప్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో బండ శ్రీనివాస్ రెడ్డి, కంకల హరీష్, కునూరు రమేష్ పాల్గొన్నారు.

అసైన్డ్ భూములను కాపాడాలి

నవతెలంగాణ - రాజాపేట

మండలంలోని బేగంపేట గ్రామంలో పేదలకు కేటాయించిన అసైన్డ్ భూములను కాపాడాలని సీపీఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మంగళవారం మండల కేంద్రంలోని ఆ పార్టీ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాయన మాట్లాడారు. జిల్లా కలెక్టర్, భూగర్భ జల వనరుల శాఖ కు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సమస్యలు వివరిస్తూ పోస్టు ద్వారా వినతిపత్రాలను పంపినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూల పోచయ్య ,జిల్లా వెంకటయ్య, వెంకటయ్య, పీ లింగం తదితరులు పాల్గొన్నారు.

30న ఉమ్మడి నల్గొండ జిల్లా సబ్ జూనియర్స్ బాలికల ఫుట్‌బాల్ జట్టు ఎంపిక

నవతెలంగాణ- ఆలేరుటౌన్

జూలై 8 నుండి 11 వ తేదీ వరకు నిజామాబాద్ జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాలికల ఫుట్‌బాల్ పోటీలకు ఉమ్మడి నల్గొండ జిల్లా జట్టు ఎంపిక కార్యక్రమాన్ని ఈ నెల 30న పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించనున్నట్టు ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు మంగళవారం విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు. సెలక్షన్ ప్రక్రియలో పాల్గొనదలచిన బాలికలు 1.1.2010, 31.12.2013 మధ్యన జన్మించి ఉండాలన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన యాదాద్రి భువనగిరి, సూర్యాపేట, నల్గొండ జిల్లాలకు సంబంధించిన వారు అర్హులని పేర్కొన్నారు. ఆధార్ కార్డు ఒరిజినల్ ,జిరాక్స్ కాపీ తో ఈ నెల 30 న ఉదయం 10 గంటలకు హాజరు కావాలని కోరారు. వివరాలకు (గడసంతుల మధుసూదన్, జాయింట్ సెక్రెటరీ ఉమ్మడి నల్గొండ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్) 80743-46314 ఫోన్ నంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

గ్రూప్ 4 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి

నవతెలంగాణ -భువనగిరిరూరల్



తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియమ, నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ గ్రూప్4 పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవిన్యూ అడిషనల్ కలెక్టర్ డి .శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో వచ్చే జూలై 1న నిర్వహించే గ్రూప్4 పరీక్ష నిర్వహణకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్లు, రూట్ ఆఫీసర్లు, లైజనింగ్ అధికారులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో పరీక్షల నిర్వహణకు 70 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 18 రూట్లను రూపొందించినట్టు తెలిపారు. పరీక్షల నిర్వహణకు 70 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 74 మంది లైజనింగ్ అధికారులు, 38 మంది రూట్ ఆఫీసర్లను నియమించినట్టు తెలిపారు.. జిల్లాలో మొత్తం 19,800 మంది అభ్యర్థులు పరీక్షలు వ్రాయనున్నట్లు తెలిపారు. జులై 1 న జరిగే పరీక్షలు ఉదయం 10.00 గంటల నుండి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుండి 5.00 గంటల వరకు జరుగుతుందని, నిబంధనలు ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని సూచించారు. పరీక్షా కేంద్రం లోనికి సెల్ ఫోన్లు, వాచీలు, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్‌కు అనుమతి లేదని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను పరీక్షా కేంద్రాలకు అనుమతించే ముందు వారి వద్ద సెల్ ఫోన్లు, వాచీలు, క్యాలిక్యులేటర్లు, బ్లూ టూత్, పెన్ డ్రైవ్‌లు, హియరింగ్ ఎయిడ్స్ తదితర ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ లేకుండా క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపించాలన్నారు. అభ్యర్థులు షూ ధరించి రావద్దని, చెప్పులు ధరించి రావాలని, అభ్యర్థులతో పాటు ఇన్విజిలేటర్లకు కూడా సెల్ ఫోన్లు అనుమతించవద్దన్నారు. పరీక్ష కేంద్రం లోనికి ఐడికార్డ్, హాల్ టికెట్ లేకుండా అభ్యర్థులను ఎవ్వరినీ అనుమతించవద్దని తెలిపారు. ముందుగా తహశీలుదారులు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసి వసతులపై జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వికలాంగ అభ్యర్థుల కోసం భవనంలో క్రింద ఫ్లోర్ లో ఉన్న గదులు కేటాయించాలని సూచించారు. ఈ సమావేశంలో భువనగిరి రెవెన్యూ డివిజన్ అధికారి భూపాల్ రెడ్డి, చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి ఉపేందర్ రెడ్డి, కలెక్టరేట్ విభాగం సూపరింటెండెంట్లు శ్రీనివాసరాజు, గిరిధర్, మానసపాల్గొన్నారు.

వికలాంగుల ఉద్యమాలకు సారథి హెలెన్ కెల్లర్

నవతెలంగాణ - భువనగిరి



వికలాంగుల ఉద్యమాలకు సారథి గా విశిష్ట సేవలందించిన హెలెన్ కెల్లర్ వారి గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోతారని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు ధరణికోట నర్సింహ,సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్ అన్నారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద హెలెన్ కెల్లర్ 143వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెలెన్ కెల్లర్ వికలాంగుల సంక్షేమం కోసం 1951లో 'ఫౌండేషన్ ఫర్ ది బ్లైండ్' ను స్థాపించి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేసారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు షబ్బీర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జాగిల్లపురం అయిలయ్య, మహిళా నాయకురాలు ఇంజ పద్మ, వెంకట రమణ, నాయకులు లక్ష్మణ్ నాయక్ టీ. రమేష్ యాదవ్ పాల్గొన్నారు.

హెలెన్ కెల్లర్ జయంతి ని పురస్కరించుకొని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక వినాయక చౌరస్తా వద్ద ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సురూపంగా ప్రకాష్ వనాం ఉపేందర్ మాట్లాడుతూ హెలెన్ కెల్లర్ జీవితం వికలాంగుల లోకానికి ఆదర్శమని,ఆమెను స్ఫూర్తిగా తీసుకొని వికలాంగులెవ్వరు అభద్రతా భావానికి గురి కాకుండా జీవించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో జిల్లా కోశాధికారి బొల్లేపల్లి స్వామి,జిల్లా మహిళా కన్వీనర్ కొత్త లలిత ,నాయకులు మల్లేష్ పాల్గొన్నారు.

రామన్నపేటలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ -రామన్నపేట

రాష్ట్ర ప్రభుత్వం యాదాద్రి భువనగిరి జిల్లా కు కేటాయించిన మెడికల్ కళాశాలను రామన్నపేట పట్టణంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రామన్నపేటకు చెందిన యువకులు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఎదుట ప్లే కార్డ్స్ పట్టుకొని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా ప్రభుత్వ ఆసుపత్రి విస్తృతమైన సేవలు అందిస్తూ ఉందన్నారు. రోజురోజుకి వైద్య అవసరం కోసం ఇక్కడికి చుట్టుపక్కల మండల గ్రామాల ప్రజలు వందలాదిగా వస్తూ నిత్యం వచ్చి వైద్య పరీక్షలు చేయించుకుంటున్నారు. రామన్నపేట పట్టణంలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేసి దినం దినం అభివృద్ధిలో వెనుకబడిపోతున్న రామన్నపేట ను అభివృద్ధిలో భాగస్వామ్యం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట, వలిగొండ మండల గ్రామీణ ప్రాంతానికి చెందిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు గోలి హరికృష్ణ, నకిరేకంటి నాగరాజు, రావణ్, నరేందర్, నవీన్, రాధాకృష్ణ గోపాల్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

28న కలెక్టరేట్ ఎదుట నిరసన

నవతెలంగాణ- ఆలేరుటౌన్

పెన్షనర్ల జేఏసీ ఆధ్వర్యంలో జూన్28 కలెక్టరేట్స్ కార్యాలయం వద్ద నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలపనున్నట్టు ఆ సంఘం జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు బండారి రవివర్ధన్, కడరి రమేష్ బాబు,బొమ్మకండి బాలరాజు ఆలేరు పట్టణంలో మంగళవారం మంగళవారం విలేకర్లకు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నిరసనకు పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొని పిలుపునిచ్చారు.

ఎమ్మెల్యేపైళ్ల శేఖర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం పాండు

నవతెలంగాణ- భువనగిరిరూరల్



ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిని రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జనగాం పాండు కోరారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఆ పార్టీ మండల నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి గ్రామంలోనూ తెలియజేయాలని కోరారు. వచ్చే ఎన్నికలలో ముచ్చటగా మూడోసారి భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. గ్రామాల వారిగా బూత్ కమిటీలను నియమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుబ్బు బీరు మల్లయ్య, పీఏసీఎస్ చైర్మెన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, మండల రైతు కోఆర్డినేటర్ కంచు మల్లయ్య, నరాల వెంకటస్వామి యాదవ్, మాజీ ఎంపీపీలు కేశపట్నం రమేష్, అతికం లక్ష్మీనారాయణ, చందుపట్ల పీఏసీఎస్ మాజీచైర్మెన్ బల్గురి మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సందెల సుధాకర్, భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ అబ్బగాని వెంకట్ గౌడ్, జక్కా రాఘవేందర్ రెడ్డి, ర్యాకల శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు శ్యామల వెంకటేష్, చింధం మల్లికార్జున్, మహేందర్ నాయక్, రాసాల మల్లేష్ యాదవ్, సిలివేరు యేసు, కటిక జంగయ్య యాదవ్, కంకల కిష్టయ్య, జముల రమేష్ పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను సందర్శించిన మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ- ఆలేరుటౌన్



ఇటీవల పేదలకు పంపిణీ చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో సమస్యలను పరిష్కరించాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడంతో మంగళవారం పురపాలక చైర్మన్ వస్పర్ శంకరయ్య, కమిషనర్ చక్రపాణి సందర్శించారు. కాలనీ వాసుల సమస్యలనుతెలుసుకున్నారు. ఎలక్ట్రికల్ డిపార్ట్‌మెంట్ ఏ ఈ, మున్సిపల్ ఏఈ శ్రీరాములు కి, వివిధ పనులను వెంటనే పూర్తి చేసే విధంగా సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం వైస్ చైర్మెన్ మొరిగాడి మాదవి వెంకటేష్, జిల్లా గ్రంధాలయం డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, మార్కెట్ డైరెక్టర్ పత్తి వెంకటేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి దయ్యాల సంపత్ పాల్గొన్నారు.

మైనార్టీ విద్యార్థులకు కంప్యూటర్లు ఫ్యాన్లు అందజేసిన కుంభం

నవతెలంగాణ - భువనగిరి



పట్టణంలోని మదర్సలో చదువుతున్న ముస్లిం మైనారిటీ విద్యార్థులకు రూ.2లక్షల విలువ చేసే కంప్యూటర్‌లు, ఫ్యాన్లు ఉచితంగా డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిరెడ్డి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి రవికుమార్, బీసుకుంట్ల సత్య నారాయణ, నూతి రమేష్. కృష్ణ యాదవ్. జగన్. సలుద్దీన్. క్యారామ్ కొండ వెంకట్ష్. గంగా.డి రాములు. మజర్. అవైస్ చిస్తి. బాకీ ముల్సబ్ ఇందాద్. రషీద్. అభిద్ అలీ. నజీర్.జహంగీర్. సాజిద్.సమీర్. అజార్. ఇంతియాజ్. అఫ్రోజ్. నాగరాజు. యాదగిరి. బెండ శ్రీకాంత్. చిక్కుల వెంకటేష్. కోట స్వామి. గుర్రాల శ్రీను. కూర వెంకట్, తాడూరి నర్సింహా. వాసు. వినోద్. రమణ. ప్రవీణ్. రఘు బాబు. బాలరాజ్. పాల్గొన్నారు.

పాల సంఘం చైర్మెన్‌గా రాజు

నవతెలంగాణ- ఆలేరురూరల్



మండలంలోని శర్బనాపురం గ్రామంలో పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం చైర్మెన్‌గా సీపీఐ(ఎం)కు చెందిన కారే రాజు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డైరెక్టర్ గా సుదగాని పరశు రాములు ఎన్నుకున్నారు. రాజు మాట్లాడుతూ పాడి రైతుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఎల్లవేళలా అండగా ఉంటారని హామీ ఇచ్చారు .ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు సుధా గాని సత్త రాజయ్య ,బద్దం ముత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ సైదాపురం నరసయ్య, మాజీ పాల సెంటర్ చైర్మన్ సుధా గాని భాగ్య, వార్డు సభ్యులు నరేందర్ ,ఉప సర్పంచ్ గడ్డమీది నరేష్ ,డైరెక్టర్లు బుగ్గ యాదగిరి, సైదపురం మల్లయ్య, కాశగల చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

మదర్ డెయిరీ చైర్మెన్‌గా రాజ నందన్ రెడ్డి

మండలంలోని గోలనుకొండ మదర్ డెయిరీ సొసైటీ ఎన్నికల్లో భాగంగా నూతన చైర్మెన్ ఈగ మామిడి రాజేందర్ రెడ్డిని సంఘ సభ్యులు మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు కట్కూరి స్వామి ఒంగల బిక్షపతి నియమితులయ్యారు. అనంతరం రాజేందర్ రెడ్డిని శాలువతో ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, రాములు, పురుషోత్తం రెడ్డి, ఉప్పలయ్య ,శంకర్ ,నాగరాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చైతన్య విద్యాలయాన్ని తనిఖీ చేసిన డీఈఓ

నవతెలంగాణ - భువనగిరి



పట్టణంలోని చైతన్య విద్యాలయాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి కే. నారాయణ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. రిజిస్టర్స్, రికార్డ్స్, తరగతి గదులను పరిశీలించారు. పాఠశాల గుర్తింపునకు విరుద్ధంగా శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌గా వివరించడం రిజిస్టర్ రికార్డ్స్ అదే విధంగా నిర్వహించడాన్ని గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల నడుస్తుండడంతో షోకాజు నోటీసులు అందజేశారు.

పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షునిగా వెంకటేశ్వర్లు

నవతెలంగాణ- భువనగిరి

పట్టణ కేంద్రంలో స్థానిక ఎస్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం జిల్లా నూతన అధ్యక్షునిగా చిక్క వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యువజన విభాగం జిల్లా అధ్యక్షునిగా మిరియాల శ్రీనివాస్ ను ఎన్నుకున్నారు . సుమారు 17 మండలాలు, ఆరు మున్సిపాలిటీలు నుండి అధ్యక్ష కార్యదర్శులు పాల్గొని 72 మంది కార్యవర్గాన్ని పద్మశాలి కుల పెద్దలు ప్రజా ప్రతినిధులు కుల బాంధవుల మధ్య ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వొలందాస్ ఆదినారాయణ బొద్దుల నగేష్ ఆడెపు శ్రీశైలం గాడి పల్లి శ్రవణ్ కుమార్ గుండు ప్రసాద్ పోచం సోమయ్య, చింతగింది శ్రీధర్ ,బడుగు సత్యనారాయణ, పున్న వెంకటేశం, జంగయ్య పురుషోత్తం, కందగట్ల బిక్షపతి, శ్రీరామ్ ,సత్తయ్య పాల్గొన్నారు.